PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 178 | విజయవాడ, గురువారం 30 జనవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 30 January 2025 | Rs

స్విమ్మింగ్‌లో కర్ణాటకకు ఐదు స్వర్ణాలు

- ఉషులో మణిపూర్‌కు రెండు బంగారు పతకాలు
- 38వ జాతీయ క్రీడలు

8

ప్రయోగం సక్సెస్ కావడంతో చైర్మన్, డైరెక్టర్ల సంబరాలు (ఇన్‌సెట్‌లో) నింగిలోకి దూసుకెళ్తున్న క్షిపణి

ఇస్రోకు 'వంద'నం!

- జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15 ప్రయోగం సక్సెస్
- త్వరలో మానవరహిత గగన్‌యాన్ : వి.నారాయణన్

ప్రజాశక్తి- సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా)

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందవ రాకెట్ ప్రయోగం దిగ్విజయమైంది. 27 గంటల 30 నిమిషాల కౌంట్‌డౌన్ అనంతరం బుధవారం ఉదయం 6.23 గంటలకు జిఎస్‌ఎల్‌వి-ఎఫ్ 15 రాకెట్ ద్వారా ఎన్‌విఎస్-2 ఉపగ్రహం విజయవంతంగా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. దీంతో, చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. 2,250 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం అంతరిక్షం నుంచి జిపిఎస్ తరహా సేవలను అందించనుంది. భూ, జల, వాయు మార్గాల్లో వాహన శోధకులకు ఉపయోగపడనుంది. ప్రయోగం అనంతరం ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మీడియాతో మాట్లాడుతూ ఇస్రో మూడు గగన్‌యాన్ ప్రయోగాలకు సిద్ధమవుతోందని తెలిపారు. అందులో రెండు మానవరహిత ప్రయోగాలు కాగా, ఒకటి మానవ సహిత ప్రయోగమని చెప్పారు. షార్ నుంచి జరిపిన వందవ రాకెట్ ప్రయోగం విజయవంతం దేశానికి గర్వకారణమన్నారు. స్పేడెక్స్ ప్రయోగం ద్వారా డాకింగ్ పరిశోధనను విజయవంతంగా నిర్వహించి భారత్‌ను ఇస్రో నాలుగో దేశంగా నిలిపిందన్నారు. 1979లో మొదటి ఎస్ఎల్‌వి-3 రాకెట్ ప్రయోగం విజయంతో ఇస్రో విజయాల పరంపర ప్రారంభించిందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తూ రకరకాల రాకెట్లను రూపొందిస్తోందన్నారు. విలేకరుల సమావేశంలో షార్ డైరెక్టర్ రాజరాజన్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్, మిషన్ డైరెక్టర్ తామర్ కురియన్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ మోహన్, యుఆర్ఎస్‌సి డైరెక్టర్ శంకరన్, శ్యాక్ డైరెక్టర్ నీలేష్ దేశాయ్, స్పేస్ క్రాఫ్ట్ డైరెక్టర్ కార్తీక్ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంబరాలు

రాకెట్ ప్రయోగ సంబరాలు అంబరాన్ని అంటాయి. జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ ప్రయోగాన్ని సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చూపిన సూళ్లూరుపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు వీక్షించారు. దాదాపు 500 మంది గ్యాలరీ నుంచి వీక్షించే ఏర్పాటు చేశారు. సైన్స్ ఫెయిర్‌లో అద్భుత ప్రతిభ చూపిన సూళ్లూరుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఎస్‌కె ఆఫ్రీద్‌ను, పదో తరగతి విద్యార్థిని ఎస్.హిమహన్సినిని ఇస్రో రాకెట్ ప్రయోగ వీక్షణకు తమతోపాటు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ దంపతులు మిగతా 7లో

కుంభమేళాలో తొక్కిసలాట

• 30 మంది మృతి...60 మందికి గాయాలు • యుపి ప్రభుత్వం వెల్లడి

- అమృత స్నానాల కోసం పోటెత్తిన యాత్రికులు
- బారికేడ్లు విరగడంతోనే తోపులాటన్న ప్రభుత్వం
- రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల విచారం

ప్రయాగరాజ్ :ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో బుధవారం భారీ తొక్కిసలాట జరిగింది. తెల్లవారు జాము ఒంటి గంట ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ తొక్కిసలాటలో 30 మంది మరణించగా, మరో 60 మంది గాయపడినట్లు యుపి ప్రభుత్వం తెలిపింది. మృతుల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుందని ప్రత్యక్ష సాక్షులు, మీడియా సంస్థలు పేర్కొన్నాయి. మౌనీ అమావాస్య సందర్భంగా అమృత్ స్నానాలాచరించడం కోసం అఖారా మార్గంలో భక్తులు పోటెత్తడం, బారికేడ్లు విరగ్గొట్టుకుని తోసుకెళ్లడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు డిఐజి వైభవ్ కృష్ణ తెలిపారు. బ్రహ్మ ముహూర్తం సమయంలో పెద్దయెత్తున జనం వస్తారని తెలిసి

తొక్కిసలాట ప్రాంతం నుంచి క్షతగాత్రులను తరలిస్తున్న సహాయక సిబ్బంది

కూడా భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యమే ఈ తొక్కిసలాటకు కారణమని ప్రతిపక్షాలు విమర్శించాయి. తొక్కిసలాట జరిగిన 12 గంటల తర్వాత అంటే బుధవారం సాయంత్రం 6.30గంటలకు డిఐజి వైభవ్ కృష్ణ ఈ వివరాలను విలేకరులకు వెల్లడించారు.. మృతుల్లో 25మందిని గుర్తించామని, మిగిలిన వారిని గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మరణించిన వారిలో కర్ణాటకకు చెందిన వారు నలుగురు కాగా, ఒకరు అస్సాం, ఒకరు గుజరాత్‌కు చెందినవారని చెప్పారు. అవసరమైన సమాచారం తెలుసుకునేందుకు అధికారిక హెల్ప్‌లైన్ నెంబరును 1924గా జిల్లా యంత్రాంగం ప్రకటించింది. ఈ ఘటన నేపథ్యంలో మౌనీ అమావాస్య రోజున సంప్రదాయబద్ధంగా నిర్వహించే 'అమృత స్నాన్' కార్యక్రమాన్ని అఖారాలు రద్దు చేశారు. తొక్కిసలాటపై దర్యాప్తునకు హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ హర్షకుమార్, మాజీ డిజి వికె గుప్తా, ఐఎఎస్ అధికారి డికె సింగ్‌లతో కూడిన త్రిసభ్య జ్యుడిషియల్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తొక్కిసలాటపై యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందిస్తూ, ఇది దురదృష్టకరం.. జనం పెద్ద యెత్తున తరలిరావడం, బారికేడ్లను బ్రేక్ చేసి. గీత దాటడం వల్లే ఇదంతా జరిగిందని అన్నారు.

"బ్రహ్మ ముహూర్తానికి ముందుగానే తెల్లవారు జామున ఒంటిగంట, రెండు గంటల మధ్యలో అఖారా రూట్‌లో పెద్ద ఎత్తున జనం దూసుకువచ్చారు. దాంతో అక్కడ ఒకవైపున గల బారికేడ్లు విరిగిపోవడంతో అటువైపు నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు దూసుకురావడంతో తొక్కిసలాట జరిగిందని డిఐజి తెలిపారు. మృతుల సంఖ్య 40వరకు వుండొచ్చునని కొన్ని మిగతా 7లో

డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా

- ఆర్‌టిసి ఎమ్‌డిగా ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తాను (అదనపు బాధ్యతలు) రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బుధవారం జిఓ ఆర్‌టి నెంబరు 209ని విడుదల చేసింది. 1992 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన హరీష్‌కుమార్ గుప్తా ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ డిజిగా, ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నారు. ఈయన ఆగస్టు వరకు డిజిపిగా కొనసాగనున్నారు. ఇప్పటి వరకు డిజిపిగా ఉన్న సిహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. ఎపిఎస్‌ఆర్‌టిసి ఎమ్‌డిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ద్వారకా తిరుమలరావును ఏడాది పాటు సూపర్ న్యూమరీ కింద ఆర్‌టిసి వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమిస్తూ జిఓ ఆర్‌టి నెంబరు 210ని విడుదల చేసింది.

నిర్వాసితులను నట్టేట ముంచేయాలని చూస్తే

గిరిజనులు బాణాలై ఎదుర్కొంటారు

- న్యాయం జరిగే వరకూ పోరాటం
- పోలవరం నిర్వాసితుల పోరాట పతాక జాతాలో పి మధు
- సిపిఎం రాష్ట్ర మహాసభ సందర్భంగా నిర్వహణ

పోలవరం నిర్వాసితుల పతాకయాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న పి.మధు

ప్రజాశక్తి- కూనవరం, విఆర్.పురం, చింతూరు

గిరిజన ముంపు మండలాలను వరద నీటిలో ముంచి పోలవరం డ్యాం కడతామంటే ఊరుకోబోరని, ముంపు ప్రాంత గిరిజనులు పోరు బాణాలై ఎదుర్కొంటారని సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు హెచ్చరించారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ సందర్భంగా పార్టీ ఆధ్వర్యాన అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం బొజ్జరాయిగూడెంలో పోలవరం నిర్వాసితుల పతాక జాతాను జెండా ఊపి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, పోలవరం పేరుతో ఈ ప్రాంత ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరిలో ముంచుతున్నాయన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప, నిర్వాసితుల నిర్వాసితులకు న్యాయం జరగడం లేదన్నారు. నిర్వాసితులకు అన్ని సౌకర్యాలూ కల్పించిన తర్వాతే ప్రాజెక్టులు కట్టాల్సి ఉందని, పోలవరం విషయంలో ఇందుకు భిన్నంగా జరుగుఓతందని అన్నారు. ఎకరాకు రూ.1.15 లక్షలు కంటిపుడుపుగా ఇచ్చి ప్రభుత్వాలు చేతులు దులుపేసుకుంటే కుదరదని,రూ.50 లక్షలు చొప్పున ఇవ్వాల్సిదేనని ఆయన డిమాండ్ చేశారు. పునరావాస కల్పనలో ప్రభుత్వాలు సరైన నిర్ణయాలు తీసుకోకపోవడంతో నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పునరావాస కాలనీలు వరదలకు మునుగుతున్నాయని గుర్తు చేశారు. లైడార్ సర్వే పేరుతో ముంపు ప్రాంత ప్రజలను ఏటా ఇబ్బంది పెడుతున్నారన్నారు. బిజెపికి టిడిపి, జనసేన తొత్తుగా వ్యవహరిస్తూ గిరిజనుల మనుగడకు ప్రమాదం తెస్తున్నాయని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల మిగతా 7లో

మోగిన ఎమ్మెల్సీ ఎన్నికల నగారా

- ఫిబ్రవరి 27న ఎన్నిక
- మార్చి 3న ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లో మూడేసి ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న ఓట్లలెక్కింపు ఉంటుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఉత్తరాంధ్ర (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ పదవీ కాలం మార్చి 29తో ముగియనున్నందున ఈ మూడు స్థానాలకు ఎన్నికలు అవసరమయ్యాయి. తెలంగాణలో మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ కుర రఘునాథం రెడ్డి, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది.

'సింహాచలం'భూముల సమస్యకు

త్వరలో పరిష్కారం

- 12,149 ఇళ్లు క్రమబద్ధీకరణ
- ప్రత్యామ్నాయంగా ఆలయానికి 610 ఎకరాల భూమి
- సిఎం సమీక్షలో నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సింహాచలం పంచగ్రామాల భూముల సమస్యకు త్వరలో పరిష్కారం చూపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచగ్రామాల్లోని 12,149 ఇళ్ళను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

దీనికి ప్రత్యామ్నాయంగా సుమారు రూ.5,300

కోట్లు విలువ జేసే 610 ఎకరాల ప్రభుత్వ భూమిని సింహాచలం దేవస్థానానికి ఇవ్వనున్నారు. ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ విశాఖ ఎంపి, ఎమ్మెల్యేలతో కలిసి మీడియాకు వివరించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కూడా ఆమోదం తెలిపినట్లు మంత్రి చెప్పారు. ఈ సమస్యకు సంబంధించి గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీఓపై పలువురు కోర్టుకు వెళ్లారని, ప్రస్తుతం కోర్టులో ఉన్న ఆ కేసులను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ మిగతా 7లో

నేటి నుండి వాట్సాప్ పాలన

- మొదటి విడతలో 161 సేవలు : చంద్రబాబు

2

1/70 చట్టంపై

ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్
- సవరించాలన్న స్పీకర్ ప్రకటనకు ఖండన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండు చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏజెన్సీలో అభివృద్ధి జరగాలంటే 1/70 చట్టాన్ని సవరించాలని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆదివాసీ భూములకు రక్షణ కల్పించే ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. 27వ తేదీన విశాఖపట్నంలో జాతీయ టూరిజం ఇన్వెస్టర్స్ సమ్మిట్ సందర్భంగా జరిగిన సభలో స్పీకర్ చేసిన వ్యాఖ్యలు ఆదివాసీల్లో తీవ్ర ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని తెలిపారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఏజెన్సీ రాజ్యాంగంలో 5వ షెడ్యూలు కిందకు వస్తుందని తెలిపారు. దీన్ని ధిక్కరించే అధికారం ప్రభుత్వానికి కూడా లేదని పేర్కొన్నారు. ఇప్పటికే టూరిజం అభివృద్ధి పేరుతో పలు ఉల్లంఘనలు జరుగుతున్నాయని, వీటిని వెంటనే అరికట్టాలని కోరారు. బినామీల పేరుతో గిరిజన భూముల్లో లాడ్జీలు పెట్టి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు 1/70ని సవరిస్తే గిరిజనులకు భూమి దక్కకుండా పోతుందని, ఏజెన్సీలో లభించే సహజ వనరులను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎప్పటి నుండో పలు పథకాలు వేస్తోందని వివరించారు. అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు దీన్ని మరింత బలపరుస్తున్నాయని, 1/70 చట్టం 1970లో పెద్దఎత్తున జరిగిన ఆదివాసీ పోరాటాల ద్వారా సంపాదించుకున్నారని తెలిపారు. ఈ చట్టం మూలంగానే గిరిజనులకు ఎంతోకొంత భూమిపై అధికారం వచ్చిందని, 2006-07లో కేంద్రంలో ఉన్న యుపిఎ ప్రభుత్వంపై వామపక్ష పార్టీలు ఒత్తిడి తెచ్చి అటవీ సంరక్షణ చట్టాన్ని తీసుకువచ్చాయని వివరించారు. భూమిపై గిరిజనులకు హక్కులను ఈ చట్టం మరింత బలోపేతం చేసిందని, మోడీ ప్రభుత్వం ఈ నిబంధనలను సడలించి గిరిజనుల నుండి భూములను బలవంతంగా లాక్కోడానికి ప్రయత్నిస్తోందని తెలిపారు. పంప్డ్ మిగతా 7లో

షాకిచ్చిన స్మార్ట్ మీటర్!

- వెల్డింగ్ షాపు యజమానికి రూ.30,758 బిల్లు
- పాత మీటరు ఉన్నప్పుడు నెలకు రూ.3,380 మాత్రమే బిల్లు
- వినియోగం తగ్గినా అధికంగా బిల్లు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కర్నూలు కార్పొరేషన్ పరిధిలో స్మార్ట్ మీటర్ల బిల్లుల మోతతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. మాకొద్దీ స్మార్ట్ మీటర్లు అని అంటున్నారు. కర్నూలు 45వ వార్డులో అజీముద్దీన్ నగర్‌లోని వెల్డింగ్ షాపు యజమాని జెఎండి ఉస్మాన్ బాష 2.12.2024 నుంచి 2.1.2025 వరకూ 242 యూనిట్ల విద్యుత్ వినియోగించారు. ఇందుకుగానూ ఆయనకు మొత్తం రూ.30,758 బిల్లును విద్యుత్ సంస్థ అధికారులు ఇచ్చారు. పాత మీటరు స్థానే కొత్తగా స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేసిన తర్వాత వచ్చిన ఈ బిల్లును చూసి ఆయన షాకయ్యారు. ఈ బిల్లులో ఎనర్జీ ఛార్జీలుగా రూ.29,107.90, ఫిక్స్‌డ్

పాత బిల్లు | కొత్త బిల్లు

ఛార్జీలుగా రూ.750, కస్టమర్ ఛార్జిగా రూ.45, ఎలక్ట్రిసిటీ డ్యూటీగా రూ.242, ఎఫ్‌పిపిసిఎ (2022-05)గా రూ.157, ఎఫ్‌పిపిసిఎ (2023-05)గా రూ.93.60, ఎఫ్‌పిపిసిఎ (2024-12)గా రూ.263.60, ట్రూ అప్ ఛార్జీలుగా రూ.98.05 విద్యుత్ శాఖాధికారులు చూపారు. దీంతో, ఇంత డబ్బు ఎక్కడి నుంచి తెచ్చి కట్టాలని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత మీటరు ఉన్నప్పుడు 2.10.2024 నుంచి 2.11.2024 వరకూ 256 యూనిట్ల వినియోగించారు. మొత్తం బిల్లు 3,380 మాత్రమే వచ్చింది. కొత్త బిల్లులో విద్యుత్ వినియోగ యూనిట్లు 12 తగ్గినప్పటికీ బిల్లు మిగతా 7లో

అదనపు భారాన్ని ప్రభుత్వం భరించాలి

స్మార్ట్ మీటరు బిగించాక రూ.30,758 బిల్లు రావడం దారుణం. తాము అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు, అదనపు భారాలు మోపబోమని ఎన్నికలకు ముందు టిడిపి కూటమి నాయకులు హామీ ఇచ్చి గద్దెనెక్కాక మాట తప్పారు. ప్రజల అనుమతి తీసుకోకుండా బలవంతంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. వెంటనే స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలి. స్మార్ట్ మీటర్లు బిగించిన ఇళ్లకు ఈ నెల కరెంటు బిల్లులు చూస్తే చుక్కలు కనపడుతున్నాయి. భారీగా వచ్చిన కరెంటు బిల్లు తగ్గించాలని ఎస్ఇని కలిసి విన్నవించినా ఫలితం లేకుండా ఉంది. అదనపు చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలి. లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు.

-టి.రాముడు,
సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

సెయిల్‌లో స్టీల్‌ప్లాంట్ విలీనం కష్టతరం

- కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస వర్మ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సెయిల్‌లో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ విలీనానికి తాము వ్యతిరేకం కాదని, కానీ కష్టతర అంశమని కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. నష్టాల నుంచి బయటకు వచ్చిన తరువాత విలీనాన్ని పరిశీలిస్తామని సెయిల్ అధికారులు చెప్పారని అన్నారు. బుధవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామితో కలిసి గురువారం వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శిస్తామని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ కార్మికులతో చర్చించి కేంద్ర పెద్దలను ఒప్పించి ప్యాకేజీ తీసుకొచ్చామన్నారు. కార్మికులు సమిష్టిగా పనిచేసి స్టీల్‌ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకురావాలన్నారు. మూడు నెలలుగా ఉన్న వేతన బకాయిలను చెల్లించే అంశంపై కుమారస్వామి, తాను ఆలోచన చేస్తున్నామన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు రూ.35 వేలకోట్లు బకాయిలు ఉన్నాయని, రూ.11,440 కోట్లతో స్టీల్‌ప్లాంట్ వినియోగంలోకి తీసుకొచ్చి నష్టాలు పూడ్చే పని మొదలుపెట్టాలని అన్నారు.

చంద్రబాబుపై కేసు కొట్టివేత

- ఫైబర్ నెట్ ఛైర్మన్ జివి రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఫైబర్ నెట్ సంస్థకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో సిఎం చంద్రబాబుపై నమోదు చేసిన కేసును కోర్టు కొట్టేసిందని ఎపి ఫైబర్ నెట్ సంస్థ ఛైర్మన్ జివి రెడ్డి తెలిపారు. విజయవాడలోని ఫైబర్ నెట్ సంస్థ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టెరాసాఫ్ట్ సంస్థపై అప్పటి సిఎం చంద్రబాబు ఒత్తిడి తెచ్చారనే అభియోగాలపై గత ప్రభుత్వం కేసు పెట్టిందన్నారు. ఆ సంస్థ ఎమ్‌డి వేమూరి హరి ప్రసాద్‌పై కూడా తప్పుడు కేసులు పెట్టి వేధించారన్నారు. విచారణ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో తప్పుగా ఇచ్చిన ఆడిట్ నివేదికలను కోర్టు కొట్టేసిందన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టిన ఫైబర్‌నెట్ పూర్వ ఎమ్‌డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఛైర్మన్ గౌతమ్‌రెడ్డిపై కేసులు వేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఫైబర్ నెట్‌లో వ్యూహం సినిమా ప్రదర్శన విషయంలో జరిగిన అక్రమాలపై దర్శకుడు వర్మకు నోటీసులిచ్చామని తెలిపారు. సంస్థకు చెల్లించాల్సిన డబ్బు తన వద్ద లేదని వర్మ అంటున్నారని పేర్కొన్నారు.

'బైరైటీస్' లీజు రద్దు

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కడప జిల్లా, వేముల మండలంలో వైట్ బైరైటీస్ (ముగ్గురాయి) గనుల లీజ్ ఆర్డర్‌పై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు ఆ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. విచారణ నివేదిక వచ్చిన అనంతరం బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గనులశాఖ డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపేస్తున్నట్లు తెలిపారు. తన విచక్షణాధికారంతో డైరెక్టర్ లీజు ఆర్డర్‌ను ఇచ్చినట్లు పేర్కొన్నారు. సాధారణంగా మైనర్ మినరల్స్ అయిన రోడ్ మెటల్, గ్రానైట్, బైరైటీస్ వంటి ఖనిజాల మంజూరు మంత్రి అధికార పరిధిలోకి రావని తెలిపారు. మాజీ సిఎం జగన్ బంధువు వైఎస్ వెంకటరెడ్డికి వేముల మండలంలో 9.55 హెక్టార్లలో 20 ఏళ్లకు లీజు మంజూరు చేస్తూ ఈ నెల 15న గనులశాఖ ఉత్తర్వులివ్వడం తన దృష్టికి రాకుండానే జరిగిందన్నారు. క్వారీ లీజులు, అనుమతుల మంజూరు డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ పరిధిలోనే ఉంటాయని మంత్రి తెలిపారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

సూపర్ సిక్స్ అడిగితే డైవర్షన్ రాజకీయం

- వైసిపి ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ విమర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోగా అడిగితే సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ తెలిపారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి అయోగ్ రిపోర్టుతో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, తోచిన అబద్ధాలు చెప్పారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు గ్యారంటీ ఇచ్చిన పవన్‌కల్యాణ్... చంద్రబాబును ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. 2022లో కరోనా కాలాన్ని 2018లో చంద్రబాబు పాలనతో పోల్చి లెక్కలు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

జైలు నుంచి బయటకు వస్తున్న సురేష్

నందిగం సురేష్ జైలు నుంచి విడుదల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జిల్లా జైలు నుంచి బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్ బుధవారం విడుదల అయ్యారు. ఒక హత్య కేసులో నిందితుడుగా ఆరోపణలు ఎదుర్కొంటూ రిమాండ్‌లో ఉన్న సురేష్‌కు గుంటూరు నాల్గో అదనపు న్యాయమూర్తి మంగళవారం బెయిల్ మంజూరు చేశారు. రూ.పది వేల పూచీకత్తుతో బెయిల్ మంజూరైంది. తుళ్లూరు మండలం ఉద్దండ్రాయునిపాలెంలో జరిగిన ఒక దళిత మహిళ హత్య కేసులో కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. తొలుత టిడిపి ఆఫీసుపై దాడి కేసులో, ఆ తరువాత మహిళ హత్య కేసులో మొత్తం ఆయన 145 రోజులు గుంటూరు జైలులో ఉన్నారు. జైలు నుంచి విడుదల అనంతరం గత కొన్ని రోజులుగా కాలర్ బోన్ నొప్పితో బాధపడుతున్న ఆయన చికిత్స నిమిత్తం విజయవాడ వెళ్లారు.

నేటి నుండి వాట్సాప్ పాలన

- మొదటి విడతలో 161 సేవలు
- సమీక్షలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గురువారం నుండి వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభం కానుంది. మొదటి విడతలో 161 రకాల సేవలను అందించనున్నారు. దీనిపై బుధవారం ఉదయం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సేవలకు సంబంధించిన అంశంపై ముఖ్యమంత్రికి అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ప్రజలు ఎలా వినియోగించుకోవాలనే అంశంపై వివరణ ఇచ్చారు. మొదటి విడతలో దేవాదాయ, ఎనర్జీ, ఎపిఎస్ఆర్‌టిసి, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సిఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖల్లో సేవలు అందించనున్నారు. దీనిపై సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దేశంలో మొదటిసారి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామని, ధ్రువపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని అన్నారు. అదే సమయంలో పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్లకు అందకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఆ దిశగా అధికారులు సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని ఆదేశించారు. వాట్సాప్ ద్వారా సేవలందించేందుకు ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుందని తెలిపారు. గురువారం ఈ సేవలను ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారు. సిఎం సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న ఐక్య విద్యార్థి సంఘం నాయకులు

నారాయణ విద్యా సంస్థను సీజ్ చేయండి

- విద్యార్థి జెఎసి ఆధ్వర్యంలో కళాశాల ముట్టడి
- నాయకుల అరెస్ట్, విడుదల

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నారాయణ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఫీజుల వేధింపులు తాళలేక అనంతపురం రూరల్ నారాయణ కళాశాల విద్యార్థి మృతికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థి సంఘాల జెఎసి ఆధ్వర్యంలో విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కళాశాల వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. అప్పటికే మోహరించిన పోలీసులు జెఎసి నేతలను అడ్డుకున్నారు. బలవంతంగా అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర, ఎఐఎస్‌బి రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేంద్ర హాజరై మాట్లాడారు. విద్యార్థి మరణించి వారం రోజులవుతున్నా ఇప్పటి వరకు నారాయణ యాజమాన్యంపై ఒక్క కేసు కూడా నమోదు చేయకపోవడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. విద్యార్థులు మృతి చెందుతున్నా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, నారాయణ విద్యా సంస్థలను సీజ్ చేయాలని, మంత్రి నారాయణను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. చరణ్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఎన్ఎస్‌యువై రాష్ట్ర కార్యదర్శి నరేష్, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐఎస్‌బి, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం, వివిఐవి, జనసేన విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

'ఉక్కు' విధ్వంసం ఆపాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు విధ్వంసాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1448వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో జెఎంఎస్, యుఎస్ఇ, డిఐటియు, విఎస్ఎంఎస్, విఎస్ఇయు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు కూర్చున్నారు.

దీక్షనుద్దేశించి పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, పరంధామయ్య, దాసరి శ్రీనివాస్, డేవిడ్, జిఆర్‌కె.నాయుడు, టి.జగదీష్, కామేశ్వరం మాట్లాడుతూ.. గత నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై వివక్షను కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజల ఆకాంక్షకు రక్షణగా ఉండాల్సిన రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవడంతో కోలుకోలేని నష్టాలకు స్టీల్‌ప్లాంట్ చేరుకుందన్నారు. ఐదు నెలలుగా ఉద్యోగులకు వేతనాలు చెల్లించకపోవడంతో మానసిక క్షోభకు గురవుతున్నారని తెలిపారు. ప్యాకేజీ శాశ్వత పరిష్కారం కాకపోయినా దాన్ని ఆహ్వానిస్తూనే త్వరితగతిన పూర్తి స్థాయి ఉత్పత్తి తీసేందుకు కేంద్ర ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పది వేల ఎకరాల భూములిచ్చిన నిర్వాసిత కుటుంబాలకు ప్రత్యేక నియామకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని, లేకుంటే వారికి ఆర్థిక ప్రయోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. పై అంశాలను బుధవారం, గురువారం ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి, కేంద్ర మంత్రులు విశాఖ ఉక్కు సందర్శన సందర్భంగా వారి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు.

కేంద్రంలో కార్పొరేట్ల అనుకూల ప్రభుత్వం

- సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా

సదస్సులో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

ప్రజాశక్తి- సీతమ్మధార (విశాఖపట్నం)

కేంద్రంలో ప్రజల కోసం కాకుండా కార్పొరేట్ల అనుకూల ప్రభుత్వం నడుస్తోందని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా విమర్శించారు. 'ఆధునిక భారత నిర్మాణంలో సిపిఐ పాత్ర - భవిష్యత్తు సవాళ్లు' అంశంపై సిపిఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యాన పౌర గ్రంథాలయంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ.. లౌకిక రాజ్యం విధానానికి తూట్లు పొడుస్తూ.. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలన సాగిస్తోందన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ దేశంలో హిందు, ముస్లిముల మధ్య ఐక్యతను కోరుకున్నారని తెలిపారు. గాంధీని చంపిన గాడ్సేను దేశభక్తుడని ఆర్ఎస్ఎస్, బిజెపిలు పేర్కొంటున్నాయని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎటువంటి పాత్ర పోషించకుండా బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు తొత్తులుగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్ రాజకీయ విభాగం బిజెపి నేడు అధికారంలో ఉండడం దురదృష్టకరమన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన తొలి రాజకీయ పార్టీ సిపిఐ అని, స్వాతంత్ర్య పోరాటంలో అనేకమంది నాయకులు, కార్యకర్తలు రక్తం, స్వేదం చిందించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం తరువాత దేశ సమైక్యత, భాషా రాష్ట్రాలు, ఫెడరల్ వ్యవస్థ కోసం కృషి చేసిందని తెలిపారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం జరిగిన తరువాత దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొనడాన్ని ఖండించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కేంద్రంలో బిజెపికి సొంతంగా పూర్తి మెజారిటీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మానం ఆంజనేయులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, రావుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కూలి రేట్లు రూ.28లకు పెంపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎంఎల్ఎస్ పాయింట్లలో పనిచేసే హమాలీలకు కూలి రేట్లు రూ.25 నుంచి రూ.28లకు పెంచాలని ప్రభుత్వాన్ని ఎపి పౌరసరఫరాల సంస్థ హమాలీల రాష్ట్ర యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, అధ్యక్షులు ఆర్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్ ఉదయ భాస్కరరావు.. సివిల్ సప్లైశాఖ కమిషనరు సౌరభ్ గౌర్‌కు వినతిపత్రం అందజేశారు. 1.1.24 నుంచి పెరిగిన కూలి రేట్లు, ఎరియర్స్ చెల్లింపునకు సంబంధించిన జిఓను వెంటనే జారీ చేయాలని వారు కోరారు.

కార్మిక సంస్కరణల్లో రాష్ట్రం ముందంజ

- మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కార్మిక సంస్కరణల్లో రాష్ట్రం ముందంజలో ఉందని ఆ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. న్యూఢిల్లీలో జరుగుతున్న అన్ని రాష్ట్రాల కార్మికశాఖ మంత్రుల సమావేశంలో బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిఎం చంద్రబాబు 2015 నుంచే కార్మిక సంస్కరణలు అమలు చేశారని, వాటినే ఇప్పుడు కేంద్రం చాలా వరకు అమలు చేస్తుందని చెప్పారు.

సోషల్ ఆడిట్ ఆన్ షెడ్యూల్ క్యాస్ట్ సర్వే గడువు పెంచాలి

- మంత్రి డోలాకు మాల్యాద్రి వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్ ఆన్ షెడ్యూల్ క్యాస్ట్ గడువును పెంచి సమగ్రంగా రీ-సర్వే చేయించాలని ప్రభుత్వాన్ని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాలశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్‌సి వర్గీకరణలో భాగంగా పరిశీలన కోసం నియమించిన ఏకసభ్య కమిషన్ నివేదిక ఇవ్వడం కోసం ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారుల ఆధారంగా నివేదిక తయారు చేశారని, ఇందులో పథకాలు పొందని వారి పేర్లు కనిపించడం లేదన్నారు. లిస్టుల్లో అనేక తప్పులు దొర్లాయని, కుల, మతాలను కూడా ఇందులో మార్చి వేశారని పేర్కొన్నారు.

టూరిజం అభివృద్ధిపై టిడిపి వైఖరి ప్రకటించాలి

- స్పీకర్ అయ్యన్న చేసిన వ్యాఖ్యలను ఖండించిన గిరిజన సంఘాలు
- నిరసన కార్యక్రమాలకు పిలుపు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర

ప్రజాశక్తి పాడేరు (అల్లూరి జిల్లా)

టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డుగా ఉందని, చట్టాన్ని సవరించాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించడం పట్ల టిడిపి వైఖరి ప్రకటించాలని వివిధ గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ ధర్మన్నపడాల్ అధ్యక్షతన బుధవారం సంఘం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, ఆదివాసీ సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు మాట్లాడుతూ 1/70 చట్టానికి వ్యతిరేకమైన అరకు చలి ఉత్సవాలను ఆదివాసీ సమాజం వ్యతిరేకించాలని సూచించారు. అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ 11 మండలాల్లో ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాలు ఫిబ్రవరి 2వ తేదీలోపు నిర్వహించాలని, ఫిబ్రవరి 3వ తేదీన మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలు ఈ కార్యక్రమాలను విజయవంతం చెయ్యాలని కోరారు. విజన్ 2020 పేరుతో నాడు 1/70 చట్టసవరణను, నేడు విజన్ 2047 పేరుతో చేస్తున్న కుట్రను ఆదివాసీలు తిప్పి కొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. టూరిజం అభివృద్ధి పేరుతో 1/70 చట్ట సవరణ చేయాలని సాక్షాత్తు అసెంబ్లీ స్పీకర్ ప్రకటించడం ఆదివాసుల హక్కులు, చట్టాలకు తీవ్ర విఘాతం కలిగించే విధంగా ఉందన్నారు. దీంతో ఆదివాసి షెడ్యూల్ ప్రాంతంలో బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ కంపెనీలు ఆదివాసీ సంపదలైన సహజవనరులు, అడవులు, ఖనిజాలు, ప్రకృతి అందాలు స్వాధీనం చేసుకుని వ్యాపారం సాగిస్తాయని తెలిపారు. ఆదివాసుల జీవన విధానం ధ్వంసం అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాఫీ రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పి లక్కు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి జీవన్, కె కార్తీక్, ఎఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వి కృష్ణ, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం లక్ష్మణ్, ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు రుడి బొజ్జన్న పాల్గొన్నారు.

ఎసిబి వలలో తహశీల్దార్

ప్రజాశక్తి-కంచికచర్ల (ఎన్‌టిఆర్ జిల్లా)

పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేసేందుకు రైతు నుంచి లంచం తీసుకుంటూ తహశీల్దార్ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఈ సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలంలో బుధవారం చోటుచేసుకుంది. విజయవాడ రేంజ్ ఎసిబి ఇన్‌ఛార్జ్ డిఎస్‌పి ఎం.కిషోర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కంచికచర్ల మండలం పరిటాల గ్రామానికి చెందిన కౌలు రైతు మాగంటి కోటేశ్వరరావు తన భూమి యజమానికి సంబంధించిన పొలానికి 1బి అడంగల్‌లో పేరు నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసేందుకు తహశీల్దార్ జాహ్నవి రూ.లక్ష డిమాండ్ చేశారు. అంత డబ్బు తాను ఇచ్చుకోలేనని చెప్పడంతో చివరకు రూ.30 వేలకు బేరం కుదుర్చుకున్నారు. దీంతో, బాధిత రైతు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఆయన నుంచి విఆర్ఒ, తహశీల్దార్ లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

7 నెలల్లో రూ.6.3 లక్షల కోట్ల పెట్టుబడులు

- సమాచారశాఖ మంత్రి పార్థసారధి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఏడు నెలల్లో రాష్ట్రానికి రూ.6.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖలో టిసిఎస్, ఎన్‌టిపిసి, ఆర్సిలర్ మిట్టల్, హెచ్‌పిసి, రిలయన్స్ వంటి కంపెనీలు భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టనున్నాయని వివరించారు. గత ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి రూ.2,800 కోట్లు, అంగన్‌వాడీల్లో చిన్న పిల్లలకు అందించే చిక్కీలు, గుడ్లలో రూ.1,700 కోట్లు, ఉద్యోగులకు రూ.20 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని తెలిపారు. అదే విధంగా గృహ నిర్మాణశాఖకు రూ.7,800 కోట్లు, ఉపాధి హామీ పథకానికి రూ.2,100 కోట్లు బకాయి పెట్టి వెళ్లిందని వివరించారు. ఆరోగ్యశ్రీ బకాయిలూ చెల్లించలేదని, రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికీ సకాలంలో సొమ్ము చెల్లించలేదని వివరించారు. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.15 వేలకోట్లు మంజూరు చేయించుకున్నామని వివరించారు. రాజధాని అమరావతి పనులతోపాటు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ప్రపంచబ్యాంకు, హడ్కో, జైకా తదితర సంస్థల నుండి రూ.31 వేలకోట్లను సాధించుకోగలిగామని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరించకుండా నిలిపేందుకు గత ప్రభుత్వం కనీస ప్రయత్నం చేయలేదని, కూటమి ప్రభుత్వంలో కేంద్రం నుండి రూ.11,500 కోట్లను సాధించుకున్నామని చెప్పారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుకు ఇప్పటికే శంకుస్థాపన జరిగిందన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

తప్పుడు వార్తలు రాస్తే రైలు పట్టాలపై పడేస్తా..!

- విలేకరులపై ఎమ్మెల్యే గుమ్మనూరు అనుచిత వ్యాఖ్యలు

ప్రజాశక్తి-గుంతకల్లు

'తప్పుడు వార్తలు రాస్తే ఎవరినీ ఉపేక్షించను.. మీరు అంటున్నట్టుగానే నిజంగా రైలు పట్టాలపై పడేసే పరిస్థితి వస్తుంది'. అని పాత్రికేయులపై గుంతకల్లు టిడిపి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... అనంతపురం జిల్లా గుంతకల్లులో బుధవారం నిర్వహించిన ఓ ప్రభుత్వ కార్యాలయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు మాట్లాడారు. ఈ సమయంలో ఆయన విలేకరులపై తీవ్ర స్థాయిలో అనుచిత వ్యాఖ్యలు చేశారు. తనపై లేని పోని వార్తలు రాస్తే రైలు పట్టాలపై పడుకోబెట్టడానికి సిద్ధమన్నారు. తాను అన్నీ చేసి వచ్చానని, ఎవరికీ భయపడనని వ్యాఖ్యానించారు. తప్పు చేస్తే వార్తలు రాయాలని, అసత్యాలు రాస్తే సహించేది లేదన్నారు. అయితే తాను అందరు విలేకరులనుద్దేశించి అనలేదని, కేవలం రెండు మీడియాలకు చెందిన వారిని మాత్రమే అన్నానని సాయంకాలం ఆయన వివరణ ఇచ్చారు. ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని పాత్రికేయ సంఘాలు డిమాండ్ చేశాయి.

రాష్ట్రపతికి అంగన్‌వాడీల లేఖలు

ప్రజాశక్తి-చిత్తూరు

తమకు గ్రాట్యూటీ అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం క్రమబద్ధీకరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కార్వేటినగరం ప్రాజెక్టు అంగన్‌వాడీలు రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు బుధవారం లేఖలు రాశారు. ఈ సందర్భంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శి విజయ, మమత మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. కోర్టు తీర్పు ప్రకారం ఐసిడిఎస్‌ను సంస్థాగతం చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

చాగంటికి అవమానం జరిగిదంటూ కథనాలు

- టిటిడి ఫిర్యాదుతో సోషల్ మీడియా సంస్థలపై కేసు

ప్రజాశక్తి - తిరుమల

ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావుకు తిరుమలలో అవమానం జరిగిందంటూ పలువురు తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారంటూ తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి) సంస్థ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దయల్‌న్యూస్, పోస్ట్ 360, జర్నలిస్టు వైఎస్ఆర్ సంస్థలకు చెందిన నిర్వాహకులు చాగంటి తిరుమల పర్యటనపై తప్పుడు కథనాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసినట్లు టిటిడి తన ఫిర్యాదులో ఆరోపించింది. దీంతో సదరు నిర్వాహకులపై తిరుపతి యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదయ్యింది. సోషల్ మీడియాలో ఆయా సంస్థలకున్న లైసెన్స్‌లను రద్దు చేయాలని అటు యూట్యూబ్ యాజమాన్య సంస్థ 'మెటా'కు ఇటు న్యూఢిల్లీ, విజయవాడల్లోని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకు కూడా ఫిర్యాదు చేశామని టిటిడి ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 16న టిటిడి చాగంటి ప్రవచనాల కార్యక్రమానికి ఏర్పాట్లు చేయగా, తిరుపతిలో తోపులాట ఘటన నేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. దీంతో ఆయనను టిటిడి అవమానించినట్లుగా సోషల్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

భూ అక్రమాలపై ముగ్గురు సభ్యులతో కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అటవీ భూములను మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆక్రమించారనే ఆరోపణలపై ముగ్గురు సభ్యులతో ప్రభుత్వం కమిటీని బుధవారం నియమించింది. కమిటీలో చిత్తూరు కలెక్టర్ సుమిత్, ఎస్‌పి మణికంఠ చందోలు, ఐఎఫ్ఎస్ అధికారి యశోదాభాయ్ సభ్యులుగా ఉన్నారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. అటవీ భూములు ఆక్రమించిన వారిపై చట్టపరంగా ముందుకెళ్లాలని అధికారులను డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. పిసిసిఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్)తోనూ ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలన్నారు.

నిధుల కోసం ఢిల్లీకి

- అధికారులకు ప్రభుత్వం దిశానిర్దేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. దీనిలోభాగంగా అధికారులను నిధుల కోసం తరచు ఢిల్లీకి వెళ్లాలని సూచించినట్లు తెలిసింది. మరో నాలుగు రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న వార్షిక బడ్జెట్ ఏప్రిల్ నెల నుండి అమలులోకి రానున్న నేపథ్యంలో ఈ లోగానే కేంద్రం నుండి రావాల్సిన నిధులను సాధ్యమైనంత ఎక్కువగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రం నుంచి పంచాయితీరాజ్, ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖ, తాగునీరు, మౌళిక సౌకర్యాలువంటి శాఖలకు నిధులను కేటాయిస్తుంది. అనేక పథకాలకు 60-40 నిష్పత్తిలో నిధుల కేటాయింపులు ఉంటాయి. ఈ నిధులు కొన్ని సంవత్సరాలుగా సక్రమంగా రావడం లేదు. దీంతో ప్రతి ఏడాది అధికారులు చివరి త్రైమాసికంలో ఢిల్లీకి పరుగులు తీయాల్సివస్తోంది. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. నిధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్న ఇతర శాఖల అధికారులు కూడా ఫిబ్రవరిలో హస్తినకు వెళ్లాలని ప్రభుత్వం నిర్దేశించినట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితం అటు ముఖ్యమంత్రి, ఇటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా కేంద్ర ప్రాయోజిత పథకాలు, వాటికి రావాల్సిన నిధులపై సమీక్షలు నిర్వహించారు.

330 పథకాలకు నిధులు ...

వ్యవసాయానికి సంబంధించి కృషి వికాస యోజన, ఆహార భద్రత మిషన్, ఆయిల్ పామ్, సోయిల్ హెల్త్ వంటి 16 పథకాలకు నిధులు కేంద్రం నుంచి వస్తాయి. అలాగే పశు సంవర్ధకశాఖకు సంబంధించి ఏడు పథకాలకు, బిసి సంక్షేమానికి సంబంధించి నాలుగు, అటవీ శాఖ, పాఠశాల విద్య, ఉన్నత విద్య, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, హెూంశాఖ, గృహ నిర్మాణం, పరిశ్రమలు, మౌళికాభివృద్ధి, కార్మిక, నైపుణ్యాభివృద్ధి, పట్టణాభివృద్ధి, న్యాయశాఖ, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, గ్రామీణ నీటిపారుదల, సంక్షేమ శాఖలు వంటి విభాగాల్లో 330 పథకాలకు కేంద్ర నిధులు రావాల్సి ఉందని అధికారులు అంచనా వేసినట్లు సమాచారం. రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామిగా ఉండటంతో సాధ్యమైనంత ఎక్కువ నిధులు పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు చెబుతున్నారు.

జగతి ఉన్నంత వరకూ కమ్యూనిజం

- ప్రజావాగ్గేయకారుడు, తెలంగాణ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

సాంస్కృతిక ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న గోరటి వెంకన్న

ప్రజాశక్తి-నెల్లూరు

జగతి ఉన్నంత వరకూ కమ్యూనిజం జీవించి ఉంటుందని ప్రజా వాగ్గేయకారుడు, తెలంగాణ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభను పురస్కరించుకొని నిర్వహించిన 'సింహపురి సాంస్కృతి ఉత్సవాల' ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రమ జీవుల వల్లనే దేశ సంపద పెరిగిందన్నారు. కమ్యూనిస్టులు హింసావాదులు కాదని, హింసకు సమాధానంగా తమ నెత్తురుతో ప్రాణత్యాగాలకు పాల్పడిన మహాయోధులని అన్నారు. కమ్యూనిస్టులు నిరంకుశులు కాదని, అందుకు సమాధానం కార్మిక, వర్గ, ప్రజాస్వామ్యమని వివరించారు. పుచ్చలపల్లి సుందరయ్య, నంబూద్రిప్రసాద్, చండ్ర రాజేశ్వరరావు, సర్వదేవబట్ల రామనాథం, ప్రమోద్‌దాస్ గుప్తా, జ్యోతిబసు, ఎకె గోపాలన్, భీమిరెడ్డి నరసింహారెడ్డి, నర్రా రాఘవరెడ్డి, మల్లు స్వరాజ్యం, జక్కా వెంకయ్య ఇలా ఎంతోమంది త్యాగధనులున్నారన్నారు. ఒక్కొక్కరి చరిత్ర రామాయణంలో రాముని కథవలే రామభక్తులు ఏ విధంగా పులకిస్తారో.. ఒక్కొక్క కమ్యూనిస్టు జీవిత చరిత్ర వంద రామాయణాలకు దీటుగా ఉంటుందని పేర్కొన్నారు. నిజం ఎక్కడుంటే కమ్యూనిజం అక్కడ ఉంటుందన్నారు. తొలుత సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా డప్పుల విన్యాసం, కోలాటం, ఏకలవ్య నృత్యరూపకం, శాస్త్రీయ నృత్యాలు, పలు కళారూపాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, కళాకారిణి రేబాల శ్రీలక్ష్మి, సాంస్కృతిక సంస్థ కన్వీనర్ ఎం.పుల్లయ్య, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనకవనంలో మాట్లాడుతున్న విరపు బాలసుబ్రమణ్యం, వేదికపై లక్ష్మయ్య తదితరులు

ఆకట్టుకున్న 'జనకవనం'

ప్రజాశక్తి - నెల్లూరు

నెల్లూరులోని విఆర్‌సి క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సింహపురి పుస్తక మహోత్సవం రెండవ రోజు ఆకట్టుకుంది. ఆరుద్ర సాహిత్య వేదికపై సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో జనకవనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది కవులు హజరై తమ కవితలను చదివి వినిపించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ.. తెలుగు భాష నిరాదరణకు గురవుతున్న తరుణంలో పుస్తక మహోత్సవానికి ఆదరణ లభించడం సంతోషకరమన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ కన్వీనర్, సింహపురి పుస్తక మహోత్సవ నిర్వాహకులు కె.లక్ష్మయ్య మాట్లాడుతూ.. ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఆరోగ్య సాహిత్య వేదికపై ప్రతిరోజూ సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కవులు, సాహితీవేత్తలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. జనకవనం కవితా పఠనాన్ని ప్రముఖ కవి ఈతకోట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాహితీ స్రవంతి బాధ్యులు చలంచర్ల భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని సాహితీ స్రవంతి జిల్లా కార్యదర్శి గోపీనాథ్ సమన్వయం చేశారు.

పోరాట యోధుడు ఆర్.ఎస్

సిపిఎం సీనియర్ నేత రుద్రరాజు సత్యనారాయణరాజు చాలామందికి ఆర్ఎస్‌గా సుపరిచితులు. 1928లో పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడలో రుద్రరాజు గోపాలరాజు, సూరమ్మ దంపతులకు మూడో సంతానంగా ఆయన జన్మించారు. ఆర్ఎస్‌కు ముగ్గురు సోదరులు, ఇద్దరు చెల్లెళ్లు. ఆర్ఎస్ చిన్న వయసులోనే తల్లి మరణించగా, తండ్రి 20 ఏళ్ల వయసులో చనిపోయారు. ప్రాథమిక విద్యాభ్యాసం నాలుగో తరగతి వరకు చించినాడలోనే సాగింది. అనంతరం నరసాపురం టేలర్ హైస్కూల్లో టెన్త్ వరకూ చదివారు. భీమవరంలో ఉన్నత విద్యనభ్యసించారు. క్విట్ ఇండియా ఉద్యమం నడుస్తున్న సమయంలో 'బ్రిటీష్ వాళ్లు పోవాలి... దేశానికి స్వాతంత్ర్యం కావాలి' అంటూ నినాదాలు రాసి స్వాతంత్ర్యోద్యమంతో మమేకమయ్యారు. 1947 జూన్ 6న కలగంపూడికి చెందిన సూర్యకాంతంతో వివాహ మైంది. సత్యనారాయణరాజు-సూర్యకాంతం దంపతులకు ముగ్గురు కుమార్తెలు. భారతి, సుశీల, స్వరాజ్యమాత. ముగ్గురు అల్లుళ్లు...బ్యాంక్ మేనేజర్లుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. 2015 జులై 30న సూర్యకాంతం ఆకస్మికంగా మృతి చెందారు. అంతకుముందు పదిరోజుల క్రితమే పెద్దకుమార్తె భారతి అనారోగ్యంతో చనిపోయారు. ఆర్ఎస్ కమ్యూనిస్టు నేతగా ఎదగడానికి భార్య సూర్యకాంతం చేదోడువాదోడుగా నిలిచారు. నిర్బంధ కాలంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని తట్టుకుని నిలిచారు.. ఆమె ఐద్వా నేతగా, సిపిఎం సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థి ఉద్యమంలో ఉన్నప్పుడే నిర్బంధాలకు ఎదురొడ్డి నిలబడడం ఆర్ఎస్‌కు అలవాటైంది. 1951లో పూర్తి కాలం కార్యకర్తగా, 1952 నుంచి 1960 వరకు దొడ్డిపట్ల ఫిర్కా ఆర్గనైజర్‌గా, జిల్లా కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు.

1964లో సిద్ధాంత విభేదాల కారణంగా ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చీలిక వచ్చినప్పుడు ఆయన సిపిఎం వైపు నిలిచారు. 1970లో వరంగల్‌లో జరిగిన రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1950 తర్వాత చించినాడలో భూస్వాముల హత్యాకాండ పెద్ద ఎత్తున సాగింది. ఈ నిర్బంధ కాలంలో ఆర్ఎస్... చించినాడలోనే ఉంటూ ఉద్యమం నడిపారు. భూస్వాములు కుట్ర చేసి అల్లూరి రామరాజు, బూసి ముసలయ్య, బూసి వెంకట్రావులను, తర్వాత కొద్ది రోజులకే రుద్రరాజు అయ్యపరాజు, తాళ్ల బసవమల్లయ్యలను కాల్చి చంపారు. దీంతో, చించినాడలో యువకులను ఆర్ఎస్ సమీకరించి రక్షణ దళాన్ని ఏర్పాటు చేసి భూస్వాములు లక్ష్యంగా చేసుకున్న రుద్రరాజు గోపాలరాజును కాపాడుకునేందుకు గట్టి ప్రయత్నం చేశారు. 1969లో సిపిఎం నరసాపురం తాలుకా కమిటీ కార్యదర్శిగా ఆర్ఎస్ ఎన్నికయ్యారు. కూలిరేట్ల పెంపు కోసం సాగించిన పోరుతో భూస్వాములు తట్టుకోలేకపోయారు. తర్వాత క్రమంలో పలువురిని హత్యగావించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. 1979లో చించినాడ మునసబు రుద్రరాజు రవీంద్రరాజు హత్య అనంతరం నిర్బంధం మరింతగా పెరిగింది. తర్వాత భీమవరం-నరసాపురం డివిజన్ కార్యదర్శిగా ఆర్ఎస్ బాధ్యతలు నిర్వర్తించారు. 1994-2004 మధ్య సిపిఎం జిల్లా కార్యదర్శిగా కొనసాగారు. విద్యార్థి, యువజన, రైతు రంగాలతోపాటు సిఐటియు జిల్లా కార్యదర్శిగా పని చేశారు. ఏజెన్సీ భూపోరాటంలోను, కొల్లేరు రైతుల పోరాటంలోనూ ప్రధాన పాత్ర నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధం విధించినప్పుడు పుచ్చలపల్లి సుందరయ్య, ఉద్దరాజు రామం వంటి నేతలతో కలిసి జైలు జీవితాన్ని గడిపారు. అలాగే 1974 మే 1న రైల్వే కార్మికుల చారిత్రాత్మక సమ్మె సందర్భంలో సమ్మెను బలపరిచినందుకు నరసాపురంలో అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు పంపారు. 1977-80 మధ్యలో చించినాడ భూ పోరాట సమయంలోనూ అరెస్టు చేశారు. 1953లో 25 ఏళ్ల వయసులోనే చించినాడ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై 1965 వరకు కొనసాగారు. 1967 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ కాలంలో సిపిఎం శాసనసభాపక్ష ఉపనాయకునిగా వ్యవహరించారు. 1970-72 మధ్యకాలంలో సిపిఎం శాసనసభాపక్ష నేతగా పని చేశారు. ఆర్ఎస్ ఎమ్మెల్యేగా పని చేసిన కాలంలో ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య పింఛన్లు, డ్రెయినేజ్ సెస్ బిల్లు, తుపాను బాధితులు, చెరకు, బెల్లం రైతులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు సమస్యలు, మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలు, నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తారు. ప్రజానేతగా, కమ్యూనిస్టు నేతగా పేరొందిన ఆర్ఎస్ అనారోగ్యం, వయోభారంతో 2024 సెప్టెంబర్ 5న భీమవరంలోని స్వగృహంలో కన్నుమూశారు.

సిపిఎం సీనియర్ నేత ఆర్ఎస్‌కు సీతారాం ఏచూరి ఆత్మీయ పలకరింపు (ఫైల్‌ఫొటో)

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం

అనకాపల్లి మీదుగా రాజమహేంద్రవరం, భీమవరం చేరుకున్న జాతా

ప్రజాశక్తి - యంత్రాంగం

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేసి, సొంత గనులు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్‌చేశారు. సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ ఫిబ్రవరి 1 నుంచి 3వ తేదీ వరకు నెల్లూరులో జరగనున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యాన విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకు మంగళవారం కూర్మన్నపాలెం నుంచి చేపట్టిన రాష్ట్ర జాతా బుధవారం అనకాపల్లి జిల్లా లంకెలపాలెం, అనకాపల్లి మీదుగా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం, పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం మీదుగా వీరవాసరం నుంచి భీమవరం చేరుకుంది.

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్ వద్ద జాతాకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సభలో లోకనాథం మాట్లాడారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ పరిష్కారం కాదని, ప్రయివేటీకరణ చేయబోమని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. విలీనానికి సెయిల్ అథార్టీ ఒప్పుకోలేదని కాకమ్మ కథలు చెబుతున్నారని విమర్శించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం గత ఉద్యమాలను సమీక్షించి, భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు నిర్మించడానికి నెల్లూరులో జరిగే రాష్ట్ర మహాసభలో కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు.

రాజమహేంద్రవరం శ్యామలా సెంటర్ వద్ద నిర్వహించిన సభలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నాయకులు యు.రామస్వామి మాట్లాడుతూ..ఉక్కు పరిశ్రమకు గనుల కేటాయించడంతో పాటు, ప్రయివేటీకరణ ప్రయత్నాలను విరమించుకుంటున్నట్టు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర నాయకులు జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్ర పూరిత విధానాలను వివరించారు. రాష్ట్ర నాయకులు బి.గురప్ప మాట్లాడుతూ... సుమారు 50 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశాలున్నాయని, అటువంటి పరిశ్రమకు సొంత గనులు కేటాయించడంలో పాలకులకు చిత్తశుద్ధి లోపించిందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అధ్యక్షత వహించారు. సిఐటియు నాయకులు బి.మహేష్, యు.సోమేష్ పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా మార్టేరు సెంటర్‌లో జాతాకు స్వాగతం పలుకుతున్న నాయకులు

పశ్చిమగోదావరి జిల్లా మార్టేరు సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో సిఐటియు నాయకులు రామస్వామి, మహేష్ మాట్లాడారు. కేంద్ర ప్యాకేజీతోనే విశాఖ ఉక్కు భవిష్యత్తు మారిపోయినట్లు, సమస్య పరిష్కారం అయిపోయినట్లు, ప్రధాని, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, టిడిపి, జనసేన, బిజెపి నేతలు ప్రకటనలు గుప్పిస్తున్నారన్నారు. కేవలం ఈ ప్యాకేజీ తాత్కాలిక ఉపశమనం అన్న అంశాన్ని మరుగునపర్చాలని చూస్తున్నారని విమర్శించారు. కార్మికులకు అండగా నిలబడాల్సిన బిజెపి ప్రజాప్రతినిధులు కార్మికులను దోషులుగా నిలిపి, కార్పొరేట్లకు అండగా నిలుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకొల్లులో సిఐటియు నాయకులు రామస్వామి, గుర్రప్ప, మహేష్ మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌కు పూర్తి రక్షణ కావాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే సెయిల్‌లో విలీనం చేసి సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సిఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ కేంద్రాన్ని ఒప్పించి ప్రకటన చేయాలని కోరారు. తమ డిమాండ్లు సాధించే వరకూ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్‌కు చేరిన జాతాకు సిపిఎం నేతలు, ప్రజలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు పుచ్చలపల్లి సుందరయ్య, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తోటపల్లిలో ఊరూరా ప్రచారం

ఉలవపాడులో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు, ఉలవపాడు

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని తోటపల్లి గూడూరు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విస్తృత ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మాట్లాడుతూ.. ప్రచార రథం ద్వారా తోటపల్లి గూడూరు మండలంలోని అన్ని గ్రామాలలో రెండురోజుల పాటు ప్రచారం చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పచ్చ మధు అధ్యక్షత వహించారు. నరుకూరు సెంటర్లో ప్రచార రథాన్ని జెండా ఊపి వేగూరు వెంకయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, మోచర్ల రాధయ్య, ఉండ్రాళ్ళ శీనయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి వెంకట శేషయ్య, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశు రామయ్య, వెంకట శేషయ్య, గణేష్, కందిపాటి రమణమ్మ, ప్రభావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

ఉలపాడు మండలంలోని కరేడు ర్యాంప్ వద్ద పిటిసి స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి.వి.బి కుమార్, పిటిపి యూనియన్ ఆఫీస్ బ్యాలెన్స్ సవరం శ్రీనివాసులు, గంజి శ్రీనివాసులు, చిలకా శ్రీనివాసులు, పి.మస్తాన్, బి.ఆర్ సుబ్బ రామయ్య తదితరులు పాల్గొన్నారు. కార్మికులందరూ పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని నాయకులు కోరారు.

ఫార్మా, స్టీల్ రంగాలకు గడ్డుకాలం..!

- త్వరలో ట్రంప్ టారీఫ్‌ల దెబ్బ..!
- పారిశ్రామిక వర్గాల ఆందోళన

న్యూఢిల్లీ : భారత్‌లోని ఔషధ, స్టీల్ రంగాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొనే సంకేతాలు కనబడుతున్నాయి. అమెరికా నుంచి ఈ రంగాలు తీవ్ర ప్రతికూలతను ఎదుర్కొనే అవకాశాలు కనబడుతున్నాయి. భారత్, చైనా, బ్రెజిల్ దేశాలను అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధిక సుంకాల దేశాలుగా అభివర్ణించారు. త్వరలో ఫార్మాస్యూటికల్స్, అల్యూమినియం, స్టీల్‌తో సహా ఉత్పత్తుల దిగుమతులపై సుంకాలు విధించనున్నట్లు ఫ్లోరిడాలోని రిపబ్లికన్ హౌస్ సభ్యులను ఉద్దేశించి ట్రంప్ అన్నారు. "సమీప భవిష్యత్తులో మేము కంప్యూటర్ చిప్స్, సెమీకండక్టర్స్, ఫార్మాస్యూటికల్స్ తదితర విదేశీ ఉత్పత్తులపై సుంకాలను పెంచబోతున్నాము. ఈ ముఖ్యమైన వస్తువుల ఉత్పత్తిని అమెరికాకు తిరిగి ఇవ్వబోతున్నాము" అని ట్రంప్ పేర్కొన్నారు. "చైనా, భారత్, బ్రెజిల్ దేశాలు మా ఉత్పత్తులపై అధిక సుంకాలను విధిస్తున్నాయి. ఇకపై అలా జరగనివ్వము. మేము అమెరికాను మొదటి స్థానంలో ఉంచబోతున్నాము.' అని అధికారం చేపట్టిన తర్వాత ట్రంప్ పలు దేశాలను హెచ్చరించారు. భారత్‌కు వ్యతిరేకంగా సుంకాల చర్య గురించి ప్రస్తావించడంతో.. ఇక్కడి ఫార్మా, స్టీల్ రంగాలు తీవ్ర ఆందోళనలో పడ్డాయి. కాగా ఈ విషయమై.. సాంకేతికత, వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, రక్షణ రంగాలతో సహా ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్, మోడీ చర్చించారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అమెరికా నుండి రక్షణ పరికరాల సేకరణను భారత్ వేగవంతం చేస్తుందని వైట్‌హౌస్ పేర్కొంది.

అమెరికా దిగుమతి చేసుకుంటున్న మొత్తం ఫార్మా ఉత్పత్తుల్లో భారత్ వాటా ఏకంగా 38.8 శాతంగా ఉంది. భారత కంపెనీలకు యుఎస్ అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. గడిచిన ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో 5.8 బిలియన్ డాలర్ల డ్రగ్స్‌ను సరఫరా చేసింది. 2023-24లో ఈ విలువ 8 బిలియన్ డాలర్లుగా ఉంది. గడిచిన ఏప్రిల్ - నవంబర్‌లో అమెరికాకు 2.3 బిలియన్ డాలర్ల స్టీల్ ఎగుమతులు జరిగాయి. అల్యూమినియం ఉత్పత్తుల ఎగుమతి 516 మిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. ట్రంప్ 2018లో తొలిసారి ఎన్నికైన సమయంలోనూ భారత స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై భారీగా సుంకాలు పెంచారు. 2023లో బైడెన్ వచ్చిన తర్వాత ఈ ఆందోళనను కొంత పరిష్కరించారు. ఆర్థిక సంవత్సరం 2023-24లో అమెరికా- భారత ద్వైపాక్షిక సరుకుల వాణిజ్యం 120 బిలియన్ డాలర్లుగా ఉంది. భారత్ మిగులు వాణిజ్యం కలిగి ఉంది. ప్రస్తుతం ట్రంప్ టారీఫ్‌లపై భారత వాణిజ్య రంగంలో తీవ్ర ఆందోళనలు నెలకొనగా.. పరిస్థితులు ఎటు దారి తీస్తాయో..? వేచి చూడాలని నిపుణులు పేర్కొంటున్నారు.

జనవరి 1 నుంచి ఆర్థిక సంవత్సరం..!

న్యూఢిల్లీ : ఆర్థిక సంవత్సరంలో మార్పులు చేయాలని కేంద్రం యోచిస్తోందని సమాచారం. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో దీనిపై నిర్ణయం వెలుపడొచ్చని అంచనాలు వెలుపడుతున్నాయి. జనవరి ఒక్కటి నుంచి డిసెంబర్ ముగింపు వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఇతర దేశాల్లో ఇదే విధానం కొనసాగుతోంది. ప్రస్తుతం ఏప్రిల్ నుంచి మార్చి 31 వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తున్నారు. ఆర్థిక సంవత్సరాన్ని మార్చితే కొత్త పన్ను తేదీలకు అనుగుణంగా పన్ను చెల్లింపుదారులు, వ్యాపారులు తమ ప్రణాళికలను సర్దుబాటు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని నిపుణులు పేర్కొంటున్నారు.

తగ్గిన ఇండియన్ బ్యాంక్ ఎన్‌పిఎలు

- క్యూ3లో రూ.2,852 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని ఇండియన్ బ్యాంక్ 2024-25 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 34.58 శాతం వృద్ధితో రూ.2,852 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.2,119.35 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.5,814.19 కోట్లుగా ఉన్న నికర వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూ3లో 10.32 శాతం పెరిగి రూ.6,414.72 కోట్లకు చేరింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి 3.26 శాతానికి తగ్గాయి. ఇంతక్రితం ఏడాది కాలానికి 4.47 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.53 శాతం నుంచి 0.21 శాతానికి పరిమితమయ్యాయి. బుధవారం బిఎస్ఇలో ఇండియన్ బ్యాంక్ షేర్ 5.84 శాతం పెరిగి రూ.544.70 వద్ద ముగిసింది.

హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో నుంచి కొత్త వైద్య బీమా

ముంబయి : హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ చౌక ధరలో 'ఆప్టిమా హెల్త్ ఇన్సూరెన్స్' ప్లాన్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఇది రూ.5-7.5 లక్షల బేస్ సమ్ అస్యూర్డ్‌తో లభిస్తుందని ఆ సంస్థ బుధవారం తెలిపింది. ఇది దేశంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన బీమా పాలసీగా నిలువనుందని ఆ కంపెనీ ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ ప్లాన్‌లో అవయవదానం వ్యయాలు, హోమ్ హాస్పిటలైజేషన్, రోడ్, ఎయిర్ ఎమర్జెన్సీ అంబూలెన్సీ సర్వీసెస్‌లను పొందవచ్చని ఆ కంపెనీ డైరెక్టర్ పార్థనిల్ ఘోష్ పేర్కొన్నారు. ఈ పాలసీపై ప్రతీ ఏడాది 10 శాతం బోనస్ జోడింపబడుతుందన్నారు.

VISAKHAPATNAM INDUSTRIAL WATER SUPPLY COMPANY LIMITED

TN No:- 13/2024-2025/SGM/GM(VIWSCO) dt. 27-01-2025

No. of Works = 3 Value of Work - Rs. 434.17 Lakhs

Downloading starting Date:- 28-01-2025.

Tender Closing Date:- 12-02-2025.

Further Details at http://tender.apeprocurement.gov.in

O/o GM(VIWSCO) Cell No. 8187898428 Sd/- CMD (VIWSCO)

వెలువడినవి

సనాతన ధర్మం అంటే ఏమిటి?

రూ. 25/-



విద్వేషమా? విశ్వమానవ ప్రేమా?

ఏది సనాతనధర్మం

ధర్మం పేరుతో కత్తులు దూయవద్దు

రూ. 30/-

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్

డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2

ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు

విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

సంపాదకీయం

ఏకపక్ష చర్య

ప్రజాస్వామ్యానికి పాతరేస్తూ నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏకపక్ష నిర్ణయాల జాబితా కొండవీటి చాంతాడంత ఉంటుంది. ఆ జాబితాలోకి తాజాగా వక్ఫ్ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ప్రహసనం కూడా చేరింది. బిజెపి ఎంపి జగదాంబికా పాల్ నేతృత్వంలోని జెపిసి ప్రతిపక్షాలు చేసిన ప్రతిపాదనల్లో ఒక్కదానిని కూడా పరిగణన లోకి తీసుకోలేదు. గంపగుత్తగా వీటన్నింటిని తిరస్కరించి, అధికార పక్ష సవరణలనే ఏకపక్షంగా ఆమోదించుకుంది. మోడీ మార్కు నిరంకుశత్వానికి ఇదొక నిదర్శనం. ఈ ఏకపక్ష చర్యపై విమర్శలు వెల్లువెత్తుతున్నప్పటికీ మోడీ సర్కారు కొంచెం కూడా చలించకపోవడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల దాని లెక్కలేని తనాన్ని తెలియజేస్తోంది. ఈ బిల్లు ద్వారా ముస్లిం ధార్మిక ఆస్తుల నిర్వహణ విధానంలో మోడీ ప్రభుత్వం 44 మార్పులు చేస్తోంది. గత ఏడాది ఆగస్టులో మోడీ ప్రభుత్వం లోక్‌సభలో ప్రతిపాదించిన బిల్లులో 14 మార్పులు చేసినట్లు చెబుతున్నారు. అయితే, ఈ మార్పులన్నీ బిజెపి, ఎన్‌డిఎ కూటమిలోని పార్టీలు ప్రతిపాదించినవే కావడం గమనార్హం. జెపిసిలో ఆమోదం పొందడంతో బడ్జెట్ సమావేశాల్లోనే ఈ వివాదాస్పద బిల్లు మరోసారి పార్లమెంటుకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

నిజానికి, ఈ బిల్లు విషయంలో మోడి ప్రభుత్వం మొదటి నుండి ఏకపక్షంగానే వ్యవహరిస్తూ వచ్చింది. రాష్ట్రాల జాబితాల్లోకి వచ్చే భూముల అంశంలోకి కేంద్రం చొరబాటుకు ఈ బిల్లు వీలు కల్పిస్తోంది. ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు స్థానం కల్పించడం ద్వారా వక్ఫ్ ఆస్తులను తన పెత్తనం కిందకు తెచ్చుకోవాలన్న హిందూత్వ శక్తుల పన్నాగం దాగిఉంది. దీనిపై బిల్లును మోడీ ప్రభుత్వం రూపొందించింది. దీంతో భగ్గుమన్న ప్రతిపక్షాలు అప్పట్లో తీవ్ర స్థాయిలో స్పందించాయి. ఈ బిల్లు సమాఖ్య వాదానికి తూట్లు పొడుస్తోందని విమర్శించాయి. సిపిఎం ఎంపి కె. రాధాకృష్ణన్ కేంద్రం ప్రతిపాదించిన బిల్లు ఎలా రాజ్యాంగ వ్యతిరేకమో సోదాహరణంగా వివరించారు. రాజ్యాంగంలోని 25, 26, 27, 28, 29, 30 ఆర్టికళ్లకు ఇది విరుద్ధమని చెప్పారు. బిల్లుతో వక్ఫ్‌బోర్డు నామినేటెడ్ బోర్డుగా మారుతుందని, భాగస్వామ్య పక్షాలతో ఎందుకు చర్చించలేదని నిలదీస్తే ప్రభుత్వం నుండి సమాధానం లేదు. ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వేరే గత్యంతరం లేని స్థితిలో మోడీ ప్రభుత్వం బిల్లును జెపిసికి నివేదించింది. నిష్పక్షపాతంగా చర్చ జరగాల్సిన జెపిసిలో కూడా సంఖ్యాబలాన్ని ఆసరాగా తీసుకుని ఒంటెత్తుపోకడలకు పోయింది. మూడు రోజుల క్రితం జరిగిన జెపిసి తొలి సమావేశంలోనే పదిమంది విపక్ష సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం ద్వారా జెపిసి తన ఏకపక్ష, పక్షపాత వైఖరిని స్పష్టం చేసిన జెపిసి ఛైర్మన్ ఆ తరువాత కూడా ఆ ధోరణినే కొనసాగించారు. నిర్దేశిత షెడ్యూల్‌ను ముందుకు మార్చడం, సమయం లేదంటూ సభ్యులందరికీ కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకపోవడం, ప్రతిపక్షాల వినతులను ఏమాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా, అధికార పక్ష సవరణలతో ఆమోదం పొందినట్లు ప్రకటించారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలను మత ప్రాతిపదికన విభజించడం ద్వారా లబ్ధి పొందాలన్న ఏకైక లక్ష్యంతో బిజెపి ఈ తరహా కపట విన్యాసాలకు పాల్పడుతోందన్న విమర్శలు వస్తున్నాయి.

తాజా బిల్లు చట్ట రూపం దాల్చితే, ప్రస్తుతం ఉన్న కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్రాల వక్ఫ్‌బోర్డులు రద్దు కావడమో, నామమాత్రావశిష్టంగా మిగిలిపోవడమో, పరిమితం కావడమో జరుగుతుంది. వివాదంలో ఉన్న భూమిని ప్రభుత్వం నియమించిన అధికారి తనిఖీ చేస్తారని, ఆయన ప్రభుత్వ భూమి అని నిర్ధారిస్తే, వక్ఫ్‌బోర్డుకు ఇక ఎటువంటి హక్కులు ఉండవని జెపిసి ఆమోదించిన సవరణల్లో పేర్కొన్నారు. ఏదైనా ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా ప్రకటించడానికి ఇప్పటిదాకా వక్ఫ్ బోర్డుకు ఉన్న అధికారాన్ని కూడా తొలగించారు. ప్రస్తుతం ముస్లిమేతరులు కూడా వక్ఫ్‌కు భూమిని విరాళంగా ఇవ్వవచ్చు. తాజా సవరణల ప్రకారం అటువంటి అవకాశం ఉండదు. భూమి ఇచ్చే వారు కనీసం ఐదేళ్లపాటు ఇస్లామిక్ మత పద్ధతుల ప్రకారం జీవించినట్లు నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఇది ప్రజలకు ఉన్న మత హక్కును హరించడమే! సున్నితమైన ఈ అంశంపై విస్తృత చర్చల ప్రాతిపదికన కాకుండా మోడీ ప్రభుత్వం దుందుడుకుగా, ఏకపక్షంగా వ్యవహరిస్తుండటం దుర్మార్గం! ఈ ఏకపక్ష చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలి.

మహనీయుల మాట

మన భావాలు మాటల వరకే
పరిమితం కాకూడదు.
వాటిని ఆచరణలో పెడితేనే
ఫలితాలు సిద్ధిస్తాయి.
- ఫ్లోరెన్స్ నైటింగేల్

Florence Nightingale

సామ్రాజ్యవాదం, మతతత్వంపై పోరాడిన గాంధీజీ

సందర్భం

నాడు సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో నాటిన మత విద్వేష విష బీజాలు నేడు మహావృక్షాలుగా దేశమంతటా విస్తరించి, సామ్రాజ్యవాద అనుకూల కార్పొరేట్ ఆర్థిక విధానాలతో, మతోన్మాద విచ్ఛిన్నకర చర్యలతో కోట్ల మంది ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. జాతీయోద్యమంలో ప్రజల ఐక్యతను చీల్చడానికి, నేడు ప్రజా పోరాటాలను విచ్ఛిన్నం చేయడానికి మతోన్మాదాన్ని ఒక పదునైన ఆయుధంగా వాడుకుంది పెట్టుబడిదారీ వ్యవస్థ. నాడు స్వాతంత్ర్యం కోసం, నేడు ఆ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం, నాడు మత సామరస్యం కోసం, నేడు లౌకికతత్వ కోసం... కార్పొరేట్ శక్తులకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే మహాత్మా గాంధీకి నిజమైన నివాళి.

వి. రాంభూపాల్

సామ్రాజ్యవాదం, మతతత్వంపై జీవిత కాలమంతా పోరాడిన గాంధీజీ ఓ మతోన్మాది చేతిలో 77 సంవత్సరాల క్రితం బలి అయ్యాడు. విదేశీ బంధనాల నుండి దేశాన్ని విముక్తి చేయాలని, మత సామరస్యాన్ని కాపాడుకోవాలని దృఢంగా నిర్ణయించుకున్న మహనీయుడాయన. జాతీయోద్యమంలో మతోన్మాదాన్ని పెంచి పోషించింది సామ్రాజ్యవాదం, ఆ సామ్రాజ్యవాదాన్ని చివరి వరకు బలపరచింది మతోన్మాదం. ఈ రెండూ పరస్పర పోషకాలుగా బలపడుతూ వచ్చాయి. వీటికి వ్యతిరేకంగా జాతీయ కాంగ్రెస్, కమ్యూనిస్టులు, సంఘ సంస్కరణవాదులు, పూలే- అంబేద్కరిస్టులు పోరాడుతూ వచ్చారు. నాడు సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో నాటిన మత విద్వేష విష బీజాలు నేడు మహావృక్షాలుగా దేశమంతటా విస్తరించి, సామ్రాజ్యవాద అనుకూల కార్పొరేట్ ఆర్థిక విధానాలతో, మతోన్మాద విచ్ఛిన్నకర చర్యలతో కోట్ల మంది ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. జాతీయోద్యమంలో ప్రజల ఐక్యతను చీల్చడానికి, నేడు ప్రజా పోరాటాలను విచ్ఛిన్నం చేయడానికి మతోన్మాదాన్ని ఒక పదునైన ఆయుధంగా వాడుకుంది పెట్టుబడిదారీ వ్యవస్థ. నాడు స్వాతంత్ర్యం కోసం, నేడు ఆ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం, నాడు మత సామరస్యం కోసం, నేడు లౌకికతత్వ కోసం... కార్పొరేట్ శక్తులకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే గాంధీజీకి నిజమైన నివాళి.

గాంధీజీ రాజకీయాల్లో అత్యుత్తమ నైతిక విలువలను పాటించాడు. అత్యంత నిరాడంబర జీవితాన్ని గడిపిన ఆదర్శమూర్తి. రైతు, కార్మిక సమస్యలపై ప్రత్యక్షంగా ఉద్యమాలు నడిపి అనుభవం నుండి నేర్చుకున్న ఆచరణవాది. జాతీయోద్యమంలో ప్రజల పాత్రను గుర్తించి అందుకు అనుగుణంగా పిలుపులను ఇచ్చిన ప్రజా నాయకుడు. తనకు తాను నిత్యం మార్పు చెందుతూ మహాత్ముడిగా ఎదిగాడు. పౌర హక్కుల రక్షణ పట్ల ఆయన అకుంఠిత దీక్షతో కృషి చేశాడు. కుల వివక్షను, మత విద్వేషాలను తనదైన అవగాహనతో నిష్కపటంగా వ్యతిరేకిస్తూ అందులో ప్రజలను భాగస్వాములను చేయగలిగిన భారతీయుడు. మతాన్ని విశ్వసిస్తూనే, సర్వ మత సమానత్వాన్ని చాటి చెప్పిన మానవతా వాది. మతతత్వం ఏ రూపంలో వున్నా అది ప్రజల ఐక్యతకు, దేశ భద్రతకు పెద్ద ప్రమాదం అని గాంధీజీ దేశ ప్రజలను హెచ్చరించాడు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న సామ్రాజ్య వాదాన్ని, సామ్రాజ్యవాదాన్ని బలపరుస్తున్న మతోన్మాదాన్ని గుర్తించి ఈ రెండూ పరస్పర పోషకాలని, మతం రాజకీయాల్లోకి జొరబడకూడదని భావించాడు. ఆయనలో వున్న పరిమితులకు ఆయన వర్గ దృక్పథం కారణమేకానీ వ్యక్తిగా మహోన్నతుడే.

1905 బెంగాల్ విభజన మత విభజనకు తోడ్పడుతుందని బ్రిటీష్ సామ్రాజ్యవాదం భావించింది. కానీ అందుకు భిన్నంగా బెంగాల్ ఐక్యత కోసం మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పెద్ద ఉద్యమం దేశమంతటా సాగింది. అనేక నిర్బంధ చర్యలు చేపట్టినా బ్రిటీష్ వారు అనుకున్నట్లు బెంగాల్ విభజన చేయలేకపోయారు. పెరుగుతున్న స్వాతంత్ర్య పోరాటాన్ని కేవలం నిర్బంధ చర్యలతోనే అణచివేయలేమని పాలకులు గుర్తించారు. హిందూ, ముస్లింల మధ్య విభజన తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. అందుకోసం ముస్లింలకు ఒక రాజకీయ సంస్థ వుండాలని కాంగ్రెస్‌కు పోటీగా 1906 డిసెంబరులో ముస్లిం లీగును ఏర్పాటు చేశారు. మింటో-మార్లే సంస్కరణల పేరుతో మొట్టమొదట సారి ముస్లింలకు మత ప్రాతిపదికన నియోజక వర్గాల ప్రతిపాదన తెచ్చారు. జాతీయ కాంగ్రెస్‌లో మదన్ మోహన్ మాలవీయ, లాలా లజపతిరాయ్, స్వామి శ్రద్ధానంద, డా॥ మూంజే వంటి వారు హిందువులను ప్రత్యేకంగా మత ప్రాతిపదికన సంఘటితపరచాలన్న వైఖరిని చేపట్టారు. ఇది 1913లో హిందూ మహాసభ 1925లో ఆరెస్సెస్ ఏర్పడడానికి కారణమైంది. హిందూ, ముస్లిం మత సంస్థల పట్ల బ్రిటీష్ ప్రభుత్వం అవకాశవాదంతో వ్యవహరించి ప్రజల మధ్య ఐక్యతను చీల్చే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మోతీలాల్ నెహ్రూ హిందూ వ్యతిరేకి అని, ఇస్లాం అభిమాని అని, ఆవు మాంసం తింటాడని హిందూ మహాసభ సభ్యులు ఒకవైపు నిందా ప్రచారం చేయగా, మరోవైపు హిందువుల రాజ్యం స్థాపించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని, ముస్లింలను అణచివేస్తుందని ముస్లింలీగు నాయకులు ప్రచారం చేశారు. ఇవి చేసిన దుష్ప్రచారాలు, రెచ్చగొట్టే ఉపన్యాసాలు, పుకార్లతో 192-27 మధ్య కాలంలో ఉత్తర భారత దేశంలోని 112 పెద్ద మత ఘర్షణలు జరిగాయి. ఈ పరిస్థితుల్లో రష్యాలో సోషలిస్టు వ్యవస్థ ఏర్పడడం జాతీయోద్యమానికి కొత్త ఊపునిచ్చింది. కమ్యూనిస్టు పార్టీ కార్మికుల, ప్రజల రోజువారీ సమస్యలు, సామాజిక అణచివేత, వెట్టిచాకిరి, భూస్వామ్య దోపిడీ పద్ధతులకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాలు మతతత్వాన్ని వెనక్కు నెట్టగలిగాయి.

గాంధీ రాజకీయ ప్రవేశం

గాంధీ 1869 అక్టోబరు 2వ తేదీన గుజరాత్ లోని పోర్‌బందర్‌లో జన్మించాడు. సముద్ర ప్రయాణం చేయరాదనే కుల కట్టుబాట్లను ధిక్కరించి 1888లో బొంబాయి నుండి ఇంగ్లాండు వెళ్లి చదువుకున్నాడు. టాల్‌స్టాయ్ రచనలతో ప్రేరేపితుడయ్యాడు. బారిష్టరు పూర్తి చేసిన తర్వాత ఓ కేసు వాదించడం కోసం దక్షిణాఫ్రికా వెళ్లి అక్కడి జాతి వివక్షకు గురయి, భారతీయులు, నల్లజాతి పౌరులు పడుతున్న బాధలకు చలించి ఆందోళనల్లో పాల్గొన్నాడు. సత్యాగ్రహం అనే కొత్త తరహా ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. 'దక్షిణాఫ్రికాలో అనేక విషయాలు నేర్చుకున్నాను. సత్యం అనేది మహా వృక్షం. మనం దాన్ని ఎంతగా పోషిస్తే అది అంతగా ఫలాలు అందిస్తుంది' అని 'జనంతో ఏమైనా పని చేయించాలంటే ముందు మనకు ఎంతో ఓర్పు, సహనం ఉండాలి' అనే నాయకత్వ లక్షణాన్ని సంతరించుకున్నాడు.

గోపాలకృష్ణ గోఖలే ద్వారా గాంధీ భారత రాజకీయాలను, సమస్యలను అర్థం చేసుకునే ప్రయత్నం చేసినప్పటికీ, ప్రజల నుండి నేర్చుకోవడానికి ప్రజల దగ్గరకే వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. బీహార్‌లోని అత్యంత వెనుకబడిన చంపారన్ జిల్లాలో బ్రిటీష్ వారి ఒత్తిడి కారణంగా నీలిమందు వంటి వాణిజ్య పంటలు పండించే రైతుల పక్షాన 1917లో సత్యాగ్రహం చేసి అరెస్టయ్యాడు. 1918లో అహమ్మదాబాద్‌లో మిల్లు కార్మికులకు, యజమానులకు మధ్య ఏర్పడిన వేతన పెంపు తగాదాలో 21 రోజుల సమ్మెలో పాల్గొన్నాడు. ఇలా ఆయన రైతు, కార్మిక ఉద్యమాల నుండి అనుభవాలు నేర్చుకున్నాడు. 1921లో తాను ధరించే వస్త్రాలను వదిలి సాధారణ రైతులలాగా మారి జీవితాంతం అదే ఆచరించాడు. ఆహార నియమాలు మార్చుకున్నాడు. సామాన్య ప్రజల జీవితాలతో తన జీవితాన్ని, జీవన సరళిని మమేకం చేసి జాతీయ నాయకుడిగా గాంధీ ఎదిగాడు. వస్త్రాలంకరణ కోసం కోట్లు ఖర్చు చేస్తున్న నేటి దేశ పాలకులకు, మహాత్ముడికి పోలికెక్కడ? 'గాంధీ పేరు మారు మూల గ్రామాలలో కూడా ప్రచారం పొందడం ఆశ్చర్యంగా వుంది. ఎవరతడు, ఏం చేస్తాడనేది ఎవరికీ తెలియదు. కానీ అతడొక మహాత్ముడు, సాధువు, ఒక పండితుడు అని ప్రజలు భావిస్తున్నారని' 1921లో అలహాబాద్ జిల్లాలోని రైతు ఉద్యమంపై విచారణ చేసిన బ్రిటీష్ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు.

ప్రజలను చైతన్యం చేయడంలో పత్రికల ప్రాధాన్యతను గుర్తించి నవ జీవన్, యంగ్ ఇండియా అనే పత్రికలను స్థాపించాడు. ఆయన నిర్వహించిన ఐదు ప్రధానమైన ప్రజా ఉద్యమాల్లో మూడు పౌర హక్కులకు సంబంధించినవే. 1922 జనవరిలో 'యంగ్ ఇండియా' పత్రికలో 'వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛగా సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు మనకుండాలి. మన ప్రాణాలను పణంగా పెట్టయినా ఈ ప్రాథమిక హక్కులను కాపాడుకోవాలి' అని రాశాడు. గాంధీ ఏ హక్కుల కోసం తన జీవిత కాలం పోరాడాడో వాటికే నేడు ప్రమాదం ఏర్పడింది. స్వాతంత్ర్యం అంటే పరిపూర్ణమైన వ్యక్తి వికాసానికి అవకాశం వుండడమేనన్నారు. కుల వివక్ష, హిందూ ముస్లిం ఘర్షణ ఇలాంటి వికాసానికి తీవ్ర ఆటంకాలని చెప్పాడు. మొదట్లో రాజ కుటుంబీకులను, జమీందార్లను ఆయన బలపరచారు. అయితే కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన భూ పోరాటాల ప్రభావంతో ఆయన వైఖరిలో మార్పు వచ్చి 1937 నాటికి 'తాము సాగు చేసుకుంటున్న భూములు రైతులవే...గ్రామాల్లో రైతులు పన్నులు చెల్లించడం మానేస్తారు. ఆ తరువాత చర్యగా ఆ భూములను స్వాధీనపరచుకుంటారు' అని ఆయన మాట్లాడాడు. ఉద్యమ అవసరాలకు ప్రజల నుండి విరాళాలు సేకరించడాన్ని ఉద్యమంలో భాగంగా మార్చింది గాంధీనే. జలియన్‌వాలా బాగ్ స్మారక చిహ్నం కోసం ప్రజల నుండి విరాళాలు సేకరించాలని ఆయన భావించాడు. ఇందుకు బొంబాయి కార్మికులు, పౌరులు పెద్ద ఎత్తున స్పందించారు. ప్రజల నుండి విరాళాలను సేకరించడాన్ని నిరంతరం కొనసాగించాడు. ఎన్నికల బాండ్ల మీద, కార్పొరేట్ కంపెనీల విరాళాల మీద ఆధారపడి రాజకీయాలు నడుపుతున్న నేటి పాలకులకు గాంధీజీ రాజకీయాలకు పోలికెక్కడిది? నీతి అనేది రాజకీయాల్లో అంతర్భాగంగా వుండాలని ఆయన దృఢంగా భావించాడు. నీతి లేని పాలకులు ప్రజల విశ్వాసాన్ని పొందలేరన్నారు. నేడు పాలక రాజకీయాల్లో తీవ్రంగా లోపించిందే నీతి.

గాంధీ - మతం

'నిజమైన మతం, నిజమైన నైతికత ఒకదానితో ఒకటి విడదీయరాని విధంగా ముడిపడి వున్నాయి. నేలలో నాటిన విత్తనానికి నీరు ఎంత అవసరమో మతానికి నైతికత అంత అవసరం' అని చెప్పి 'అసత్యం, క్రూరత్వం, విద్వేషం, అపుకోలేని ఉద్రేకం వున్నవాడు నైతికత కోల్పోయిన వాడవుతాడు. అలాంటి వాడికి మతం గురించి మాట్లాడే హక్కు లేదు. అత్యున్నత నైతికత ఏమిటంటే మానవాళి మేలు కోసం నిరంతరం కృషి చేయడమే' అన్నాడు. దేవాలయాల్లోకి హరిజనుల ప్రవేశంపై 'నేను చేస్తున్న పనులతో హిందూత్వం దెబ్బ తిన్నా పట్టించుకోను. నేను ఈ (అ)ధర్మాన్ని సంస్కరించాలనుకుంటున్నాను' అన్నాడు. సత్యమే దేవుడని ఆయన చెప్పాడు. నేడు సనాతన ధర్మం ఆచరించడమంటే కుల వ్యవస్థను ఆమోదించడమే అన్నాడు.

'నేనే గనుక నియంతనైతే మతం-రాజ్యం వేరుగా వుంచుతాను. మతతత్వం దేశ వ్యతిరేకమే కాదు, అది హిందూ మతతత్వమైతే హిందూ వ్యతిరేకం, అది ముస్లిం మతతత్వమైతే ముస్లిం వ్యతిరేకం' అని చాటిచెప్పాడు. మతతత్వం, సామ్రాజ్యవాదం వేరు కాదని ఈ రెండూ ప్రజలకు శత్రువులని ఆయన దేశమంతటా బోధించాడు. నాడు మహాత్ముడిని హత్య చేసిన వారి వారసులే నేడు దేశాన్ని పాలిస్తున్నారు. ఒకవైపు సామ్రాజ్యవాద కార్పొరేట్ ఆర్థిక విధానాలు, మరోవైపు మతతత్వ విద్వేషాలు అమలు చేస్తున్నారు. ఈ రెండు ప్రమాదాలకు వ్యతిరేకంగా పోరాడడం నేటి దేశభక్తుల కర్తవ్యం.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

'నిజమైన మతం, నిజమైన నైతికత ఒకదానితో ఒకటి విడదీయరాని విధంగా ముడిపడి వున్నాయి. నేలలో నాటిన విత్తనానికి నీరు ఎంత అవసరమో మతానికి నైతికత అంత అవసరం' అని చెప్పి 'అసత్యం, క్రూరత్వం, విద్వేషం, అపుకోలేని ఉద్రేకం వున్నవాడు నైతికత కోల్పోయిన వాడవుతాడు. అలాంటి వాడికి మతం గురించి మాట్లాడే హక్కు లేదు. అత్యున్నత నైతికత ఏమిటంటే మానవాళి మేలు కోసం నిరంతరం కృషి చేయడమే' అన్నాడు. దేవాలయాల్లోకి హరిజనుల ప్రవేశంపై 'నేను చేస్తున్న పనులతో హిందూత్వం దెబ్బ తిన్నా పట్టించుకోను. నేను ఈ (అ)ధర్మాన్ని సంస్కరించాలనుకుంటున్నాను' అన్నాడు. సత్యమే దేవుడని ఆయన చెప్పాడు. నేడు సనాతన ధర్మం ఆచరించడమంటే కుల వ్యవస్థను ఆమోదించడమే అన్నాడు.

ఆత్మ నిర్భర్ - ప్రభుత్వ రంగ రక్షణకా? ప్రైవేటు సేవకా?

వ్యాఖ్య

కె. లోకనాధం

ఇటీవల విశాఖ వచ్చిన, ప్రభుత్వంలో నెంబర్ 2గా వున్న మంత్రి లోకేష్ విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి ప్రశ్నలు వేయడం లేదేమని విలేకర్లను ఎదురు ప్రశ్న వేశారు. కూటమి ప్రభుత్వం ప్యాకేజీతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ నుండి బయట పడేసిందని, ఇక ప్రమాదం లేదని మరోసారి విశాఖ ప్రజలను, ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకాన్ని మోసగించారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్లు ప్యాకేజీ ప్రకటించిన వెంటనే ప్రభుత్వ పెద్దలు ఎవరి స్థాయిలో వారు ఇదొక విజయంగా తమ ఖాతాల్లో వేసుకోవడానికి పోటీ పడ్డారు.

ఇంత మంచి ప్యాకేజీ అయితే కూటమి ప్రభుత్వం జనవరి 8వ తేదీన ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన వేల మంది ఉత్తరాంధ్ర ప్రజలు పాల్గొన్న బహిరంగ సభలో ఎందుకు ప్రకటించలేదు? దీనినిబట్టి ఆ ప్యాకేజీ అతరార్థం ఏమిటో అర్థమౌతున్నది. మొత్తంగా పరిశీలిస్తే గత నాలుగు సంవత్సరాలుగా స్టీల్‌ప్లాంట్ కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రజానీకం సంపూర్ణమైన మద్దతు తెలియజేసింది. ఫలితంగా అన్ని రాజకీయ పార్టీలు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉంటామని చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది.

ప్రధాని మోడీ విశాఖ పర్యటన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా విశాఖ ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించింది. అదే వేదిక మీద నుండి ముఖ్యమంత్రి విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం కాకుండా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో సముద్ర తీరానికి దగ్గరగా ఆర్సెల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ వస్తుందని, దీనికి కావలసిన ముడిసరుకు, సొంత గనులు కేటాయించాలని ప్రధాన మంత్రికి ఢిల్లీలో నివేదించామన్నారు. దానికి ప్రధానమంత్రి హామీ కూడా ఇచ్చినట్లు చెప్పారు. ఇంతకంటే ఆంధ్ర రాష్ట్రానికి కావలసింది ఏముందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి ప్రభుత్వ రంగ పరిశ్రమల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో దీన్నిబట్టే అర్థమవుతుంది.

ఆర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు నక్కపల్లిలో మొదటి విడత 2200 ఎకరాలు, రెండో విడత 2400 ఎకరాలు మొత్తం కలిపి 4600 ఎకరాల ఖరీదైన భూములు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్నది. ఇందులో రూ.1 లక్ష 35 వేల 964 కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు భ్రమలు కల్పిస్తున్నారు. దీనికి ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి గనులు కేటాయించాలని నిర్ణయించారు. ఈ ప్రైవేటు స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనుల్లో సుమారు 25,000 మందికి ఉపాధి వస్తుందని, మొదటి దశలో ఉత్పత్తి ప్రారంభిస్తే 20 వేల మందికి శాశ్వత ఉద్యోగాలు వస్తాయని నమ్మబలుకుతున్నారు. ప్రభుత్వం నుండి భూములను కొల్లగొట్టడానికనేది లోగుట్టుగా వున్నది! ఇప్పటికే విశాఖ పోర్టులో ఈ.క్యూ బెర్తు అదానీ కంపెనీ లీజుకు తీసుకుని బ్యాంకుల్లో తనఖా పెట్టి రూ.350 కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన ఉదంతం కళ్ల ముందే ఉంది. బెర్తుల్లో పెట్టుబడులు పెట్టామనే పేరుతో ఒకే ఒక వెసల్ వ్యాపారం చేసి రూ. 55 వేల కోట్లు నష్టం వచ్చిందని పోర్టు యాజమాన్యంపై నష్టపరిహారం ఇవ్వాలని అదానీ కోర్టులో దావా వేశారు. గతంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో అచ్యుతాపురం ఎస్‌ఇజెడ్‌లో బ్రాండిక్స్ గార్మెంట్స్ కంపెనీకి ఎకరా ఒక్క రూపాయి చొప్పున వెయ్యి ఎకరాల భూమిని 33 సంవత్సరాలకు లీజుకిచ్చారు. ఇందులో 60 వేల మందికి ఉపాధి కల్పిస్తామని ఎంఒయు కుదుర్చుకున్నారు. నేటికి 20 సంవత్సరాలైనా 20 వేల మందికి కూడా ఉపాధి కల్పించలేదు. మరిన్ని ప్రభుత్వ రాయితీల కోసం బ్రాండిక్స్ పేరును 'అదిస్తాన్'గా మార్చుకున్నది. భవిష్యత్‌లో 'మిట్టల్' స్టీల్‌ప్లాంట్ కూడా భూములు, ప్రభుత్వ రాయితీలు పొంది ఇదే విధంగా చేయదనే గ్యారంటీ లేదు!

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రారంభమై దాదాపు నాలుగు దశాబ్దాలు అవుతున్నా సొంత గనులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోంది? సొంత గనులు వుంటే విశాఖ స్టీల్‌ప్లాంట్ దేశంలోనే అగ్రగామి కంపెనీగా అభివృద్ధి అయ్యుండేది. ఇప్పుడు పెరిగిన ధరలకు అనుగుణంగా టన్ను ఉక్కు ఉత్పత్తికి రూ. 60 వేలు వ్యయం అవుతుంటే, రూ. 50 వేల ఆదాయమే వచ్చి రూ. 10 వేలు నష్టం వస్తున్నది. సొంత ఐరన్ ఓర్ లేకపోవడంతో స్టీల్ తయారీకి 40 శాతానికి పైగా వ్యయం పెరిగింది. ఐరన్ ఓర్ వ్యయం 17 నుండి 18 శాతం, ఉత్పత్తి వ్యయం 67 నుండి 68 శాతం పెరిగింది. దీనితో పాటు విద్యుత్, నీరు తీసుకున్న అప్పులకు వడ్డీలు అధిక భారం అయ్యాయి. సొంత గనులు వుంటే ఇవన్నీ అధిగమించడానికి అవకాశం వుంటుంది.

సొంత గనులున్న ప్రభుత్వ సంస్థ అయిన స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)కు టన్ను ఐరన్ ఓర్ 2022-23 సంవత్సరంలో రూ.4,571 ఖర్చు అవుతుంటే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.9,346 ఖర్చవుతున్నది. దీంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు టన్నుకు రూ.4,775 అదనంగా ఖర్చు చేస్తున్నది. ఇటీవల ఈ ఖర్చు మరింత పెరిగింది. దీనిని పరిశీలిస్తే సొంత గనులు వుంటే ఎంత లాభాలు రావడానికి అవకాశం వుందో అర్థమౌతుంది. అలాగే తన సొంత ఉత్పత్తి పెంచుకోవడానికి, ఉపాధి అవకాశాలు పెరగడానికి, ప్రభుత్వ ఆస్తిని విస్తరించడానికి ఉపయోగపడుతుంది. అలాంటి శాశ్వత పరిష్కారం కోసం ఆలోచించకుండా ప్యాకేజీ ఇచ్చి స్టీల్‌ప్లాంట్‌కు మెరుగులు దిద్ది అమ్మకానికి కుట్రలు చేస్తున్నారనేది తేటతెల్లమౌతుంది.

ప్రభుత్వాలున్నది ప్రభుత్వరంగ సంస్థలకు కాపాడడానికా? ప్రైవేట్ పరిశ్రమలను ఉద్ధరించడానికా? అనేది స్పష్టమౌతున్నది. ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలకు ట్రస్టీలుగా వుండి కాపాడాల్సింది పోయి రాజ్యాంగ స్ఫూర్తికే భిన్నంగా ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం పూనుకుంటున్నది. ఆత్మనిర్భర్ భారత్ అంటే ఇదేనా? ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారులకు రూ. 16 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసిన బిజెపి ప్రభుత్వం...లక్షలాది మందికి ఉపాధినిస్తూ ప్రభుత్వానికి డివిడెంట్లు అందించే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఎందుకు నిధులు కేటాయించడం లేదు?

ఐరన్ ఓర్‌కు వెచ్చిస్తున్న మొత్తం (టన్నుకు)

సంవత్సరం	విశాఖ ప్లాంట్ కొంటున్నది	సెయిల్‌కు సొంత గనులుంటే	వ్యత్యాసం
2017-18	రూ.6,584	రూ.2,396	రూ.4,188
2018-19	రూ.7,869	రూ.2,909	రూ.4,960
2019-20	రూ.7,494	రూ.2,977	రూ.4,517
2020-21	రూ.8,738	రూ.3,147	రూ.5,591
2021-22	రూ.12,493	రూ.5,012	రూ.7,481
2022-23	రూ.9,346	రూ.4,571	రూ.4,775

నేడు ప్రైవేట్ కంపెనీల మీద ఉన్న మోజు ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడంలో లేదు. స్టీల్‌ప్లాంట్ వ్యూహాత్మక అమ్మకాలు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి దీర్ఘకాలిక పోరాటం జరుగుతోంది. ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవంతో ఏర్పడిన స్టీల్‌ప్లాంట్‌కు నాడు కేంద్ర ప్రభుత్వం రూ. 5 వేల కోట్లు పెట్టుబడులు పెడితే నేడు రూ. 3 లక్షల కోట్ల స్థాయికి ఎదిగింది. దేశంలో అన్ని స్టీల్‌ప్లాంట్ల కంటే ఉత్పత్తి రికార్డు స్థాయిలో చేసింది. బంగారు బాతుని రక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం బలహీనపరిచే చర్యలకు పూనుకుంటున్నది. ఫలితంగా స్టీల్‌ప్లాంట్ వెంటిలేటర్‌పైకి వెళ్ళింది. కేంద్ర ప్రభుత్వం దీనిని రక్షించాల్సి వుండగా...అమ్మకాలైనా జరుపుతాం లేదంటే మూసివేయటానికైనా సిద్ధమని స్వయానా ఆర్థికమంత్రి ప్రకటించారు.

ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించుకోకుండా ప్యాకేజీ ప్రకటించారు. ప్రకటించిన ప్యాకేజీ కొంత ఉపశమనం తప్ప శాశ్వత పరిష్కారం కాదు! స్టీల్‌ప్లాంట్ రక్షణకు చిత్తశుద్ధి వుంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి వ్యూహాత్మక అమ్మకం నిర్ణయాన్ని ఉపసంహరించుకునేటట్లు ప్రకటన చేయించాలి. సొంత గనులు కేటాయించాలి. సెయిల్‌లో విలీనం చేయించాలి. ఉద్యోగుల స్వచ్ఛంద పదవీ విరమణ (వి.ఆర్.ఎస్) ప్రతిపాదనను విరమించుకోవాలి. ఏ ఒక్క కాంట్రాక్టు కార్మికుడినీ తొలగించరాదు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి. కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లించే చర్యలు చేపట్టాలి. అప్పుడు మాత్రమే స్టీల్‌ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పూర్వ వైభవం సంతరించుకుంటుంది.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /



डॉ. हरीसिंह गौर विश्वविद्यालय, सागर (म.प्र.) भारत
డా.హరిసింగ్ గౌర్ విశ్వవిద్యాలయం, సాగర్ (ఎం.పి.) ఇండియా
(సెంట్రల్ యూనివర్సిటీ)
వెబ్‌సైట్: www.dhsgsu.edu.in, టెలి: + 91- 7582-265228

ప్రకటన నెం.ఆర్/ఎన్‌టి/2025/02 తేదీ. 27.01.2025

నియామకపు ప్రకటన

డాక్టర్ హరిసింగ్ గౌర్ విశ్వవిద్యాలయ వివిధ **బోధనేతర పోస్టులు(గ్రూప్ బి&సి)** కొరకు ప్రత్యక్ష నియామకం ద్వారా నియామకం కోసం అర్హత కలిగిన భారతీయ పౌరుల నుండి నిర్ణీత ఫార్మాట్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ సమర్పణ ప్రారంభ తేదీ: 01.02.2025
ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ సమర్పించడానికి చివరి తేదీ: 02.03.2025
దరఖాస్తు ఫారమ్ హార్డ్ కాపీ సమర్పించడానికి చివరి తేదీ:10.03.2025 సా.6.00 గంటలలోపు.
ఆన్‌లైన్ లింక్ (https://dhsgsunt.samarth.edu.in/) 01.02.2025 నుండి లైవ్‌లో అందుబాటులో ఉంటుంది.
అర్హతలు, అర్హత ప్రమాణాలు, ఇతర వివరాలు మరియు అప్‌డేట్స్ కోసం దయచేసి విశ్వవిద్యాలయ వెబ్‌సైట్: www.dhsgsu.edu.in ను సందర్శించండి:
ఏదైనా సవరణ ఉన్నచో, విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ లో మాత్రమే ప్రచురించబడుతుంది.
CBC 21273/12/0014/2425 రిజిస్ట్రార్ (Offg.)

పాఠశాల విద్యలో 'బ్యాంకు' విధానాలే!

- కొనసాగనున్న తరగతుల విలీనం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యలో ప్రపంచబ్యాంకు విధానాలు కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వం జారీ చేసిన జివో 117ను రద్దు చేసి విద్య వ్యవస్థను పటిష్టపరుస్తామని హామీ ఇచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం అంతకంటే ప్రమాదకరమైన సంస్కరణలను అమలుకు సిద్ధమౌతోందన్న ఆందోళన విద్యావేత్తలలో వ్యక్తమవుతోంది. దీనిలో భాగంగా ఉన్నత పాఠశాలలకు తరలించే 3,4,5 ప్రక్రియ విధానాన్ని ప్రాథమిక స్థాయిలో చేపట్టేందుకు సిద్ధమైంది. మోడల్ ప్రైమరీ స్కూల్ కాన్సెప్ట్ పేరుతో చేసే ఈ సంస్కరణల వల్ల ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదం ఉందని, ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు కూడా మిగిలే పరిస్థితి ఉంది. దీంతో ప్రాథమిక పాఠశాల వ్యవస్థ పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డచందంగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విలీనం ఇలా

జివో 117 ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చిన ఉత్తర్వుల్లో మూడు రకాల ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పిపి1,పిపి2, 1,2 తరగతులతో నడిచే ఫౌండేషన్, పిపి1,పిపి2, 1 నుంచి 5వ తరగతి వరకు నడిచే మోడల్ ప్రైమరీ స్కూల్, పిపి1, పిపి2లతో పాటు 1 నుంచి 5వ తరగతి వరకు నడిచే బేసిక్ ప్రైమరీ విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఒక్కో గ్రామ పంచాయతీలో జనాభా విస్తీర్ణాన్ని బట్టి 3-4 పాఠశాలలు ఉన్నాయి. ఒక కిలోమీటర్ పరిధిలో ఉన్న పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 లేదా ఆ సంఖ్యకు దగ్గరలో ఉన్న దానిని మోడల్ ప్రైమరీ పాఠశాలగా ఎంపిక చేస్తారు. మిగిలిన వాటిని ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీగా కొనసాగిస్తారు. మోడల్ పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్‌ను కేటాయిస్తారు. మెమోలో కిలోమీటర్ పరిధిలో ఉంటేనే తరగతులను తరలిస్తామని చెప్పింది. అయితే కిలో మీటర్ దాటినా విద్యార్థులను తరలించాలని పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు కింది స్థాయి అధికారులకు మౌఖిక ఆదేశాలు ఇస్తున్నారు. 3,4,5 తరగతులు తరలించడం వల్ల పంచాయతీకి మోడల్ పాఠశాల ఒక్కటే ఉంటుంది. మిగిలినవి ఫౌండేషన్‌గా మారే పరిస్థితి ఉంది. ఫౌండేషన్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 20 నుంచి 30 లోపే ఉంటుంది. ఎన్‌రోల్‌మెంట్ 30 దాటితేనే మరో ఎస్జిటి పోస్టు కేటాయిస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్ఎంసి) ఒప్పుకుంటేనే తరగతులను తరలిస్తామని చెబుతున్న ఆచరణలో మాత్రం ఇందుకు భిన్నంగా అధికారుల ఆదేశాలు ఇస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వ విధానాల వల్ల అప్పటి వరకు 9వేలుగా ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య 12వేలకు పెరిగింది. ఇప్పుడు ఆ సంఖ్య ఎంతకు చేరుకుంటుందోననే ఆందోళన విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల్లో వ్యక్తమవుతోంది.

తల్లిదండ్రులతో కలిసి పోరాటం

'117 రద్దు చేసి నూతన జిఓ తీసుకురావడం కోసం రాష్ట్ర విద్యాశాఖ ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో చెప్పిన అంశాలకు, కింద వివిధ జిల్లా అధికారుల నుంచి తీసుకుంటున్న సమాచారానికి చాలా వ్యత్యాసం ఉంది. దీని వల్ల ప్రాథమిక పాఠశాలలు భవిష్యత్తులో కనుమరుగవుతాయి. ముసాయిదాలో ఇచ్చిన అంశాలపై పూర్తిస్థాయిలో చర్చ జరగాలి. ఇలా కాకుండా బలవంతంగా పాఠశాలల తరలింపు చేసే అంగీకరించం. 117 జివో రద్దు కోసం తీసుకొచ్చిన ఉత్తర్వులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ఉండాలి. అలా కాకుండా కాకుండా బలహీన పరిస్తే విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని ఉద్యమం చేస్తాం.'

ఎన్ వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

హామీకి భిన్నంగా తరలింపు

'117 జిఓకు ప్రత్యామ్నాయంగా ఇచ్చిన మెమోకు, విద్యాశాఖ చెప్పిన దానికి భిన్నంగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ మౌఖిక ఆదేశాలు ఇస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన అంశాలకు భిన్నంగా తరగతులను తరలించడం వల్ల ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అవుతాయి. ఉపాధ్యాయులను మిగులుగా చూపడం లక్ష్యంగా నిబంధనలు రూపొందిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ జరిపిన తర్వాతనే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూడాలి.'

ఎల్ సాయిశ్రీనివాస్, ఎం రఘునాథరెడ్డి, ఎస్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

విమాన ప్రమాదంలో భారతీయుడు సహా 20 మంది మృతి

జుబా : దక్షిణ సూడాన్‌లో బుధవారం జరిగిన విమాన ప్రమాదంలో ఒక భారతీయుడితో సహా 20 మంది ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో యూనిటీ ఆయిల్‌ఫీల్డ్ విమానాశ్రయంలో టేకాఫ్ అవుతున్న సమయంలోనే ఒక చిన్న విమానం కూలిపోయింది. ఈ ప్రమాద సమయంలో 21 మంది అందులో ఉన్నారు.

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
nido HOME FINANCE
(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
రిజిస్టర్డు ఆఫీసు: టవర్-3, 5వ అంతస్తు, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400 070.
రీజనల్ ఆఫీసు: 4వ అంతస్తు, జానకీ అవెన్యూ, నం.1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నం.2, బేగంపేట్, హైదరాబాద్.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) రూల్ 8(1)

ఏదైతే, క్రింది సంతకందారు **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 21.11.2023న** డిమాండ్ నోటీసులు జారీచేసి, ఇందు దిగువ వివరించినట్లుగా **రమేశ్ వద్లాని (రుణగ్రహీత) & భీమన రమాదేవి (సహ-రుణగ్రహీత)** ను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలు **రూ.23,70,699.68పై.లు** (రూపాయలు ఇరువై మూడు లక్షల డెబ్బై వేల ఆరు వందల తొంబై తొమ్మిది మరియు అరవై ఎనిమిది పైసలు) లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
సదరు రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు పేర్కొన్న తేదీన సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **గౌరవ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, విజయవాడ వారి సిఆర్ఎల్.ఎం.పి.2926 ఆఫ్ 2024 వారిచేత నియమించబడిన అడ్వకేట్ కమిషనర్- ఎం. దుర్గ శ్రీ ద్వారా ఆస్తిని 28 జనవరి 2025న భౌతకంగా స్వాధీనంచేసుకున్నారు.**
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, బకాయి మొత్తాలు **రూ.23,70,699.68పై.లు** (రూపాయలు ఇరువై మూడు లక్షల డెబ్బై వేల ఆరు వందల తొంబై తొమ్మిది మరియు అరవై ఎనిమిది పైసలు) & దానిపై వడ్డీలను , నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)కు చెల్లించుటకులోబడి ఉంటుంది.
రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్దవహించవలసిందిగా కోరబడుచున్నది.

ఆస్తి యొక్క షెడ్యూలు

హనుమాన్ నగర్, ప్రసాదంపాడు గ్రామపంచాయతీ, విజయవాడ-521108 వద్ద ఆర్ఎస్ నం.35 6డి, శ్రీసాయి దీపిక గ్రాండ్, 1వ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2గల మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** ఉమ్మడి కారిడార్, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఫ్లాట్ నం.ఎఫ్-3.

ప్రదేశం: విజయవాడ
తేది: 28.01.2025
సం/- అధీకృత అధికారి,
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరుపున.
(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN :L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 1 Fax: +91 44 4564 4022

అనుబంధం IV (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేదీ:**12-11-2024** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు: **1) మెసర్స్ వివేక్ ట్రేడర్స్, 2) పి.నాగ రాఘవేంద్ర రావు, 3) పి.పుష్పలత** వారిని సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **05.11.2024** నాటికి **రూ.98,51,798.00/- (రూపాయలు తొంబైఎనిమిది లక్షల యాభైఒకవేల ఏడువందల తొంబై ఎనిమిది మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా క్రింది సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **24 జనవరి, 2025న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధంగానూ లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)** వారికి **రూ.98,51,798.00/- (రూపాయలు తొంబైఎనిమిది లక్షల యాభైఒకవేల ఏడువందల తొంబై ఎనిమిది మాత్రమే)** మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలను రుణగ్రహీతలు శ్రద్ద వహించగలరు.

స్థిరాస్తుల యొక్క వివరణ:

ఐటం నెం.1: ఫ్లాట్ నెం.202 మొత్తం భాగం, పూర్తి ఏరియా 856.16 చ.అ.లు, విశ్వప్రియా టవర్స్, 7/1, చంద్రమౌళి నగర్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522007లో కలదు మరియు సరిహద్దులు: **తూర్పు : ఒపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఉత్తరం:ఓ.టి.ఎస్ తర్వాత ఫ్లాట్ నెం.204, దక్షిణం: ఒపెన్ టు స్కై.**
ఐటం నెం.2: డోర్ నెం.5-60-1/11 మొత్తం భాగం, అసెస్‌మెంట్ నెం.17068, పూర్తి ఏరియా 32 చ.గ.లు, దేవపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007లో కలదు మరియు సరిహద్దులు: **తూర్పు: పచ్చిపులుసు నాగ రాఘవేంద్రరావు ఆస్తి-11 అ.లు, పడమర: మున్సిపల్ రోడ్డు-11 అ.లు, ఉత్తరం: షేక్ ఫాతిమా బీ, పెరుమాళ్ళు రామారావు మరియు జక్కం రత్తమ్మలకు చెందిన ఇంటి స్థల, పచ్చిపులుసు నాగ రాఘవేంద్రరావుకు చెందిన పాత్‌వేకు అనుకుని-26 అ.లు, దక్షిణం: కనాథం చిన సాంబయ్య ఆస్తి-26 అ.లు.**
ఐటం నెం.3: డోర్ నెం.5-60-1/11 మొత్తం భాగం, అసెస్‌మెంట్ నెం.17064, పూర్తి ఏరియా 124 చ.గ.లు, దేవపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007లో కలదు మరియు సరిహద్దులు: **తూర్పు: వాగు, 21 అ.లు, పడమర:వెండర్ ద్వారా వదిలిన 5.6 ×34.6 అ.ల వెడల్పు పాత్‌వే, ఉత్తరం: షేక్ ఫాతిమా బి, పెరుమాళ్ళు రామారావు మరియు జక్కం రత్తమ్మలకు చెందిన ఇంటి స్థలం-42.6 అ.లు, దక్షిణం: జక్కుల సుబ్బారావు స్థలం -39.6 అ.లు.**

తేది:24-01-2025
ప్రదేశం:ఆంధ్రప్రదేశ్
రుణ ఖాతా నెం: 10034878039 & 10056532390
సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)

IDBI BANK
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ బ్రాంచి, కృష్ణా జిల్లా.

అనుబంధం-4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన [illegible]

క్ర.సం. 1: [illegible]
క్ర.సం. 2: [illegible]
క్ర.సం. 3: [illegible]
క్ర.సం. 4: [illegible]

సం/- అధీకృత అధికారి,
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

'యాక్సిస్'పై అభ్యంతరాల స్వీకరణ

- ఫిబ్రవరి 18 వరకు ఎపిఇఆర్‌సి అవకాశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యాక్సిస్ ప్రైవేట్ కంపెనీతో డిస్కమ్‌లు చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందం(పిపిఎ)పై అభ్యంతరాలు, సలహాలు, సూచనలు తెలపాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఎపిఇఆర్‌సి) కోరింది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిఎస్‌పిడిసిఎల్) ఫైల్‌చేసిన ఈ పిటిషన్‌పై ఫిబ్రవరి 18వ తేది వరకు చెప్పవచ్చని ఎపిఇఆర్‌సి కార్యదర్శి కృష్ణ బుధవారం పబ్లిక్ నోటీస్ ద్వారా తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో కుదుర్చుకున్న ఎంఓయులు వైసిపి ప్రభుత్వం హయాంలో పిపిఎలుగా మారాయి. బండ్లింగ్, బ్యాలెన్సింగ్, బ్యాంకింగ్(ట్రిపుల్ బి) పథకం కింద ఈ ఒప్పందం జరిగింది. యాక్సిస్ నుంచి విద్యుత్ తీసుకునేలా 2022 నవంబర్ 21న డ్రాఫ్ట్ పిపిఎలను ఎపిఇఆర్‌సికి విద్యుత్ సంస్థలు పంపాయి. సౌర, పవన ప్రాజెక్టుల నుంచి 400 మెగావాట్ల బండ్లింగ్ విద్యుత్ ప్రతిపాదనలపై (పవన-640 మెగావాటు, సౌర 400 మెగావాట్లు) విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు(పిపిఎ) కుదుర్చుకోవడానికి డిస్కమ్‌లు. యూనిట్‌కు రూ.3.30ల చొప్పున టారిఫ్‌ను ఎపిఇఆర్‌సికి ప్రతిపాదించాయి. ఈ పిపిఎలను ఎలా సమర్థించుకుంటున్నారో వివరణ ఇవ్వాలంటూ డ్రాఫ్ట్ పిపిఎలను ఎపిఇఆర్‌సి తిప్పి పంపింది. తర్వాత ఈ అంశంపై కంపెనీ యాప్‌టెల్‌ను ఆశ్రయించింది. గతేడాది ఆగస్టు 21వ తేదిన బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ కంపెనీ ప్రతినిధులు ఇద్దరు కలిసి ఇంధన రంగంలో పెట్టుబడులు పెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. సిఎంను కలిసిన కొన్ని రోజుల తరువాత పక్కనపడేసిన యాక్సిస్ ఫైల్‌ను డిస్కమ్‌లు మరలా వెలుగులోకి తీసుకొచ్చాయి. టిడిపి హయాంలో అవగాహన జరిగిన ఈ డ్రాఫ్ట్ పిపిఎలకు వివరణ జతచేసి కమిషన్ ఆమోదం కోసం ఎస్పిడిసిఎల్ సిఎండి కె సంతోషరావు 2024 నవంబర్ 18వ తేదిన కమిషన్‌కు పంపారు. గతంలో యూనిట్‌కు రూ.3.30లు ప్రతిపాదించగా ఈ సారి రూ.4.28లు చొప్పున ప్రతిపాదించింది. యాక్సిస్ పవర్ పిపిఎను పరిశీలించాలని యాప్‌టెల్ చెప్పడంతో ఎపిఇఆర్‌సి బుధవారం దీనిపై విచారణ నిర్వహించింది. అనంతరం ఈ పిటిషన్‌పై అభ్యంతరాలు, సూచనలు, సలహాలు స్వీకరించాలని నిర్ణయించింది.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) | CIN :L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 1 Fax: +91 44 4564 4022

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొంది యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ& నిబంధనలు పాటించుటలో ఇర్రెగులర్ అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కి వారు బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదిల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర.సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ- రుణగ్రహీతలపేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
1	10062752750	BBG	1) మెస్సర్స్ సిడ్ ట్రేడర్స్ 2) కామిశెట్టి నరసింహారావు 3) ఎం స్వర్ణ కమల 4) ముద్దంశెట్టి వెంకట దుర్గా మల్లేశ్వరరావు	08.01.2025	INR 1,36,57,802.00/-

ఆస్తి చిరునామా: ఆస్తి 1: కొండపల్లి గ్రామం & పంచాయతీ, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521228 యొక్క ప్రస్తుతం డోర్ నెం.34-40, అసిస్మెంట్ నెం.3532, పంచాయతీ డోర్ నెం.34-91/1, ఆర్.నెం.433/2 కలిగిన అందులోని ఆర్‌సిసి బిల్డింగ్‌తోపాటుగా రెండు ఐటంలు కలిగియున్న సైట్ యొక్క 145.05 చ.గ.లు (121.28 చ.మీ.ల) విస్తీర్ణపు మొత్తం భాగం. **మొదటి ఐటంకు సరిహద్దులు: 136-17చ.గ.లు: తూర్పు: బై పాస్ రోడ్, పడమర: కుందేటి సత్యనారాయణ ఆస్తి, ఉత్తరం: 2వ ఐటం మరియు ఎం.శాంసన్ ఆస్తి, దక్షిణం: బత్తుల విజయబాబు ఆస్తి.**
రెండవ ఐటంకు సరిహద్దులు: 8-89 చ.గ.లు: తూర్పు : ఎం.శాంసన్ ఆస్తి, పడమర : కుందేటి సత్యనారాయణ ఆస్తి, ఉత్తరం: ఎం.శాంసన్ ఆస్తి, దక్షిణం : 1వ ఐటం.
ఆస్తి 2: భీమవరం గ్రామం, గండ్లూరు పంచాయతీ, సత్తెనపల్లి మండలం, సత్తెనపల్లి సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522403 లోని ల్యాండ్ డోర్ నెం.277-2 యొక్క ఎక 1-40 (0.5656 హెక్టార్లు) విస్తీర్ణపు స్థలం, పూర్తి స్థలం /ప్లాట్ విస్తీర్ణం 6776చ.గ.లు, మరియు సరిహద్దులుగా: **తూర్పు: ఉత్తరం: గద్దె పెద్దేశ్వర రావు ఆస్తి :తాటికొండ చిన్న కోటేశ్వర రావు ఆస్తి, ఉత్తరం: కటారి కాలేశ్వర రావు ఆస్తి, దక్షిణం: కొత్త లక్ష్మయ్య ఆస్తి.**
ప్రస్తుతం వెస్ట్రన్ సైడ్ సరిహద్దులు 25 అ.ల వెడల్పు సర్కార్ రోడ్. తహశీల్దార్, సత్తెనపల్లి ద్వారా జారీచేసిన సర్టిఫికేట్ తేది.27-11-2020 ప్రకారం.

మిమ్మలను ఇందుమూలంగా కోరబడునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా వారి సంబంధిత తేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥న వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందినచో, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించెదరు. తదుపరి మీరు, అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా గాని సదరుసెక్యూర్డ్ అసెట్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధింపబడినారు.

తేది: 30-01-2025
ప్రదేశం: క్రిష్టా, ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)

స్పష్టమైన సర్వీస్ రూల్స్ రూపొందించాలి

- ముఖ్యమంత్రికి ఐక్యవేదిక వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు సంబంధించి స్పష్టమైన సర్వీస్ రూల్స్ రూపొందించాలని ఐక్యవేదిక ఛైర్మన్ కెఆర్ సూర్యనారాయణ ఆధ్వర్యాన గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ కోరారు. ఈ మేరకు సిఎం చంద్రబాబును బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. రేషనలైజేషన్ విధానం పట్ల సచివాలయ ఉద్యోగుల్లో అసంతృప్తి ఉందని, సచివాలయ వ్యవస్థలో మార్పులు, చేర్పులు, హేతుబద్ధీకరణ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం చేస్తున్న హేతుబద్ధీకరణ విధానం సరిగ్గా లేదని, ముందుగా సచివాలయ ఉద్యోగులకు స్పష్టమైన సర్వీస్ రూల్స్ రూపొందించడంతోపాటు ఉద్యోగోన్నతులు కల్పించాలని సిఎంను కోరారు.

జిఓ ఒకటిని రద్దు చేయాలి : గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ కోసం ప్రభుత్వం విడుదల చేసిన జిఓ ఎంఎస్ నెంబరు ఒకటిని రద్దు చేయాలని గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ జానీపాషా, బత్తుల అంకమ్మరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మాతృశాఖల ద్వారా రిక్రూట్ అయినప్పటికీ మల్టీపర్పస్ స్టాఫ్ అంటే ఆయా ఉద్యోగులు ఏ డిపార్టుమెంట్ కిందకు వస్తారు? ఎవరు అజమాయిషీ చేస్తారు? అనే విషయంలో గందరగోళం నెలకొందన్నారు. సచివాలయ వ్యవస్థలో ముఖ్యమైన జూనియర్ అసిస్టెంట్ పేస్కేలు మార్పు, నోషనల్ ఇంక్రిమెంట్స్, సర్వీస్ రూల్స్, ప్రమోషన్ ఛానెల్స్ వంటి ముఖ్యమైన విషయాలను పరిష్కరించకుండా రేషనలైజేషన్ ప్రక్రియ సరికాదన్నారు. ఈ విషయంపై ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతో చర్చించిన తర్వాతే ముందుకెళ్లాలన్నారు.

టిడిపి కార్యకర్తలకు మెటీరియల్ సప్లై టెండర్స్

- హైకోర్టులో పిల్

ప్రజాశక్తి-అమరావతి

జాతీయ ఉపాధి హామీ పథకం అమలుకు అవసరమైన మెటీరియల్ సప్లైను రాష్ట్ర ప్రభుత్వం.. టిడిపి కార్యకర్తలకు ఇస్తోందంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. టెండర్స్ లేకుండా నేరుగా ఇచ్చేస్తోందంటూ శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, ఫరీదుపేట గ్రామస్తుడు ఎం సాయికిరణ్ వేసిన పిల్‌ను బుధవారం చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. న్యాయవాది ఎం చిరంజీవి వాదిస్తూ, జాతీయ ఉపాధి హామీ పథకం చట్ట నిబంధనల ప్రకారం వస్తు సామగ్రి సరఫరాకు టెండర్లు పిలవాలన్నారు. టెండర్లు పిలవకుండా మెటీరియల్ సరఫరా పనులను టిడిపి వారికి ఇస్తోందన్నారు. దీనిపై హైకోర్టు, రూ.5 లక్షల వరకు పనులను నామినేషన్ పద్దతిలో కేటాయించే వీలుంది కదాని ప్రశ్నించింది. నిబంధనల్లో ఆ విధంగా లేదని న్యాయవాది చెప్పారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులిచ్చింది. విచారణను మార్చి 12కు వాయిదా వేసింది.

shubham
శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 425, ఉద్యోగ్ విహార్ ఫేజ్ 4, గురుగ్రామ్-122015 (హర్యానా)
Ph.: 0124-4212530/31/32, E-Mail : customercare@shubham.co Website : www.shubham.co

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (ఇకమీదట 'చట్టం' అని పిలుస్తారు)లోని సెక్షన్ 13(2) నోటీసు

ఇందులమూలంగా మీ దృష్టికి తీసుకురావడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ **శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** దీని రిజిష్టర్డు ఆఫీసు: 608-609, 6వ అంతస్తు, బ్లాక్-సి అన్సల్ ఇంపీరియల్ టవర్, కమ్యూనిటీ సెంటర్, నరైన విహార్, న్యూఢిల్లీ-110028 (ఇకపై 'SHDFCL' అని పిలుస్తారు) ద్వారా మీ రుణ ఖాతా ఎన్‌పిఏగా వర్గీకరించబడినది మరియు మీరు SHDFCLకి మీ రుణంపై పూర్తి బకాయిలను చెల్లించాల్సి ఉంది. మీరు యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చు, ఛార్జీలు మొ॥తోపాటు పైన పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటుతో భవిష్యత్ వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. కాబట్టి, ఈ నోటీసు తేదీ నుండి **60 రోజులలోపు** SHDFCLకి మీ బకాయిలను పూర్తిగా చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము. విఫలమైతే, చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం అధికారాన్ని వినియోగించుకోవడానికి SHDFCLకి అధికారం ఉంటుంది. రుణగ్రహీతల వివరాలు మరియు సురక్షిత ఆస్తులు క్రింది విధంగా ఉన్నాయి:

క్ర.సం.	రుణ నెం/ రుణగ్రహీత(ల)పేరు	దరఖాస్తుదారు చిరునామా	డిమాండ్ నోటీసు మొత్తం & మొత్తం	సెక్యూర్డు అసెట్
1	Loan No. 0VDA2303000005060046, యంగలదాసు సాయి పవన్, యంగలదాసు కిషోర్ బాబ్మ్ యంగలదాసు స్వప్న	7-14-16, గుంటూరు, మందడం మందడం, ఆంధ్రప్రదేశ్ -522503	18-01-2025 & ₹ 11,16,580/-	డి.నెం.351, 3 డోర్ నెం.7-16, మందడం గ్రామం మరియు పంచాయితీ, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522503
2	Loan No. 0VDA2308000005068180, పట్నాల నాగరాజు, పచ్చువ మిన్ని	కెరాఫ్ పట్నాల వెంకట రత్నం, 20-6-138/బి. అయోధ్య నగర్ లాస్ట్ లైన్, సూర్య బాల అపార్ట్‌మెంట్ పక్కన, విజయవాడ అర్బన్ ఎన్.టి.ఆర్, సూర్య బాల అపార్ట్‌మెంట్ పక్కన, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520003	18-01-2025 & ₹ 16,27,485/-	ఆర్ఎస్ నెం.186/2, డోర్ నెం-2-145 ముళ్లపాడు గ్రామం, పెనుగంచిప్రోలు మండలం, జగ్గయ్యపేట సబ్ రెజిడి, ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-521456

ప్రదేశం: గుర్గామ్
తేదీ: 29-01-2025
అధీకృత అధికారి
శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

సమాంతరంగా విచారణ చేయబోం : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

డిజిపి నియామకం విషయంలో సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ అమలు పర్చేలా ప్రభుత్వానికి ఉత్తర్వులివ్వాలనే పిటిషన్‌లో జోక్యం చేసుకునేందుకు హైకోర్టు నిరాకరించింది. డిజిపి నియామకం విషయంలో సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘిస్తే ఆ విషయాన్ని సుప్రీంకోర్టుకు చెప్పాలంది. రాష్ట్రాల డిజిపిల నియామక వ్యవహారం సుప్రీంకోర్టులో ఇప్పటికే దాఖలైన పలు వ్యాజ్యాలతో ముడిపడి ఉందని తెలిపింది. హైకోర్టు సమాతరంగా విచారణ చేయబోదని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం చెప్పింది. డిజిపిగా నియమించే వారి పేర్లను ప్రభుత్వం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌కి)కు పంపేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక ట్రస్టీ కీతినీడి అఖిల్ శ్రీగురు తేజ వేసిన పిల్‌లో తాము జోక్యం చేసుకోలేమంది.

విచారణకు ఉత్తర్వులిచ్చాం

- తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి

వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై హైకోర్టు రిటైర్డు జడ్జితో విచారణకు ఉత్తర్వులు జారీ చేసినట్లు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తొక్కిసలాటలో ఆరుగురు మృతి, పలువురు గాయపడిన ఘటనపై రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ మల్లవోలు సత్యనారాయణమూర్తితో జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పింది. ఆరు నెలల్లో నివేదిక ఇవ్వాలని కమిషన్‌కు కోరినట్లు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది సింగమనేని ప్రణతి చెప్పారు. దీంతో ఈ వ్యవహారంపై దాఖలైన పిల్‌లో తగిన ఉత్తర్వులు ఇస్తామని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ప్రకటించింది.

సింగిల్ జడ్జి తీర్పు రద్దు

ప్రజాశక్తి-అమరావతి

ఉత్తరాఖండ్‌లో జరగనున్న 38వ జాతీయ క్రీడలకు రాష్ట్రం నుంచి క్రీడాకారులను పంపే అధికార పరిధి ఎపి ఒలింపిక్ అసోసియేషన్‌కు ఉందని సింగిల్ జడ్జి ఇటీవల ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం రద్దు చేసింది. రాష్ట్రం నుంచి క్రీడాకారులు జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు ఎంతమాత్రం అడ్డంకి కాదంది. ఎపి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష పదవి వివాదం నేపథ్యంలో రాష్ట్రం నుంచి క్రీడాకారులను పంపేలా ఎపి ఒలింపిక్స్ సంఘం అధ్యక్షులుకు అధికారం ఉందో లేదో సింగిల్ జడ్జి తేల్చాలని చెప్పింది. ఇది ఫిబ్రవరి 3న సింగిల్ జడ్జి ముందుకు విచారణకు వచ్చేలా చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒఎ) జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని శాప్, ఎపి ఆర్చరీ, అథ్లెటిక్, జూడో, ఖోఖో, కబడ్డీ సంఘాలకు సింగిల్ జడ్జి ఆదేశించారు. వీటిని సవాల్ చేస్తూ ఎపి ఆర్చరీ, అథ్లెటిక్, జూడో, ఖోఖో, కబడ్డీ క్రీడా సంఘాలు సిజె బెంచ్ ముందు అప్పీల్ వేశాయి. క్రీడా సంఘాల వాదనలు కూడా విని తగిన ఉత్తర్వులు జారీ చేయాలని సింగిల్ జడ్జిని ఆదేశించింది.

సిసి కెమెరాలు ఏర్పాటు చేయలేదంటూ కోర్టు ధిక్కార పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

పత్తి కొనుగోలు కేంద్రాలతో పాటు జిన్నింగ్ పత్తి మిల్లులు, సిసిఐ కొనుగోలు కేంద్రాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు ఉత్తర్వులు అమలు కాలేదంటూ కోర్టుధిక్కార పిటిషన్ దాఖలైంది. ఇందులో గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి, ఎపి ఫైబర్‌నెట్ ఎమ్‌డి దినేష్ కుమార్, గుంటూరు మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ బి రాజబాబు, గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆంజనేయులుకు హైకోర్టు నోటీసులిచ్చింది. గుంటూరు జిల్లా, అనంతవరం గ్రామానికి చెందిన బి అశోక్, గుంటూరుకు చెందిన సాయి ఆదిత్య వేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌పై విచారణను మార్చి 12కు వాయిదా వేసింది.

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ ఆఫీసు : 503 మరియు 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్డు, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబై-400 051
నమోదిత కార్యాలయం : కొమ్మెర్‌జోన్ ఐటి పార్కు, టవర్ బి, 1వ అంతస్తు, నం.111, మౌంట్ పూనమల్లె రోడ్డు, పోరూరు, చెన్నై-600116, టిఎన్.

((అనుబంధం-4) రూల్ 8(1)) స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువసంతకందారు **ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)** ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ చేత పూర్తి యాజమాన్యత్వం) తో రిజిస్టర్ చేయబడింది **(ఇకపై "ఎస్ఎమ్‌హెచ్ఎఫ్‌సి"గా పిలువబడుతుంది)** అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న తేదీనాటి డిమాండ్ నోటీసు జారీచేసి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు **(పేర్లు దిగువ పేర్కొనబడినవి)**లను సదరు నోటీసులో పేర్కొన్న మొత్తాలను దానిపై వడ్డీని సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి **60 రోజుల్లోగా** తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడం జరిగింది. ప్రత్యేకంగా పైన పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది ఇందు దిగువ పేర్కొన్నట్లుగా మొత్తాలను మరియు దానిపై వడ్డీని **"ఎస్ఎమ్‌హెచ్ఎఫ్‌సి"** కు చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర సం.	రుణగ్రహీతలు/హామీదారుల పేరు ఎల్ఎఎన్	సెక్యూర్డ్ అసెట్స్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1.	లోన్ అకౌంట్ నం.: 605739511153460 1. రాముకుమార్ వరప్రసాద్ మెలం 2. సంధ్య మెలం 3. రాము కమ్యూనికేషన్ ప్రొప్రైటర్ రాముకుమార్ వర ప్రసాద్ మెలం 4. మెలం బాబూరావు	ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా, కృష్ణా జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రీ, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు యొక్క ఆర్ఎస్.నం.81/1, మూల్యాంకనం నం.1657, భవనం పార్టీషన్ డో.నం.11-92 తో పాటు ఇప్పటికే ఉన్న సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ సైట్ కొలిచే పరిధి 121 చ.గ.లు. (101.17 చ.మీ.లు.) **హద్దులు : తూర్పు :** మెలంబాబూరావు ఆస్తి, **దక్షిణం :** పంచాయతీ బజారు, **పడమర :** నలబోయిన చోడమణి ఆస్తి, **ఉత్తరం :** కాట్రగడ్డ లక్ష్మీ కంతం ఆస్తి. **షెడ్యూల్-ఇ :** ప్రస్తుత ఎన్‌టిఆర్‌జిల్లా, కృష్ణాజిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రీ, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు యొక్క ఆర్ఎస్ నం.81/1, మూల్యాంకనం నం.1657, భవనం పార్టీషన్ డో.నం.11-92 తో పాటు సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఇప్పటికే ఉన్న మొత్తం ఆ సైట్ కొలిచే పరిధి 121 చ.గ.లు. (101.17 చ.మీ.లు.) **హద్దులు : తూర్పు:** జి-షెడ్యూల్ ఆస్తి, **దక్షిణం :** పంచాయతీ బజారు, **పడమర :** సి- షెడ్యూల్ ఆస్తి, **ఉత్తరం :** కాట్రగడ్డ లక్ష్మీకాంతం ఆస్తి.	11.11.2024 రూ. 38,03,868.48/- (ముప్పై ఎనిమిది లక్షల మూడు వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే)	27.01.2025

ప్రదేశం : కృష్ణ, ఆంధ్రప్రదేశ్
తేది : 27.01.2025
సం/- అధీకృత అధికారి,
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S. No. 4104 of 2021
BETWEEN :
ICICI Bank Limited ...Plaintiff
AND
Katuri Veeranjaneyulu ...Defendant
To,
Katuri Veeranjaneyulu S/o Katuri Venkateshwara Rao, Age: 39 years, Occ: Service, R/o. H. No. 40-1-11, MG Road, Padmaja Commercial Corporation, Venkateshwara Puram, Labbipet, Vijayawada- 520010.
Please take Notice that the above O.S. No. 4104 of 2021 is stand posted to 05.03.2025 at 10:30 AM for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.
Hyderabad
(BY THE ORDER OF THE COURT)
B. Praveen Kumar
Advocate

ఉత్సాహంగా.. ఉత్తేజంగా..

ఘనంగా ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ వైజాగ్ స్టూడెంట్స్ కల్చరల్ ఫెస్ట్

స్టూడెంట్ కల్చరల్ ఫెస్టివల్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు; మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ అంబేద్కర్ అసెంబ్లీ హాల్‌లో ఎస్ఎఫ్ఐ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన స్టూడెంట్ కల్చరల్ ఫెస్ట్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరుగనున్న ఈ సాంస్కృతిక సంబరానికి వేలాదిగా విద్యార్థులు తరలివచ్చారు. విద్యార్థుల ఆటపాటలతో వేదిక దద్దరిల్లింది. సంప్రదాయ జానపద నృత్యాలతో విద్యార్థినులు ఆకట్టుకున్నారు. సినిమా, ఫోక్ సాంగ్స్‌కు విద్యార్థులు వేసిన స్టెప్పులకు చప్పట్ల వర్షం కురిసింది. ఫెస్ట్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ హాజరై మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికితీస్తాయన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఒత్తిడిలో ఉన్న విద్యార్థులకు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని చెప్పారు. రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లె.నాయుడు మాట్లాడుతూ.. ఉద్యమాలతోపాటు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను ఎస్ఎఫ్ఐ ఎప్పటికప్పుడు తలపెడుతోందన్నారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు జి.అజయ్ మాట్లాడుతూ.. ఫెస్ట్‌కు విద్యార్థుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా, ఆంధ్ర యూనివర్సిటీ నాయకులు పాల్గొన్నారు.

Karur Vysya Bank Smart way to bank
ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్
తిరువూరు బ్రాంచ్
చిరునామా: డి.నెం.7-56, చిత్తలూరి వారి వీధి, నడిమి తిరువూరు, తిరువూరు-521235

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.06.02.2025 అనగా గురువారం సాయంత్రం 3.00 గం॥లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
షరతులు నిబంధనలు: 1) వేలంలో పాల్గొనదలచినవారు **రూ.10,000/-లు** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును., 9) ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణముల సంఖ్య	బంగారం బరువు గ్రా॥లో
4890952000014708	రావూరి నాగ దుర్గా రావు, 1-292, అడసర్లపాడు, కనకదుర్గ టెంపుల్, ఖమ్మం, తెలంగాణ-507164	01	15.7

తేది : 29.01.2025
ప్రదేశం : తిరువూరు
సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

14 ఏళ్ల తర్వాత కుటుంబం చెంతకు బంగ్లాదేశ్ యువకుడు

కృష్ణాజిల్లా నాగాయలంక పోలీసులు అప్పగింత

ప్రజాశక్తి - నాగాయలంక (కృష్ణా జిల్లా)

బంగ్లాదేశ్ చేరిన అనంతరం తమ్ముడితో ముస్లిం ఉద్దీన్

14 సంవత్సరాల క్రితం తప్పిపోయిన బంగ్లాదేశ్ జాతీయుడిని పోలీసులు అతని కుటుంబ సభ్యులతో తిరిగి కలిపారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా నాగాయలంక ఎస్ఐ కె రాజేష్‌ను జిల్లా ఎస్‌పి ఆర్ గంగాధర్‌రావు అభినందించారు. 2013లో నాగాయలంక మండలం నాచుగుంట గ్రామ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తి గురించి సమాచారం రావడంతో పోలీసులు విచారించగా అతడు బంగ్లాదేశ్ చెందిన ముస్లిం ఉద్దీన్ అని తేలింది. అతడి వద్ద ఎలాంటి పత్రాలూ లేకపోవడంతో అక్రమంగా దేశంలోకి చొరబడ్డాడని కోర్టు అతడికి రెండేళ్ల జైలు శిక్ష విధించింది. శిక్ష అనంతరం నాగాయలంక పోలీస్ స్టేషన్లోనే ఉంటూ తన కుటుంబ సభ్యుల కోసం ఎదురుచూస్తున్నారు. కూచిపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం సుబ్రహ్మణ్యం, నాగాయలంక పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె రాజేష్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అతని కుటుంబ సభ్యుల వివరాలను ఫేస్ బుక్కు వాట్సప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్లలో పోస్ట్ చేశారు. దీంతో అతడి బంధువు ఫొటోను గుర్తించి నాగాయలంక పోలీసులను సంప్రదించారు. ఎస్ఐ కె రాజేష్, అవనిగడ్డ డిఎస్‌పి టి విద్యశ్రీ, సిఐ ఐ యువ కుమార్ పర్యవేక్షణలో అతడిని వెస్ట్ బెంగాల్‌లోని హరిదాస్పూర్ చెక్ పోస్ట్ వద్ద భారత దేశ సరిహద్దు సైనిక దళం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సమక్షంలో బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ దళానికి అప్పగించారు. అక్కడి నుంచి అతను తన ఇంటికి సురక్షితంగా చేరుకొని తన తమ్ముడితో కలిసి ఫొటో దిగి నాగాయలంక పోలీసు వారికి పంపారు. ఈ సందర్భంగా వారు కృష్ణా జిల్లా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం: డిజిపి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నట్లు, ఇందులో భాగంగా లక్ష సిసి కెమెరాలు అమరుస్తున్నట్టు రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. నరసరావుపేటలో బుధవారం ఆయన పర్యటించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మొక్కలు నాటారు. అనంతరం డిజిటల్ బారికెడింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరం చేస్తే దొరికిపోతామన్న భావనను నేరస్తులలో కల్పించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ఇందుకోసం సిసి కెమెరాలు, డ్రోన్ల వినియోగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. నేరాలు చేయాలనే ఉద్దేశం నేరస్తులకు రాకూడదనేది ప్రథమ లక్ష్యమని, అందుకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామన్నారు. అవాంఛనీయ ఘటనలు జరగడానికి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి అత్యాధునిక పరిజ్ఞానంతో టూ వే కమ్యూనికేషన్ విధానంతో కెమెరాలను అమర్చడం జరుగుతుందన్నారు. సిసి కెమెరాలన్నింటిని రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోలు రూంకు అనుసంధానం చేయనున్నామని తెలిపారు. గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎస్‌పి కంచి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జీరో సర్వీస్ ఆధారంగా బదిలీలు

టిఎన్‌యుఎస్ విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ బదిలీల కోసం తీసుకొస్తున్న చట్టంలో జీఓ సర్వీస్ ఉన్నా.. బదిలీలకు అర్హత ఇవ్వాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టిఎన్‌యుఎస్) కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌ను ఆ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, శ్రీరామశెట్టి వెంకటేశ్వర్లు బుధవారం సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. జీరో సర్వీస్ అర్హత వల్ల ఎవరికీ ఇబ్బంది ఉండదని తెలిపారు. విద్యా వ్యవస్థను గందరగోళంలోకి నెట్టిన జిఓ 117ను రద్దు చేయడం వల్ల ఉపాధ్యాయులకు ఇచ్చిన మాటను మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారన్నారు. ప్రతి పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని చెప్పారు.

ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉగాది నుంచి ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టబోతున్నామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ పథకం అమలవుతున్న ఢిల్లీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు పరుస్తామని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం ముగిశాక తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇస్తామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం మొదటిలోనే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని వెల్లడించారు. అలాగే ప్రతి నియోజకవర్గంలోనూ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించబోతున్నామని చెప్పారు.

అప్పుల్లోనూ జగన్ చేతివాటం : మంత్రి గొట్టిపాటి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాభివృద్ధి పేరుతో చేసిన అప్పుల్లోనూ కమీషన్లతో చేతివాటం చూపారని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. వైసిపి దుర్మార్గపు పాలన కారణంగా రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని దుస్థితి దాపురించిందని ఆరోపించారు. ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు, సీడాప్ ఛైర్మన్ దీపక్‌తో కలిసి టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు.

స్మిత్, ఖవాజా సెంచరీలు

ఆస్ట్రేలియా 338/2

గాలే: శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. ఉస్మాన్ ఖవాజా (147), స్టీవ్ స్మిత్ (104) శతకాలతో విరుచుకుపడ్డారు. ట్రావిస్ హెడ్ (57) అర్ధ శతకం రాణించాడు. దీంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా జట్టు 2 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్‌కు టెస్టుల్లో ఇది 35వ శతకం. ఈ క్రమంలోనే భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్(34 సెంచరీలు)ను స్మిత్ అధిగమించాడు. అంతేకాదు ఈ ఇన్నింగ్స్‌తో స్మిత్ టెస్టుల్లో 10,000 పరుగుల క్లబ్‌లో చేరాడు. ఆడిన తొలి బంతికే సింగిల్ తీసి 10,000 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. ఆసీస్ తరఫున ఈ ఘనత సాధించిన నాలుగో బ్యాటర్‌గా స్టీవ్ స్మిత్ నిలిచాడు. అతని కంటే ముందు రికీ పాంటింగ్ (13,378), అలెన్ బోర్డర్ (11,174), స్టీవ్ వా (10,927) ఈ ఫీట్ సాధించారు. 205 ఇన్నింగ్స్‌ల్లో 10 వేల పరుగుల మార్క్‌ను అందుకున్న స్మిత్.. బ్రియాన్ లారా (195), సచిన్ టెండూల్కర్(195), పాంటింగ్(196) తర్వాత అత్యంత వేగంగా (ఇన్నింగ్స్‌ల పరంగా) ఈ మైలురాయి అందుకున్న ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో స్మిత్ (35 సెంచరీలు) ఏడో స్థానంలో ఉన్నాడు. సచిన్ టెండూల్కర్ (51), జాక్వెస్ కలిస్ (45), రికీ పాంటింగ్ (41), కుమార సంగక్కర (38), జో రూట్ (36) స్మిత్ కంటే ముందున్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించిన స్టీల్ సెక్రటరీ

ప్రజాశక్తి -ఉక్కునగరం (విశాఖపట్నం)

కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం బుధవారం విశాఖకు వచ్చారు. కేంద్ర స్టీల్, మైనింగ్ మంత్రి హెచ్‌డి కుమారస్వామి, స్టీల్ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ గురువారం స్టీల్‌ప్లాంట్ పర్యటన నేపథ్యంలో ఆయన నేరుగా విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ కార్పొరేట్ సంస్థ అయిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్‌కు వెళ్లారు. ఆర్ఐఎన్ఎల్ ఇన్‌ఛార్జ్ సిఎమ్‌డి అజిత్ కుమార్ సక్సేనాతో సహా ప్లాంట్ ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. స్టీల్‌ప్లాంట్‌లో వివిధ విభాగాలను సందర్శించారు. ట్రేడ్ యూనియన్ నాయకులు, స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రతినిధులను సందీప్ పౌండ్రిక్ కలవడం లేదని స్టీల్‌ప్లాంట్ వర్గాలు తెలిపాయి. మంత్రుల రాక నేపథ్యంలో విశాఖ ఉక్కు కర్మాగారం భవిష్యత్తుకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవచ్చని కార్మికులు ఆశాభావంతో ఉన్నారు.

మంగళగిరిలో మెగా హ్యాండ్‌లూమ్ పార్కు: మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చేనేత కార్మికులకు ఏడాది పొడవునా పని కల్పించే లక్ష్యంతో మంగళగిరిలో మెగా హ్యాండ్‌లూమ్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. మంగళగిరిలోని సంబంధిత స్థలాన్ని ఆ శాఖ కమిషనర్ రేఖారాణితో కలిసి ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో నేతన్నలు ఉత్పత్తి చేసిన వస్త్రాలు విక్రయించేందుకు మార్కెట్ సదుపాయం లేకపోవడంతో అప్పులపాలయ్యారని చెప్పారు. టిడిపి హయాంలో నూలు కొనుగోలుకు రాయితీలు, ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. నాటి ప్రయోజనాలతోపాటు మరికొన్ని కొత్త పథకాలను నేతన్నలకు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గడిచిన ఏడు నెలల్లో పలు నగరాల్లో చేనేత బజార్లు ఏర్పాటు చేసి వస్త్రాల విక్రయాలు పెరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు.

రాజస్థాన్‌తో ఆంధ్ర ఢీ

విశాఖపట్నం: రంజీట్రోఫీ లీగ్ మ్యాచ్‌లు గురువారం నుంచి జరగనున్నాయి. విశాఖలోని గోకరాజు గంగరాజు ఎసిఎ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగే లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు రాజస్థాన్‌తో తలపడనుంది. ఎలైట్ గ్రూప్-బిలో ఉన్న ఆంధ్ర జట్టు పటిష్ట రాజస్థాన్‌తో తలపడనుంది. ఇప్పటివరకు జరిగిన 6మ్యాచుల్లో ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించకపోగా.. 3మ్యాచుల్లో ఓటమిపాలైంది. దీంతో 7 పాయింట్లతో 8జట్లున్న ఈ గ్రూప్‌లో 7వ స్థానంలో కొనసాగుతోంది. ఇదే గ్రూప్‌లో హైదరాబాద్ జట్టు మరో మ్యాచ్‌లో విదర్భతో తలపడనుంది. ఈ మ్యాచ్ మహారాష్ట్రలోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరగనుంది. ఈ గ్రూప్‌లో హైదరాబాద్ జట్టు 16పాయింట్లతో 4వ స్థానంలో కొనసాగుతోంది.

విరాట్ రెడీ...

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దాదాపు 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ రంజీ మ్యాచ్ ఆడబోతున్నాడు. ఈ నెల 30న రైల్వేస్‌తో ప్రారంభం కానున్న రంజీ మ్యాచ్‌లో.. కోహ్లీ ఢిల్లీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ నేపథ్యంలో రైల్వేస్‌తో రంజీ మ్యాచ్ కోసం వేగంగా సన్నద్ధమవుతున్నాడు. మంగళవారమే అరుణ్ జైట్లీ స్టేడియంలో నెట్ ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. బుధవారం కూడా ఉదయాన్నే స్టేడియానికి చేరుకుని ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో ప్రాక్టీస్ చేస్తూ ఉత్సాహంగా కనిపించాడు. కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడేందుకు సిద్ధం కావడంతో ఢిల్లీ టీమ్ మేనేజ్‌మెంట్ అతనికి కెప్టెన్సీ ఆఫర్ చేసినా తిరస్కరించాడు. కాగా రంజీ ట్రోఫీ గ్రూప్-డిలో ఢిల్లీ.. ఒక గెలుపు, రెండు ఓటములు, మూడు డ్రాలతో ఐదో స్థానంలో ఉంది.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అక్షయ పాత్ర మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్న ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి.. మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల పారిశుధ్యం డైరెక్టర్‌కు వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు. తాడేపల్లి, మంగళగిరి, తుళ్లూరు, తెనాలి మండలాల్లో అక్షయపాత్ర సంస్థ మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తుందని, ఇక్కడ పనిచేస్తున్న కార్మికులకు అక్టోబరు, నవంబరు, డిసెంబరు వేతనాలు పెండింగ్‌లోనే ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం అక్షయపాత్ర సంస్థ బ్యాంక్ ఖాతాకు కార్మికుల వేతనాలు జమ చేసినప్పటికీ, కార్మికులకు చెల్లించడంలో నెలల తరబడి జాప్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అంశాన్ని అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడంలో విఫలమయ్యారని చెప్పారు. పథకం అమలు బాధ్యతల నుంచి అక్షయపాత్ర సంస్థను తప్పించి కార్మికులతోనే కొనసాగించాలని, ప్రతినెలా కార్మికుల బ్యాంక్ ఖాతాల్లో 5వ తేదీలోపు వేతనాలు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రౌండ్ ఫ్లోర్, ఏలూరు రోడ్డు, గుడివాడ-521301.
ఈ-మెయిల్: ubin0555347@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి (55340).
అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము డిమాండ్ నోటీసు **తేది: 05-04-2021** ప్రకారం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 81,05,430.96 పై** (అక్షరాలా ఎనభై ఒక్క లక్షల ఐదు వేల నాలుగు వందల ముప్పై రూపాయల తొంభై ఆరు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి (55340), వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది.14-02-2025** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఇ వేలం తేది మరియు సమయం : 14-02-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి పుప్పాల గీత, భర్త: నండూరి వీర వెంకట ప్రసాద్, డి.నెం. 16-202, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి-521301. **2. శ్రీ నండూరి వీర వెంకట ప్రసాద్,** తండ్రి: స్వాములు, డి.నెం.16-202, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి-521301.

స్థిరాస్తి వివరములు
ఏపి-534115, ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, ఇపూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.132/3లో 968 చ.గ.ల ఖాళీ స్థలం శ్రీ నండూరి వీర వెంకట ప్రసాద్ గారికి చెందిన ఆస్తికి హద్దులు: **తూర్పు:** పంట బోదే, **దక్షిణం:** కెతీనీడి సునీత గారి భూమి, పడమర: కెతీనీడి సునీత గారి భూమి, **ఉత్తరం:** పుప్పాల గీత గారి భూమి.

రిజర్వు ధర (రూ.) : రూ. 59,20,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 5,92,000/- లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: https: //www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ మొబైల్ నెం. 8897008810, మెయిల్ ఐడి: ubin0555347@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

తేది: 23-01-2025
ప్రదేశము: గుడివాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రౌండ్ ఫ్లోర్, ఏలూరు రోడ్డు, గుడివాడ-521301.
ఈ-మెయిల్: ubin0555347@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి (55340).
అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము డిమాండ్ నోటీసు **తేది: 02-02-2023** ప్రకారం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 10,72,778.39 పై** (అక్షరాలా పది లక్షల డెబ్భై రెండు వేల ఏడు వందల డెబ్భై ఎనిమిది రూపాయల ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి (55340), వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది.14-02-2025** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఇ వేలం తేది మరియు సమయం : 14-02-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు (లేట్) గారి చట్టరీత్యా వారసులు శ్రీమతి గోపు అరుణ కుమారి, భర్త: శ్రీ జి.వెంకట శేష రవీంద్ర బాబు, కేరాఫ్: శ్రీ నివాస్ ప్రసాద్ బల్లా, డి.నెం.1-3-25-5/7ఎ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఏపి-520012. **2. కుమారి గోపు పవిత్ర యొక్క సహజ సంరక్షకులు శ్రీమతి గోపు అరుణ కుమారి,** శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు (లేట్) గారి చట్టరీత్యా వారసులు కేరాఫ్: శ్రీ నివాస్ ప్రసాద్ బల్లా, డి.నెం.1-3-25-5/7ఎ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఏపి-520012. **3. కుమారి గోపు వైష్ణవి యొక్క సహజ సంరక్షకులు శ్రీమతి గోపు అరుణ కుమారి,** శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు (లేట్) గారి చట్టరీత్యా వారసులు కేరాఫ్: శ్రీ నివాస్ ప్రసాద్ బల్లా, డి.నెం.1-3-25-5/ 7ఎ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఏపి-520012. **హామీదారు: 4. శ్రీ సూర్దేవు కృష్ణ కిషోర్,** తండ్రి: ఎస్.అనంత సుబ్బ రంగయ్య, డి.నెం.12/116-3, జోగన్నవీధి, వార్డు 12-14, గుడివాడ (మండలం), కృష్ణాజిల్లా, ఏపి-521301.

స్థిరాస్తి వివరములు
గుడివాడ మున్సిపాలిటీ, సత్యనారాయణపురం, ఆర్.ఎస్.నెం.134/2, అసెస్‌మెంట్ నెం. 1526720261 (పాత), కొత్త అసెస్‌మెంట్ నెం. 10680161513, డి.నెం.16/141-1, 16/142, చంటి అపార్ట్‌మెంట్స్ 783.1/2 చ.గ.ల స్థలంలో 1/28 వ వాటా = 28.33 చ.గ.లు, 754 చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 161 చ.అ.ల పార్కింగ్ ఏరియాతో గల ఫేజ్-1 మొదటి అంతస్తులో గల ఫ్లాట్ నెం.ఎస్. ఆస్తికు హద్దులు **తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** ఫ్లాట్ నెం. ఎస్.2, **పడమర:** నాదెళ్ల పద్మ గారి ఫ్లాట్ నెం.ఎస్.3 & కామన్ కారిడార్, **ఉత్తరం:** శూన్యాకాశము.

రిజర్వు ధర (రూ.) : రూ. 10,60,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 1,06,000/- లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: https: //www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ మొబైల్ నెం. 8897008810, మెయిల్ ఐడి: ubin0555347@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

తేది: 23-01-2025
ప్రదేశము: గుడివాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
గుంటూరు బ్రాంచ్, విజయవాడ జోన్
5-25-21, మెయిన్ రోడ్, కొత్తపేట్, గుంటూరు-522001

డిమాండ్ నోటీసు
SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/హామీదారులు బ్యాంకు నుండి వారు పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణ ఖాతా నాన్ పర్ఫార్మింగ్ అసెట్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారి చిరవగా తెలిసిన చిరునామాకు నోటీసు పంపబడినది, కాని చేరకుండానే మరియు అందకుండానే తిరిగివచ్చినది, కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా సమాచారాన్ని తెలియజేస్తున్నాము.

రుణగ్రహీతల పేరు: శ్రీ చింతాబత్తిని నవీన్ కుమార్, తండ్రి రాజారావు, ఫ్లాట్ నెం:502, నాల్గవ అంతస్తు, చిన్నిమణికంఠ టవర్స్ అపార్ట్‌మెంట్, సాయి బాబా కాలనీ, పొన్నూరు రోడ్, గుంటూరు, ఆం.ప్ర-522001. **శ్రీ చింతాబత్తిని నవీన్ కుమార్ మరణించినప్పటి నుండి, అతని చట్టపరమైన వారసుల ద్వారా : 1) శ్రీమతి చింతబతిని మార్తమ్మ** (తల్లి) భర్త రాజారావు, ఫ్లాట్ నెం: 502, నాల్గవ అంతస్తు, చిన్నిమణికంఠ టవర్స్ అపార్ట్‌మెంట్, సాయిబాబా కాలనీ, పొన్నూరు రోడ్, గుంటూరు, ఆం.ప్ర-522001.
2) **శ్రీమతి దాసరి హేమలత** (భార్య), తండ్రి డి.సత్యానందం, బండారుపల్లి పోస్ట్, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
డిమాండ్ నోటీసు తేది.22.01.2025, ఎన్‌పిఏ తేదీ:28.10.2024.
బాకీపడిన మొత్తం: రూ.18,31,073.21 + 30-09-2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తికి సంబంధించిన వివరణ
గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, గుంటూరు నగరం, పొన్నూరు రోడ్, సాయిబాబా కాలనీ, డివిజన్ నెం: 1175 లోని 810.56చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న ఈ అపార్ట్‌మెంట్ స్థలంలో "చిన్నిమణికాంత టవర్స్" పేరుతో డోర్ నెం: 19-16-40 తోకూడిన ఆస్తి మొత్తం భాగం. కింది **సరిహద్దులు: అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** తూర్పు: 33 అ.ల వెడల్పు రోడ్డు-99.0 అ.లు, దక్షిణం : బట్ట కోటేశ్వరమ్మ మిగిలిన స్థలం-73.00 అ.లు, పడమర: బట్ట శివ రామ కృష్ణ శ్రీను ప్రసాద్ ఆస్తి -97.06 అ.లు, ఉత్తరం: వక్ఫ్ బోర్డు ఆస్తి- 75.6 అ.లు. పైన పేర్కొన్న సరిహద్దులలోపు 810.56 చ.గ.లు లేదా 677.75 చదరపు మీటర్ల విస్తీర్ణంలోపి 40.52 చదరపు గజాలు లేదా 33.87 చదరపు మీటర్ల స్థలంలో విభజించబడని మరియు పేర్కొనబడని వాటాతో పాటు **"చిన్ని మణికంఠ టవర్స్"** అనే పేరు మరియు శైలిలో నిర్మించిన అపార్ట్‌మెంట్, "దీనిలో నాల్గవ అంతస్తులోని ఫ్లాట నెం.502 మొత్తం. **ఫ్లాట్ యొక్క సరిహద్దులు:** తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఒపెన్ టు స్కై.
పైన పేర్కొన్న సరిహద్దులలోసే 1050 చ.అ.ల ఏరియాలో, దీనిలో 850 చ.గ.ల ప్లింత్ ఏరియా, 100 చ.అ.ల నామ్మడి కారిడార్, నాల్గవ అంతస్తులో 100 చదరపు అడుగుల పార్కింగ్, ఇతర సాధారణ సౌకర్యాలతో, ఫ్లాట్ నెం: 502, పూర్తిగా పూర్తయిన తూర్పు ముఖంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్‌లో ఆర్‌సిసి ఫ్రేమ్డ్ స్ట్రక్చర్, ఇటుక తాపీపని ప్యానెల్ గోడలు మరియు టేకు గోడలు మరియు టేకు చెక్క డోర్లు ఉన్నాయి. ఆల్టెక్ వాల్ కేర్ పుట్టీతో విండోస్ మరియు ఫినిషింగ్‌లు మరియు ఎమల్షన్ మొదలైన వాటితో పెయింట్ చేయబడ్డాయి.

ఒకవేళ పైన పేర్కొన్న వ్యక్తులైన మీరు, ఈ నోటీసు తేది నుండి 60 రోజుల్లోపు SARFAESI చట్టం యొక్క విభాగము 13(2) క్రింద ఈ నోటీసులోని నియమాలలో పై పేర్కొన్నట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులతో మీరు పై పేర్కొన్న బాకీ మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన విషయంలో, SARFAESI చట్టం మరియు సదరు చట్టంలోని ఇతర వర్తించు నియమాల క్రింద వివరించిన ఏవేని లేదా అన్ని హక్కుల ద్వారా బ్యాంకు తదుపరి చర్యలు తీసుకొనును. చట్టపరమైన ఏదేని నియమాల క్రింద అవసరమైనట్లుగా సదరు ఇతర చర్యలు లేదా చట్టబద్ధమైన చర్యలను ప్రారంభించుటకు ముందు బ్యాంకు వారి హక్కుకు పక్షపాతం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడినది.

తేది: 30-01-2025,
ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము, మచిలీపట్నం.

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించుచుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారు నగలు **ది.07-02-2025, శుక్రవారం, మధ్యాహ్నం 03.00 గం॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.07-02-2025 మధ్యాహ్నం 02.00 గం॥లలోపు తమ గుర్తింపు కార్డును చూపి రూ.10,000/-** లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడ బకాయి రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చులు కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ. సం	లోన్ ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
బంటుమిల్లి బ్రాంచి (00361). ఫోన్.నెం. 9290547649			
1.	003616540002620	ఆరేపల్లి నాగరాజు తండ్రి: లక్ష్మణరావు, డి.నెం. 1-64/1, బంటుమిల్లి, ఏపి-521324. ఫోన్: 7995687782.	17.00
2.	003616540002598	ఆరేపల్లి నాగరాజు తండ్రి: లక్ష్మణరావు, డి.నెం. 1-64/1, బంటుమిల్లి, ఏపి-521324. ఫోన్: 7995687782.	21.00
చల్లపల్లి బ్రాంచి (00741). ఫోన్.నెం. 9563388889			
1.	007416630000234	జంపన వీరబాబు 5-102, తండ్రి: వెంకటేశ్వరరావు, రాముడుపాల్, చల్లపల్లి-521126. ఫోన్: 9505546526.	15.90
కానూరు బ్రాంచి (14621). ఫోన్.నెం. 8867673939			
1.	146216540002751	అడుసుమిల్లి వీరాంజనేయులు తండ్రి: వెంకటప్పయ్య, హెచ్.నెం. 6-28, మతుకు మల్లి, శావల్యాపురం-522646.	22.00
పోరంకి విజయవాడ బ్రాంచి (33000). ఫోన్.నెం. 9491370200			
1.	330006540223884	అంజనివేలి రతీష్ కుమార్ తండ్రి: శశిధరన్, సమీప డి.నెం. 29-27-40-1, ప్రభు నిలయం, సూర్యనారాయణ వీధి, బకింగంపేట, విజయవాడ-520002.	9.7
రమణక్కపేట బ్రాంచి (22981). ఫోన్.నెం. 9959656994			
1.	229816540001089	బర్మ శివ బ్రహ్మం తండ్రి: సాంబయ్య, 4-41, మెయిన్ రోడ్డు, అక్కిరెడ్డిగూడెం, ముసునూరు, రమణక్కపేట-521213.	21.00

తేది.29-01-2025,
స్థలం: మచిలీపట్నం.
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,రీజనల్ ఆఫీస్, మచిలీపట్నం

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
మాచవరం బ్రాంచి :
ఏలూరు రోడ్డు, ఎస్.ఆర్.ఆర్. కాలేజీ దగ్గర, మాచవరం, విజయవాడ, ఎపి-520004.

ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాచవరం బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాల్లను వినియోగిసూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండిరావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్ట్యువల్‌రేటు ప్రకారం తదుపరి వడ్డీమరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాచవరం బ్రాంచి (03711), వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 14-02-2025న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది :** ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఇ-వేలం తేది & సమయం : 14-02-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

1) ఋణగ్రహీతలు / కో-అబ్లిగెంట్స్ / హామీదారులు : 1) శ్రీ షేక్ సుభానీ (ఋణగ్రహీత) తండ్రి : షేక్ హుస్సేన్, డోర్ నెం. 42-2/1-181, ఫ్లాట్ నెం. 104, దేవి టవర్స్, రామకృష్ణపురం రోడ్డు, దేవి నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి. **2) శ్రీ షేక్ ప్రవీణ్,** (కో అప్లికెంట్) డోర్ నెం. 42-2/1-181, ఫ్లాట్ నెం. 104, దేవి టవర్స్, రామకృష్ణపురం రోడ్డు, దేవి నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి.
బకాయి మొత్తం : ది. 28-07-2023 నాటికి బకాయి రూ. 40,19,175.63/- (అక్షరాలా నలభై లక్షల పందొమ్మిది వేల నూట డెబ్భై ఐదు రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. 1871/2018, తేది : 27-03-2018 : **01 :** టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా తనఖా సృష్టికి భద్రంగా అందించబడిన స్థిరాస్తి యొక్క పూర్తి వివరాలు : ఎ) ఆర్.ఎస్.నెం. 85/4, ప్లాన్ నెం. 1/97, ప్లాట్ నెం. 7 మరియు 8. బి) డోర్ నెం. 6-61/1/3, ప్రసాదంపాడు. సి) **విస్తీర్ణం :** విజయవాడ , ప్రసాదంపాడు గ్రామం, కానూరు రోడ్డు, ఆదర్శ మండల ప్రాథమిక పాఠశాల రోడ్డు, ఏషియన్ పెయింట్స్ గోడౌన్ ఎదురు రోడ్డు, ఆర్.ఎస్.నెం. 85/4, ప్లాన్ నెం. 1/97, డోర్ నెం. 6-61/1/3, ప్లాట్ నెం. 7 & 8 వద్ద మొత్తం 507.24 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన లక్ష్మి శ్రీదేవి రెసిడెన్సీ నందు అవిభక్త వాటా 30.00 చ॥గ॥ల స్థలంతో పాటు ప్లింత్ ఏరియా 900 చ॥అ॥లు, కామన్ ఏరియా 125.0 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 100.0 చ॥అ॥తో 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401కి చెందిన నివాస ఫ్లాట్. **డి) షెడ్యూల్ -ఎ :** కృష్ణా జిల్లా, ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ / గ్రామం, విజయవాడ రూరల్ మండలం, గుణదల ఎస్.ఆర్.ఓ. పరిధి : **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 5 & 6కి చెందిన ఆస్తి - 69.6 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 9 కి చెందిన ఆస్తి - 65.0 అ॥, **పడమర :** 33 అ॥ వెడల్పు రోడ్డు - 69.6 అ॥, **ఉత్తరం :** బోయపాటి అరుణ్‌కుమార్ గారి ఆస్తి - 66.0 అ॥,
షెడ్యూల్ -బి : పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి నందు నిర్మించిన లక్ష్మీ శ్రీదేవి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ నందు ప్లింత్ ఏరియా 900 చ॥అ॥లు, 97.5 చ॥అ॥ల కామన్ ఏరియా తో 3వ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 401 మరియు దానికి చెందిన అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. **ఫ్లాట్ కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, మెట్లు, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ. 18,67,000/- ధరావత్తు : రూ. 1,86,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు **అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ శ్రీమతి శ్రీమతి వి.భాగ్యశ్రీ గారి మొబైల్ నెం. 8341981631, బ్రాంచి Mail ID:ubin0803715@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

తేది : 29-01-2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నివాసం ఆధారంగా వైద్య సీట్లు సరికాదు

- పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులకు రాష్ట్ర కోటాలో నివాస ఆధారిత సీట్ల కేటాయింపును సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ని ఉల్లంఘించడమేనని తీర్పునిచ్చింది. భారతదేశ పౌరులుగా, నివాసితులుగా ఎక్కడైనా నివాసాన్ని ఎంచుకునే హక్కు మనకి ఉందని, అదేవిధంగా దేశంలోని విద్యాసంస్థల్లో ఎక్కడైనా అడ్మిషన్‌ను ఎంచుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందని జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ సుధాన్షు ధౌలియా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. "మనమంతా భారత దేశ నివాసులం. ఏ ప్రాంతం, ఏరాష్ట్రం అన్న ప్రశ్న తలెత్తకూడదు. భారతదేశంలో ఎక్కడైనా నివాసాన్ని ఎంచుకునే హక్కు ఉంది. దేశంలో ఎక్కడైనా వ్యాపారం, వృత్తిని నిర్వహించే హక్కు మనకు ఉంది" అని కోర్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాలను ఎంచుకునే హక్కుని కూడా రాజ్యాంగం కల్పించిందని తెలిపింది. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో మాత్రమే నిర్దిష్ట రాష్ట్రంలో నివసించే వారికి రిజర్వేషన్ల గురించి ఆలోచించవచ్చని కోర్టు అంగీకరించింది. ప్రత్యేక విభాగంలో శిక్షణ పొందిన వైద్యుల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుంటే నివాస ప్రాతిపదికన ఉన్నత స్థాయిలలో రిజర్వేషన్లు ఆర్టికల్ 14ని ఉల్లంఘించవచ్చని కోర్టు అభిప్రాయపడింది. తాజా తీర్పు ఇప్పటికే మంజూరు చేసిన నివాస ఆధారిత రిజర్వేషన్లపై ప్రభావం చూపదని, అటువంటి కేటాయింపుల ఆధారంగా పిజి పూర్తి చేసిన విద్యార్థులు కూడా ప్రభావితం కారని కోర్టు పేర్కొంది. పిజి మెడికల్ కోర్సులకు నివాస ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని గతంలో పంజాబ్-హర్యానా కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ తీర్పును పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఇద్దరు సభ్యుల ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ముగ్గురు సభ్యుల ధర్మాసనానికి సిఫారసు చేయడంతో... తాజాగా హృషికేశ్‌రాయ్ ధర్మాసనం విచారణ జరిపింది.

కేజ్రీవాల్‌పై హర్యానా ప్రభుత్వం కేసు

చండీగఢ్ : ఢిల్లీకి పంపిణీ చేసే నీళ్లలో విషం కలుపుతున్నారనే వ్యాఖ్యలపై ఆప్ నాయకులు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై హర్యానా ప్రభుత్వం బుధవారం కేసు నమోదు చేసింది. ఈ విషయాన్ని హర్యానా రెవిన్యూ, విపత్తుల నిర్వహణ శాఖా మంత్రి విపుల్ గోయెల్ తెలిపారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలను హర్యానా ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, విపత్తు నిర్వహణ చట్టం ప్రకారం కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా సోనిపట్ కోర్టులో కేసు ఫైల్ చేసినట్లు వెల్లడించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలు అసంబద్ధమైనవి, తప్పుదోవ పట్టించేవని అని విపుల్ గోయెల్ ఆరోపించారు. ఇటువంటి నిరాధారమైన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ కఠినంగా వ్యవహరించాలని కోరారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలు అటు ఢిల్లీ, ఇటు హర్యానా ప్రజల్లోనూ భయాన్ని వ్యాప్తి చేస్తున్నాయని చెప్పారు.

'సింహాచలం'భూముల సమస్యకు త్వరలో పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు జీఓ నెంబరు 338,296ల కింద విశాఖలో 70వేల మంది క్రమబద్ధీకరణకు కింద దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ జీఓల ప్రకారం రెండేళ్ల కాల వ్యవధిలో ఆ భూములపై లబ్ధిదారులకు అన్ని హక్కులు సంప్రాప్తమయ్యే విధంగా కన్వేయన్స్ డీడ్ కూడా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు సాగు చేసుకునే భూములు, ఖాళీ స్థలాలకు సంబంధించి కోర్టులో పలు కేసులు ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరించేందుకు దశల వారీగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గాజువాక ఇనాం భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి తమ ప్రభుత్వం 2018లో జీఓ నెంబరు 310ను జారీ చేసిందని, ఆ జీఓ ప్రకారం దాదాపు 7వేల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆ ప్రక్రియ అసంపూర్తిగా ఉండటంతో ఆ జీఓను కూడా సవరించి నూతన మార్గదర్శకాలతో మళ్లీ జీఓను జారీ చేయనున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. మీడియా సమావేశంలో విశాఖ ఎంపి ఎం.భరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్టణం ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ, పిజివి ఆర్ నాయుడు(గణబాబు), విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ, ఎపి అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు.

1/70 చట్టంపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

స్టోరేజీ హైడల్ ప్రాజెక్టుల పేరుతో ఇప్పటికే వేలాది ఎకరాలను ఈ ప్రాంతంలో ఆదానీ పరం చేస్తున్నారని, ఆదివాసీలు దీన్ని ప్రతిఘటిస్తున్నారని, ఇప్పటికే గిరిజన సలహామండలి, పెసా చట్టం, జిఓ నెంబరు మూడు వగైరా రక్షణలన్నీ ఒక్కొక్కటీ ఎగిరిపోతున్నాయని పేర్కొన్నారు. గిరిజన యువతలో అసంతృప్తి పెరుగుతోందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటినేటినీ పట్టించుకోకుండా కార్పొరేట్ సేవలో మునిగిపోతున్నాయని విమర్శించారు. ఇప్పటికే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన ప్రాంతాలు 1/70ని సవరిస్తే మరింత వెనుకబడిపోతాయని, తక్షణం ఇలాంటి ఆలోచనలు విరమించుకోవాలని, 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

రూ.34,300 కోట్లతో 'జాతీయ కీలక ఖనిజాల మిషన్'

- కేంద్ర మంత్రివర్గం ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రూ.34,300 కోట్లతో 'జాతీయ కీలక ఖనిజాల మిషన్'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశమైంది. రూ.16,300 కోట్ల వ్యయంతో జాతీయ కీలక ఖనిజాల మిషన్ (ఎన్‌సిఎంఎం)ను ప్రారంభించడానికి ఆమోదం తెలిపింది. ప్రభుత్వ రంగం.. మరే ఇతర సంస్థల ద్వారా రూ.18 వేలకోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది. కీలక ఖనిజాల రంగంలో సవాళ్ల పరిష్కారం కోసం రెండేళ్లుగా వివిధ కార్యక్రమాలు చేపట్టింది. ఇథనాల్ సరఫరా సంవత్సరం (ఇఎస్‌వై) 2024-25కు గానూ ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు (ఒఎంసి)కు ఇథనాల్ కొనుగోలు ధరను సవరించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇథనాల్ సరఫరా 2024 నవంబరు 1న ప్రారంభమై 2025 అక్టోబరు 31తో ముగియనుంది. 2024-25 ఏడాదికి (2024 నవంబరు 1 నుంచి 2025 అక్టోబరు 31 మధ్య కాలానికి) ఒక్కో లీటరు రూ.56.58 నుంచి రూ.57.97గా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు జెపిసి ఏకపక్ష ఆమోదం

రాజ్యాంగ విరుద్ధం : ప్రతిపక్ష ఎంపిలు

- రేపు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదిక

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ సవరణ బిల్లును పరిశీలిస్తున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ముసాయిదా నివేదికను ఏకపక్షంగా ఆమోదించింది. బుధవారం పార్లమెంట్‌లో జెపిసి సమావేశం జరిగింది. జెపిసి తన 655 పేజీల నివేదిక, వక్ఫ్ సవరణ బిల్లుకు అనుకూలంగా 15 మంది ఓట్లు వేయగా, వ్యతిరేకంగా 11 మంది ఓట్లు వేశారు. కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, శివసేన, ఎంఐఎంతో సహా ప్యానె ల్‌లోని ప్రతిపక్ష ఎంపిలు తమ అసమ్మతి నోట్లను సమర్పించారు. ఈ ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్ష ఎంపిలు తీవ్ర విమర్శలు చేశారు.

పార్లమెంట్‌లో వ్యతిరేకిస్తాం.. సుప్రీంకోర్టుకు వెళ్తాం : ప్రతిపక్షాలు

ఈ బిల్లును పార్లమెంట్‌లో వ్యతిరేకిస్తామని, సుప్రీం కోర్టుకు కూడా వెళ్తామని ప్రతిపక్ష సభ్యులు తెలిపారు. ప్రతిపాదిత మార్పులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం "ముస్లిముల మత విశ్వాసాన్ని దెబ్బతీశాయి" అని పేర్కొన్నారు. ముస్లింల మతపరమైన విషయాల్లో ప్రభుత్వ జోక్యాన్ని అనుమతించడం వక్ఫ్ బోర్డును నాశనం చేస్తుందని తెలిపారు.

తుది నివేదికను సమీక్షించేందుకు తమకు తక్కువ సమయం కేటాయించారని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. ఆమోద ప్రక్రియపైనా అభ్యంతరాలు తెలియజేశారు. ఈ ప్రక్రియ "ప్రజాస్వామ్య విరుద్ధం" అని పేర్కొన్న శివసేన (యుబిటి) ఎంపి అరవింద్ సావంత్ విమర్శించారు. టిఎంసి ఎంపిలు కల్యాణ్ బెనర్జీ, నడిముల్ హక్, డిఎంకె ఎంపి ఎ.రాజా, ఆప్ నేత సంజయ్ సింగ్, శివసేన (యుబిటి) ఎంపి అరవింద్ సావంత్ అధికారికంగా తమ అసమ్మతిని సమర్పించారు. జెపిసి తన నివేదికను, ప్రతిపాదిత చట్టం సవరణలను మెజారిటీ ఓటుతో ఆమోదించిందని ప్యానెల్ ఛైర్‌పర్సన్ జగదాంబికా పాల్ తెలిపారు. సవరించిన బిల్లును గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అందజేస్తామని చెప్పారు.

బంగ్లాదేశ్ రైల్వే సిబ్బంది సమ్మె విరమణ

ఢాకా : అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బంగ్లాదేశ్ రైల్వే సిబ్బంది మంగళవారం చేపట్టిన నిరవధిక సమ్మెను బుధవారం విరమించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించడంతో సమ్మె విరమించినట్లు రైల్వే యూనియన్ నేత ముజిబుర్ రహమాన్ విలేకర్లకు తెలిపారు. దీంతో రైళ్ల రాకపోకలను పునరుద్ధరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రైల్వే సిబ్బంది కొరతగా వుండడంతో అనేకమంది ఉద్యోగులు తమ షెడ్యూల్డ్ పని గంటల కన్నా సుదీర్ఘంగా చేయాల్సి వస్తోంది. అందుకు ప్రతిగా వారికి అదనపు వేతనం, పెన్షన్ ప్రయోజనాలు అందిస్తూ వచ్చారు. 2021 నవంబరులో ప్రభుత్వం ఈ పెన్షన్ ప్రయోజనాలను తొలగిస్తూ వివాదాస్పద నిర్ణయాన్ని తీసుకుంది. దీంతో కార్మికుల్లో రిటైరైన తర్వాత తమ ఆర్థిక భద్రతపై ఆందోళనలు పెరిగాయి..

కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార ఆప్, ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్‌లు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కాంగ్రెస్ బుధవారం తన మేనిఫెస్టోను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే కులగణన నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. పూర్వాంచలీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసింది. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని, 300 యూనిట్ల వరకూ ఉచిత కరెంటు, రూ.500 ధరకు ఎల్‌పిజి గ్యాస్ సిలెండర్ వంటి హామీలు ఇచ్చింది. రూ 25 లక్షల వరకూ ఉచిత ఆరోగ్య భీమా, ఉచిత రేషన్ కిట్లు కూడా పార్టీ హామీల్లో ఉన్నాయి. 22 ఫోకస్ ఏరియాలుగా విభజించిన ఈ మేనిఫెస్టోను ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్ కూడా పాల్గొన్నారు. విద్యాధికులైన నిరుద్యోగులకు నెలకు రూ 8,500 ఒక ఏడాది పాటు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. రూ.5 కే భోజనం పెట్టే ఇందిరా క్యాంటీన్లను ఢిల్లీ వ్యాప్తంగా వంద ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా జైరాం రమేష్ మాట్లాడుతూ ఢిల్లీలో కాలుష్య సమస్యను పరిష్కరించడంలో రాష్ట్రంలోని ఆప్ ప్రభుత్వం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలమయ్యాయని విమర్శించారు.

సౌదీ రోడ్డు ప్రమాదంలో 9మంది భారతీయులు మృతి

జెడ్డా : సౌదీ అరేబియాలోని పశ్చిమ ప్రాంత నగరమైన జిజాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది భారతీయులు మరణించారు. ఈ మేరకు జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం బుధవారం ప్రకటించింది. బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చింది. స్థానిక అధికారులతో, బాధితుల కుటుంబ సభ్యులతో నిరంతరంగా మాట్లాడుతున్నట్లు తెలిపింది.

కుంభమేళాలో తొక్కిసలాట

(మొదటిపేజీ తరువాయి)

విదేశీ మీడియా సంస్థలు ప్రకటించాయి. తొక్కిసలాట జరిగిన ప్రాంతానికి దగ్గరగా వున్న ఆస్పత్రి శవాగారానికి 40 మృతదేహాలను తీసుకువచ్చారని పోలీసు వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ సహా పలు మీడియా సంస్థలు తెలిపాయి.

ప్రధాని మోడీ, రాష్ట్రపతి ముర్ము సహా పలువురు నేతల విచారం

కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకొని ప్రాణనష్టం జరగడంపై ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని, సహాయక చర్యలపై ఆరా తీస్తున్నానని చెప్పారు. కుంభమేళాలో విషాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా పలు రాష్ట్రాల నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

చాలాచోట్ల తొక్కిసలాటలు: ప్రత్యక్ష సాక్షుల కథనం

తొక్కిసలాట ఒక్క చోటే జరగలేదని, ఘాట్‌లకు దారితీసే మార్గాల్లో చాలాచోట్ల చోటు చేసుకుందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దాదాపు 50మంది వరకు మరణించారు, 200మంది గాయపడ్డారని పేరు తెలపడానికి ఇష్టపడని ఒక మిలటరీ అధికారి తెలిపారు.. యాత్రికులు ఒక్కసారిగా పోటెత్తినట్లు స్నానాలకు రావడంతో తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. తాము రెండు బస్సుల్లో వచ్చామని, ఒక్కసారిగా జనం తోసుకురావడంతో కొందరు కింద పడిపోయారని, వారిని తొక్కుకుంటూ పరుగులు పెట్టారని, అలా వారి పాదాల కింద చాలామంది నలిగిపోయారని కర్ణాటకకు చెందిన సరోజిని అనే యాత్రికురాలు తెలిపారు. .

చెత్తడబ్బాలు కనిపించకపోవడం వల్లనేనా ?

ఘాట్‌ల వద్దకు దారి తీసే మార్గాల్లో చెత్త డబ్బాలు పెట్టారని, కానీ తెల్లవారు జామున ఆ చీకట్లో చెత్త డబ్బాలు కనిపించకపోవడంతో కాళ్లకు తగిలి పడిపోయారని, అదే తోపులాటకు దారి తీసిందని మరి కొందరు చెబుతున్నారు.

స్నానాలు విరమించిన అఖారాలు

'ప్రజలు భారీ సంఖ్యలో రావడంతో ఇవాళ స్నానాలు ఆచరించరాదని అఖారా పరిషత్, ఆచార్యులు నిర్ణయించారు. సామాన్య ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం వుందని, అందుకు అనుగుణంగా బుధవారం పుణ్య స్నానాలు ఆచరించడం లేదని, వసంత పంచమి రోజు పుణ్య స్నానాలు చేస్తామని నిరంజని అఖారా అధిపతి కైలాసానంద గిరి మహరాజ్ చెప్పారు. తొక్కిసలాట తర్వాత కొందరు పీఠాధిపతులు, అఖారాలు త్రివేణీ సంగమానికి వచ్చి అమృత స్నానాలు ఆచరించారు. ఆ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎక్కడ చూసినా చెప్పులు, బట్టల బ్యాగ్‌లు....

తొక్కిసలాట అనంతరం ఆ ప్రాంతంలో పరిస్థితి అత్యంత భయానకంగా వుంది. ఎక్కడ చూసినా గుట్టలు గుట్టలుగా బట్టల బ్యాగ్‌లు, సామాన్లు, చెల్లా చెదురుగా పడిపోయిన చెప్పులతో బీభత్సంగా వుంది. ఆ తోపులాటల్లో తమ వారి నుండి విడిపోయి, బ్యాగ్‌ల బరువుతో దూరం పరిగెత్తలేక పడిపోయిన వారెందరో వున్నారు. సద్దుమణిగిన తర్వాత ఆ ప్రాంతాలకు వచ్చి తమవారిని వెతుక్కుంటూ, తమ సామాన్ల కోసం గాలించడం కనిపించింది.

రూ.25 లక్షల నష్టపరిహారం
జ్యుడీషియల్ విచారణకు యుపి సిఎం ఆదేశం

మహా కుంభమేళాలో తొక్కిసలాటలో మృతి చెందిన వారిపై ఆధారపడిన కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. సంఘటనపై న్యాయ విచారణకు ఆదేశించారు. మాజీ న్యాయమూర్తి హర్ష్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన దర్యాప్తు కమిటీలో మాజీ న్యాయమూర్తి వికె గుప్తాతోపాటు రిటైర్డ్ ఐఎఎస్ బికె సింగ్ కూడా ఉంటారని సిఎం తెలిపారు. ఈ సంఘటన ఎందుకు జరిగిందన్న అంశంపై పోలీసులు కూడా దర్యాప్తు చేస్తారని పేర్కొన్నారు. అమృత స్నానాల కోసం ఎనిమిది నుంచి పది కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ వచ్చారని తెలిపారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత, విఐపి సంస్కృతి కారణంగానే తొక్కిసలాట జరిగిందని ప్రతిపక్షాలు విమర్శించాయి. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరాయి.

ప్రముఖుల సేవలో ప్రభుత్వం : రాహుల్‌గాంధీ

అధికార యంత్రాంగం సామాన్య యాత్రికులను పట్టించుకోకుండా విఐపిల సేవలో తరించడం వల్లే ఈ తొక్కిసలాట జరిగిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. 'ఈ రోజు జరిగిన విషాద ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం పరిస్థితిని చక్కదిద్దాలి. విఐపి సంస్కృతికి స్వస్తి చెప్పి సామాన్య యాత్రికుల అవసరాలు తీర్చాలి' అని ఆయన సూచించారు. బాధితులకు అవసరమైన సాయమందించాల్సిందిగా కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు.

ఢిల్లీలో యుపి సిఎం రాజకీయాలు చేస్తున్నారు : ఆప్

మతపరమైన కార్యక్రమాలను కూడా రాజకీయం చేస్తున్నారని ఆప్ విమర్శించింది. దేశం యావత్తును కుంభమేళాకు రావాలని ఆహ్వానించి, యుపి ముఖ్యమంత్రి మాత్రం ఢిల్లీలో కూర్చుని రాజకీయ ర్యాలీల్లో పాల్గొంటూ, అక్కడి ఏర్పాట్లను పట్టించుకోలేదని ఢిల్లీ మంత్రి సౌరభ భరద్వాజ్ విమర్శించారు. సైన్యం రంగంలోకి దిగి పరిస్థితులను అదుపులోకి తేవాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సూచించారు.

ప్రయాగ్‌రాజ్ మార్చురీ బయట చిన్నారులతో మహిళ

నిర్వహణా లోపం వల్లనే : సిపిఎం

కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట, తోపులాటల పట్ల సిపిఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై విచారం వ్యక్తం చేసింది. యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నిర్వహణా లోపం వల్లనే ఇదంతా జరిగిందని విమర్శించింది. పెద్ద మొత్తంలో ఖర్చు చేసినప్పటికీ ఏర్పాట్లు సరిగా లేవని పేర్కొంది. బాధిత కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది.

తొక్కిసలాటపై సిఎం చంద్రబాబు విచారం

మహాకుంభ మేళాలో జరిగిన తొక్కిసలాటపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

తొక్కిసలాట ఘటన బాధాకరం : పవన్‌కల్యాణ్

మహాకుంభ మేళాలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో 20 మంది మృతిచెందడం తెలిసి ఆవేదనకు లోనైనట్లు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, అధికారుల సూచనలు అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.

భద్రత కల్పించడంలో విఫలం

- ప్రయాగ్‌రాజ్ ఘటనపై సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

యాత్రికులకు భద్రత కల్పించడంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విఫలమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో 20 మంది చనిపోవడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ఈ ఘటనలో అనేకమంది తీవ్రంగా గాయపడ్డారని, చనిపోయిన వారి కుటుంబాలకు, గాయపడిన వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి ప్రభుత్వం మౌని అమావాస్య సందర్భంగా యాత్రికులు రావాలని ప్రకటనలు ఇచ్చిందని, ఎక్కువ మంది వస్తారని తెలిసినా తగు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమైందని తెలిపారు. యాత్రికుల మరణానికి కారకులైన ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌కు ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్లిన యాత్రికుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర శకటానికి తృతీయ స్థానం

- యుపి, త్రిపుర శకటాలకు తొలి రెండు స్థానాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

76వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఏటికొప్పాక బొమ్మలు - పర్యావరణ అ నుకూల చెక్క బొమ్మలతో కూడిన ఆంధ్రప్రదేశ్ శకటం మూడో స్థానంలో నిలిచింది. కేంద్ర రక్షణ మంత్రి శాఖ బుధవారం వివరాలను వెల్లడించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కేటగిరిలో మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ (మహాకుంభ్ 2025 - స్వర్ణిమ్ భారత్: విరాసత్ అవుర్ వికాస్) నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాల్లో త్రిపుర (ఇటర్నల్ రివరెన్స్: త్రిపురలో 14 దేవీ దేవతల ఆరాధన - ఖర్చీ పూజ), ఆంధ్రప్రదేశ్ (ఏటికొప్పాక బొమ్మలు - పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలు) నిలిచాయి. సర్వీసెస్ కేటగిరిలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ - జమ్, కాశ్మీర్ రైఫిల్స్ కంటింజెంట్, సిఎపిఎఫ్, ఇతర సహాయక బలగాలలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ - ఢిల్లీ పోలీస్ మార్చింగ్ కంటింజెంట్ నిలిచాయి. కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల కేటగిరిలో అత్యుత్తమ శకటంగా గిరిజన వ్యవహారాల శాఖ (జన్‌జాతీయ గౌరవ్ వర్ష్) నిలిచింది. సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సిపిడబ్ల్యుడి) భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు, 'జయతి జయ మమ భారతం' నాట్య బృందానికి ప్రత్యేక బహుమతులు లభించాయి. ఆంధ్రప్రదేశ్ శకటానికి మూడో స్థానం లభించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

దొంగతనాల కేసు కింద వలసదారుల నిర్బంధం

- బిల్లుపై ట్రంప్ తొలి సంతకం

వాషింగ్టన్: వలసదారులపై కత్తిగట్టిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు వారిని దొంగలుగా ముద్ర వేసే బిల్లును తీసుకొస్తున్నారు. వలసదారులపై దొంగతనం వంటి క్రిమినల్ కేసులు పెట్టి నిర్బంధించేలా బిల్లును సిద్ధం చేశారు. గురువారం తెల్లారేకల్లా ఈ బిల్లుపై అధ్యక్షుడు సంతకం చేయొచ్చని వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి. జార్జియాలో ఎలాంటి పత్రాలు లేని ఓ వలసదారుడి చేతిలో హత్యకు గురైనట్లుగా చెప్పబడుతున్న నర్సింగ్ విద్యార్థి లాకెన్ రిలే పేరుతో ఈ కొత్త చట్టాన్ని ట్రంప్ తీసుకొస్తున్నారు.

ఇస్రోకు 'వంద'నం!

(మొదటిపేజీ తరువాయి)

తీసుకెళ్లారు. భారత కీర్తిని ప్రపంచ పటంలో ఉన్నత స్థానంలో నిలుపుతున్న ఇస్రో బృందాన్ని కలెక్టర్ కొనియాడారు. వారితో కలిసి ఫొటోల్లో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్‌డిఒకిరణ్మయి పాల్గొన్నారు.

సైకిల్‌పై మొదలై...

ఇస్రో 1963లో సైకిల్, ఎద్దుల బండ్లపై రాకెట్ పరికరాలను తీసుకెళ్లేది. నేడు జిఎస్‌ఎల్‌వి-ఎఫ్ 15 వందో రాకెట్ విజయవంతంగా నింగిలోకి పంపించి గగనతలంలో తిరుగులేని శక్తిగా ఎదిగింది. ప్రపంచదేశాలు భారతదేశాన్ని చూసి గర్విస్తున్నాయంటే భారత అంతరిక్ష పరిశోధన సంస్థను స్థాపించిన విక్రమ సారా బాయ్, ఆర్యభట్ట, అబ్దుల్ కలాం ఇలా ఎంతోమంది శాస్త్రవేత్తల కృషి ఫలితమే.

చలిని సైతం లెక్కచేయని వీక్షకులు

జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15 నిప్పులు చిమ్ముకుంటూ ఆకాశంలోకి తారాజువ్వలా దూసుకెళ్లింది. ఈ ప్రయోగాన్ని వీక్షించేందుకు శ్రీహరికోటలో ఏర్పాటు చేసిన గ్యాలరీకి దేశ నలుమూలల నుంచి చిన్నపెద్ద తేడా లేకుండా చలిని సైతం లెక్కచేయకుండా తెల్లవారుజామున చేరుకున్నారు. జాతీయ జెండాలు చేతబూని 'జయహో భారత్' అంటూ నినాదాలు చేశారు. రాకెట్ ఘన విజయంతో వారి ఆనందానికి హద్దులు లేకుండాపోయింది.

షాకిచ్చిన స్మార్ట్ మీటర్!

(మొదటిపేజీ తరువాయి)

గుబేలుమనిపించింది. పాత బిల్లులో ఎనర్జీ ఛార్జీలుగా రూ.2,335.80 మాత్రమే ఉండగా, కొత్త బిల్లులో రూ,29,107 చూపడంతో ఆ మేరకు బిల్లు అధికంగా వచ్చింది. దీనిపై విద్యుత్ శాఖాధికారులను సంప్రదించానని, బిల్లు తగ్గించేది లేదని, మొత్తం కట్టాల్సిందేనని తేల్చి చెప్పారని 'ప్రజాశక్తి'కి ఉస్మాన్ బాష తెలిపారు.

కెపాసిటర్ పెట్టుకున్న వారికే ఇలా బిల్లులు వచ్చాయి

వెల్డింగ్ షాపు యజమానులు కెపాసిటర్ పెట్టుకొని ఉంటారు. అలాంటి వారు ఈ స్మార్ట్ మీటర్లు పెట్టిన తర్వాత పనిచేసే సందర్భాల్లో మాత్రమే కెపాసిటర్‌ను ఆన్‌లో ఉంచుకోవాలి. మిగతా సమయంలో ఆఫ్ చేసుకోవాలి. అలా చేయకుండా అలాగే ఉంచేస్తే విద్యుత్ బిల్లు ఎక్కువగా వస్తుంది. ఇది గత నెల నుండి మాకు విషయం అర్థమైంది. స్మార్ట్ మీటర్లు పెట్టే సందర్భాల్లో ఇలాంటి వారికి అవగాహన కల్పిస్తున్నాం.

-ఎపిఎస్‌పి డిసిఎల్ డిఇ ఇ.విజయభాస్కర్

నిర్వాసితులను నట్టేట ముంచేయాలని చూస్తే గిరిజనులు బాణాలై ఎదుర్కొంటారు

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఎఎస్‌ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసిత గ్రామాలు ఏటా నీటి ముంపునకు, వరదలకు గురవుతున్నాయని, దీనివల్ల ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. బాధితులను పాలకులు ఆదుకోవడం లేదని, పప్పు, ఉల్లిపాయలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని వివరించారు. సర్వేల పేరుతో ముంపువాసులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సరైన సర్వే జరిపి త్వరితగతిన ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బైక్ జాతా కూనవరం మండలం నుంచి చింతూరు, విఆర్.పురం మీదుగా సాగి మళ్లీ కూనవరం చేరుకొంది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎఎస్‌ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావు, మర్లపాటి నాగేశ్వరావు, సున్నం రాజులు, విఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, మడకం నాగమణి, పులి సంతోష్, మేకల నాగేశ్వరరావు, కూనవరం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, కూనవరం వైస్ ఎంపిపి కొమరం పెంటయ్య, చింతూరు మండల కార్యదర్శి పల్లపు వెంకట్, యర్రంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భారత్‌లో జరిగిన విషాదాల్లో కొన్ని

న్యూఢిల్లీ : భారతదేశంలో పండుగలు, పబ్బాలు, పర్వదినాలు సందర్భంగా ఆలయాలకు, నదీ స్నానాలకు పెద్ద సంఖ్యలో జనం పోటెత్తుతూ వుంటారు. అటువంటపుడు ఎంత ముందు జాగ్రత్తలు తీసుకున్నా ప్రమాదాలు జరగడం వందల సంఖ్యలో ప్రజలు మరణించిన సంఘటనలు చాలా వున్నాయి.

తొలి కుంభమేళాలో 300మంది మృతి

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత జరిగిన తొలి కుంభమేళాలో అంటే 1954లో ఫిబ్రవరి 3న తొక్కిసలాట జరిగింది. ఈ విషాదంలో 300మంది మరణించగా, వెయ్యి మందికి పైగా గాయపడ్డారు. నాగ సాధువులు ప్రదర్శనగా వెళ్లే మార్గంలోకి ఒక్కసారిగా వేలాదిమంది భక్తులు చొచ్చుకురావడంతో ఈ ప్రమాదం సంభవించింది.

1986లో జరిగిన కుంభమేళాలో అప్పటి యుపి ముఖ్యమంత్రి తనతో పాటు పలు రాష్ట్రాల సిఎంలను, ఎంపీలను తీసుకురావడంతో ఏర్పడిన రద్దీని అధికారులు నియంత్రించలేకపోయారు. ఫలితంగా జరిగిన తొక్కిసలాటలో 200మంది మరణించారు.

2003లో నాసిక్‌లో జరిగిన కుంభమేళాలో 30మంది మరణించారు.

2013లో అలహాబాద్‌లో జరిగిన కుంభమేళాలో నడక వంతెన కూలిపోవడంతో జరిగిన ప్రమాదంలో 42మంది మరణించారు. అదే ఏడాది మధ్యప్రదేశ్‌లోని రత్నఘడ్ మందిరంలో దసరా సందర్భంగా భక్తుల తొక్కిసలాట జరిగింది. లక్షలాదిమంది భక్తుల కారణంగా వంతెన కూలిపోయే స్థితి రావడంతో జనం పరుగులు తీశారు. దాంతో చోటు చేసుకున్న తొక్కిసలాటలో 115మంది మరణించారు.

గతేడాది ఉత్తర ప్రదేశ్‌లోని హత్రాస్‌లో బోలేబాబా సత్సంగ్‌లో తొక్కిసలాట జరిగింది. ఈ విషాదంలో 121 మంది మరణించారు.

మీ కోసం

నెయ్యి కరగబెట్టినప్పుడు గిన్నె అడుగుభాగంలో పేరుకుపోయిన జిడ్డు వదలాలంటే ఆ గిన్నెలో కొంచెం నీళ్లు ఒక చెంచా సోడా ఉప్పు వేసి ఐదు నిమిషాలు బాగా మరగబెడితే జిడ్డు త్వరగా వదులుతుంది.

జీవన సౌరభం

ఓడిపోతాననే భయంతో ముందుకు సాగని వ్యక్తి జీవితంలో ఎప్పటికీ విజయం సాధించలేదు.

పిల్లలు పిల్ల తెమ్మెరలు

పిల్ల తెమ్మెరలు పిల్లలు
మల్లెల వంటివి మనసులు
పల్లెసీమల అందాలు
వల్లిలాంటి బంధాలు

వెన్నముద్దలే పలుకులు
వెన్నెల జల్లులు తలపులు
చిన్నారులు సన్నజాజులు
సన్నాయిల నాదాలు

ముద్దులొలికే బాలలు
ముద్దబంతుల తావులు
వృద్ధికి వారే బాటలు
పెద్దలకెంతో ఇష్టులు

హద్దులు దాటని పిల్లలు
సుద్దులు తేనె చినుకులు
ముద్దులనిన ప్రియం! ప్రియం!

పద్ధతి నేర్పిన జ్యోతులు
అల్లరిలోన ప్రథములు
కల్లలెరుగని బాలలు
చల్లని చంద్రుని కాంతులు
తెల్లని మంచు బిందువులు

కొమ్మకు కాసిన ఫలములు
అమ్మ గుండెకు శ్వాసలు
బొమ్మలు బోలిన పిల్లలు
అమ్మానాన్నల ఆస్తులు

– గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
99664 14680.

అమ్మ

కమ్మనైన 'అమ్మ' ముందు
నిలువగల పదముందా?
మాతృ ప్రేమను మించిన
మకరంద ధార ఉందా?
ఒడిలో అ ఆ లు నేర్పే
తొలి గురువు అమ్మ
రేపటి భవిష్యత్తుకు
తొలి పునాది అమ్మ
అమ్మ ప్రేమ శాశ్వతం

పిల్లల గెలుపే తన విజయం
అమ్మతోనే ప్రపంచం
చిన్నారులకదే ఆనందం

- ఎస్.ఇందు,
9వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
నందలూరు,
అన్నమయ్య జిల్లా.

నేను గీసిన బొమ్మ

డి.శ్రావణ్‌కుమార్,
7వ తరగతి,
జెడ్‌పిహెచ్ఎస్ నంగునూర్,
సిద్దిపేట జిల్లా.



తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఐదు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

జానపద బలం .. సూరన్న గళం ...

ప్రతి మాటలోనూ కళాత్మకం..
వరదలా చలోక్తులు.. పాట మాట.. పద్యం...
డైలాగుల డెలీవరి..
ఇలా వాచకంలోనూ.. నడకలోనూ..
మాటలోనూ.. హాస్య చలోక్తులలోనూ
సరికొత్తదనం.. సందర్భోచితంగా
రాగాలాపనలు... తోటి వారితో మాటల్లో
హాస్య చలోక్తుల ధారల హొయలు.
గంగిరెద్దుల కళతో జానపదం.. స్టేజి ఆర్టిస్టు..
ఇప్పుడు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తన ప్రస్థానం.
చదువు రాదు.. ఎవరైనా చెబితే వెంటనే
కంఠస్థం పెట్టేస్తాడు. ఆయనే బాడ సూరన్న.
పల్లె జానపద కళాకారుడిగా నాలుగు
దశాబ్దాలుగా తన ప్రస్థానాన్ని
కొనసాగిస్తున్నాడు. ఆయన జీవిత విశేషాలు
తన మాటల్లోనే ...

మాది శ్రీకాకుళం జిల్లా మందస మండలం భైరిసారంగపురం గ్రామం. నాపేరు బాడ వెంకన్న. భూ బాగోతం అనే పల్లె రైతు నాటకంలో కథానాయకుడిగా సూరన్న పాత్రలో నటించాను. అప్పటి నుంచి అందరూ సూరన్నగా పిలుస్తుండటంతో నేను కూడా ఆ పేరునే స్థిరపర్చుకున్నారు. తల్లిదండ్రులు బాడ పోలయ్య, పోలమ్మ. నాకు ఊహ తెలిసిన దగ్గర నుంచే ఐదేళ్ల నుంచీ గంగిరెద్దుల మేళానికి నా తండ్రితో కలిసి వెళ్లేవాడిని. అప్పట్లో రోజంతా తిరిగినా 90 పైసలు కూడా వచ్చేవి కావు. ఆ తర్వాత కొన్నాళ్లకు రూపాయిన్నర వరకూ వచ్చేది. కాలక్రమంలో వ్యవసాయంలో మార్పులు, టెక్నాలజీ, చదువు, ఉద్యోగాల్లో మార్పులతో మా వృత్తిలోనూ మార్పులొస్తున్నాయి. ఇప్పుడు సంక్రాంతి రోజుల్లోనే ఆదరణ ఉంటోంది. మిగతా రోజుల్లో వ్యవసాయ, కూలీపనులకు వెళ్లాల్సివస్తోంది. నేను కూడా నా జీవనాన్ని అలాగే కొనసాగిస్తున్నా. అప్పట్లో మేము 15 మంది బృందంగా ఆంధ్రా, ఒరిస్సా రాష్ట్రాలకు వెళ్లేవాళ్లం. ఆంధ్రా కంటే ఒరిస్సా గోపాల్‌పూర్, చత్రాపూర్, బరంపూర్‌లో గంగిరెద్దుల వాళ్లకు ఎక్కువ ఆదరణ ఉండేది. ఒరిస్సాలోని గంజాం జిల్లాలో 250 నుంచి 300 గ్రామాల్లో మన తెలుగువారు ఎక్కువగా నివశిస్తున్నారు. నేటికీ ఆ ప్రాంతంలో గంగిరెద్దుల మేళానికి ఆదరణ ఉంది.

అందరూ సంక్రాంతి రోజుల్లో జనవరిలో వెళ్లి ఏప్రిల్ నెలాఖరులో బరంపూర్, బల్గాం, బాణాపూర్, కల్లికోట, కుర్దారోడ్డు తదితర ప్రాంతాలకు వెళ్లి సోంపేట, కంచిలి మండలం చేరుతాం. అక్కడి కేశరిపొడ గ్రామంలో బృందాలుగా వెళ్లిన మేమంతా అక్కడికి చేరతాం. ఆ ఊరులో మూడురోజులపాటు పెద్దఎత్తున సంబరాలు జరుగుతాయి. ఈ సంబరాలు అయిపోగానే మేమంతా సొంతగ్రామాలైన మిలియాపుట్టి పరశురామపురం, కంచిలి మండలం జాడుపూడి, మందస మండలంలోని వీరగున్నమ్మపురం, భైరిసారంగపురం గ్రామాలకు చేరుకుంటాం. మే నెల నుంచి వ్యవసాయ కూలీ, వ్యవసాయ అనుబంధ పనులు చేసుకుంటాం. మరికొందరు ఏడాది పొడవునా ఇలా ఊళ్లకు వెళ్లి కళా ప్రదర్శన చేస్తుంటారు.

సినిమాల్లో ప్రస్థానం

'సిత్తరాల సిరపడు... సిత్తరాల సిరపడు... పట్టుబట్టినాడ ఒగ్గనే ఒగ్గడు' అంటూ సాగిన పాటను పాడింది నేనే. జాతీయ ఉత్తమ నటుడు అల్లు అర్జున్ సినిమాలో పాట కావటంతో నాకు బాగా పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. 'అల వైకుంఠపురంలో...' సినిమాలో పాట పాడేందుకు ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ గారు అవకాశం కల్పించారు. బళ్లా విజయ్‌కుమార్ రాసిన ఈ పాటకు వాయిస్ నిమిత్తం హైదరాబాద్, బెంగుళూరు, చైన్నై, ముంబై తదితర ప్రాంతాలకు చెందిన చాలామందిని పరిశీలించారు. విశాఖపట్టణానికి చెందిన శ్రీమాతా సంస్థ వారు నేను చేసిన వీడియోలను పరిశీలించాలని త్రివిక్రమ్ గారికి పంపారు. నాలుగైదు వీడియోలు చూసిన తర్వాత వాయిస్ మనకు సెట్ అవుతుందని భావించి ఈ క్యాసెట్లపై ఉన్న నంబరుతో నాకు ఫోన్ చేశారు. వెంటనే హైదరాబాద్ రమ్మని వర్తమానం పంపించారు. హైదరాబాద్ వెళ్లగా అక్కడ త్రివిక్రమ్‌గారు, తమన్ గారు నాతో చాలాసేపు మాట్లాడారు. పల్లె పదాలు పాడించారు. నా వాయిస్ నచ్చటంతో వెంటనే ఈ పాట నువ్వే పాడాలని అవకాశం ఇచ్చారు. సింగర్ శ్రీకృష్ణ సమక్షంలో ఈ పాటను నేను కంఠస్తా చేసి గంటర్నరలో పాడేశాను. సినిమా సూపర్ డూపర్ హిట్ కాగా... నా పాట సోషల్ మీడియాలో బాగా ట్రెండింగ్ అయ్యింది.

చాలామంది నా వాయిస్‌ను రింగ్‌టోన్‌గా చేసుకున్నారు. దీనికి ముందే అప్పటి విశాఖ జిల్లా కలెక్టర్ వినయ్ గారు నన్ను ప్రత్యేకంగా పిలిపించి అభినందించటమే కాకుండా ఘనంగా సత్కరించారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌కు త్రివిక్రమ్ గారు ఆహ్వానించారు. రాత్రి ఫోన్ వచ్చింది. మరుసటి రోజే కార్యక్రమం అవ్వటం, ఆర్థిక సమస్యల వల్ల వెళ్లలేకపోయాను. ఆ తర్వాత విజయోత్సవం, ఇతర కార్యక్రమాలకు ఆహ్వానాలు రాగా వెళ్లాను. అల్లు అర్జున్, త్రివిక్రమ్, తమన్, చిన్నికృష్ణ గారు బాగా మెచ్చుకున్నారు. మంచి భవిష్యత్తు ఉందని ఆశీర్వదించారు. నిరక్షరాస్యుడినైన నాకు రాసేటప్పుడు, పాడేటప్పుడుతో నా సోదరుడు బాడ లచ్చయ్య తోడుగా ఉంటున్నాడు.

పాటలతో టాలీవుడ్‌లో గుర్తింపు

మిషన్ 2020లో 'అల్లుడా గారెలొండాలా... అల్లుడా బూరెలొండాలా...' పాట సరికొత్తగా సాగింది. దర్జా సినిమాలో 'అప్పప్ప చోడిపప్ప మాడిపోతుంది. వీరగుండమ్మలో 'ఓయమ్మీ.. ఒలిగుడు గుడు గుంజానివే... గుండ్రపు నడుము గుంటవే..' అంటూ జానపదపాటలు బాగా సాగాయి. అక్షర సినిమాలో 'గగన మార్గంలో గాలవివాడ వెళ్లి జావొచ్చుంటి' పాట కూడా సరికొత్తగా ఉంటుంది. వీరగడ్డలో 'మందసాయి యుద్ధ భూమిరా.. ఏ వూరి ఏవాడ ఒలిబామ దానివే..' అనే పాట కూడా ఆద్యంతం హృద్యంగా సాగుతుంది. ఇవే కాకుండా నీ సెంటరులో పడ్డాది, ఓలే ఓలే గుంట, నన్ను కొట్టకురో తిట్టకురో, అందాల బొమ్మా...నాయిడోలమ్మా, రావే రావే నా చెల్లి వంటి జానపద పాటలు పాడగా సామాజిక మాధ్యమాల్లో నేటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి.

ఉత్తరాంధ్రలో 'ధూమ్ ధడాకా'

ఉత్తరాంధ్రలో మేము 'ధూమ్ దడాకా' పేరుతో ఓ సంస్థను ఏర్పాటు చేశాం. పండుగలు, సంబరాలు, ఉత్సవాలు, పెళ్లిళ్లు, ఇలా ప్రతి శుభకార్యంలోనూ ఇలాంటి మేళాలను ఆదరిస్తున్నారు. మేము మొత్తంగా 16 మంది వరకూ బృందంగా ఉంటాం. ఇందులో ఆడవాళ్లు, మగవాళ్లు కూడా ఉంటారు. మా వాయిద్యాలు సరికొత్త సౌండ్ సిస్టంతో ఉంటాయి. మా మేళబృందం చేసే కళారూపాలు అబ్బురపరుస్తాయి. కేవలం ఉత్తరాంధ్రలోనే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మా వాయిద్యం గురించి తెలిసిన వారు పిలుస్తుంటారు. అక్కడికి వెళ్లి విజయవంతంగా పూర్తిచేసి వస్తుంటాం.

సామాజిక సమస్యలే ఇతివృత్తంగా...

మా గురించి తెలుసుకున్న విశాఖపట్టణానికి చెందిన మాతా నాగభూషణం గారు పిలువగా ఒకరోజు 33 పాటలు, మరోరోజు 36 పాటలు పాడాము. నాతోపాటు ఒకరు డ్రమ్ము, ఇంకొకరు సైడ్ డ్రమ్ము, మూడోవ్యక్తి గిలకలతోపాటు బాడ లచ్చయ్య, పంచిరెడ్డి చినకలవయ్య కోరస్‌తో వాయిద్య సహకారాన్ని అందించేవారు. ఇలా చేసిన పలు క్యాసెట్లు రాష్ట్రవ్యాప్తంగా బాగా పేరుతెచ్చిపెట్టాయి. భూమి బాగోతం, జాలరి నాటకాలు కూడా పేరు తెచ్చిపెట్టాయి. ఇప్పటివరకూ 9873 రకాల వీధినాటకాలు, స్టేజి ప్రోగ్రాములు ఇచ్చాం. కరోనా సమయంలో కరోనా మహమ్మారి సమయంలో 'అమ్మో...అదొక రాకాసిరో... తిప్పుకోకు దాన్ని నీకేసిరో..', 'అంత్యకాలం వచ్చిదంటూ... ఆందోళన వద్దు చెల్లెమ్మా..' పాటలను పాడాం. బ్రిటీష్ వారిని ఎదిరించిన 'వీరగుండమ్మ' జీవితమే ఇతివృత్తంగా ప్రదర్శించిన నాటిక ఉత్తరాంధ్రలో విశేషమైన ప్రజాదరణ పొందింది. "

సంభాషణ : యడవల్లి శ్రీనివాసరావు

'వీరస్థలి తెనాలి' చిత్రానికి ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫేర్ అవార్డు

'హైదరాబాద్‌కు చెందిన సుమిత్ మీడియా మోర్ల్ పౌండేషన్ సంస్థ ఉత్తమ ఫ్రీడమ్ ఫైట్ డాక్యుమెంటరీ చిత్రంగా 'వీరస్థలి తెనాలి'ని ఎంపిక చేయటం ఎంతో గర్వంగా ఉంది. భావి తరాలకు చరిత్రను దృశ్యరూపంలో అందించాలనే లక్ష్యంతో ఐదేళ్లపాటు శ్రమించి తెనాలిలో జరిగిన స్వాతంత్ర్య ఉద్యమాన్ని పరిశోధన చేసి తెరకెక్కించాం. తెనాలి సమీపంలోని కంచర్లపాలెం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు చుక్కపల్లి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించాం. బ్రిటీష్ పాలకులను అంతమొందించాలని ఆయన చేసిన ప్రయత్నం విఫలమవుతుంది. అప్పట్లో బ్రిటీష్ ప్రభుత్వం రామయ్యపై మరణదండన విధిస్తుంది. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ న్యాయవాది ప్రకాశం పంతులు తెనాలి చేరుకుని రామయ్యపై విధించిన ఉరిశిక్ష కేసును వాదించి జీవిత ఖైదుగా మలుస్తారు. ఈ కథ 1920 కాలం నాటిదని' దర్శకుడు రత్నాకర్ వివరించారు. జ్ఞాన శేఖర్ గల్లా నిర్మాతగా 'వీరస్థలి తెనాలి' చిత్రాన్ని నిర్మించారు. ఫిబ్రవరి తొమ్మిదో తేదీన హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో నిర్వహించే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమాను ప్రదర్శించనున్నారు. అనంతరం అవార్డును అతిథులు చేతులమీదుగా రత్నాకర్, జ్ఞానశేఖర్‌లు అందుకోనున్నారు.

'వీరస్థలి తెనాలి' సినిమాకు అవార్డు రావటంపై సంతోషం వ్యక్తంచేస్తూ బుధవారం చిత్ర యూనిట్ అభినందన కార్యక్రమాన్ని తెనాలిలో నిర్వహించింది. గరికపాటి సుబ్బారావు, బడుగు మోహనరావు, దర్శి జీవన్‌శ్రీ, తులసి, సంజీవరావు, ఎస్ఎస్ జహీర్, పట్నాల సాయి, పి.పున్నయ్య, అంబటి శ్యామ్‌సాగర్, మునిపల్లి శ్రీకాంత్, ప్రకాశరావు,మహేష్, మధు పాల్గొన్నారు. అనంతరం రత్నాకర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కొత్త ప్రాజెక్టులో వరలక్ష్మీ శరత్‌కుమార్

తమిళ కథానాయిక వరలక్ష్మీశరత్‌కుమార్ మరో కొత్త ప్రాజెక్టులో నటించబోతున్నారు. ఆమె తండ్రి శరత్‌కుమార్ తమిళ ఇండస్ట్రీలో కథానాయకుడు. తండ్రి వారసత్వాన్ని అందుకున్న ఆమె తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో పలు సినిమాలు చేస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. కెరీర్ ప్రారంభంలో కథానాయిక పాత్రలు పోషించారు. ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటిస్తున్నారు. టాలీవుడ్‌లోనూ పలు సినిమాల్లో విభిన్న పాత్రలను పోషిస్తున్నారు. గతేడాది సంక్రాంతికి విడుదలైన 'హనుమాన్' చిత్రంలో ఆమె పోషించిన పాత్రకు మంచి గుర్తింపే వచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసుగా ఆమె అవకాశాలు వస్తున్నాయి. కొత్తగా ఆదిపర్వం మూవీ డైరెక్టర్ సంజీవ్ మేగోటి దర్శకత్వంలో మరో ప్రాజెక్టులో ఆమె నటించనున్నారు. సైకాలజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమాలో ఆమె ప్రధాన పాత్రలో నటించబోతున్నారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి.

విజయ్ ఆంటోని 'పరాశక్తి'

విజయ్ ఆంటోని, అరుణ్ ప్రభు దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. 'విఎ–25' వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రాన్ని విజయ్ ఆంటోని ఫిలిం కార్పోరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా, ఈ చిత్ర టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం షేర్ చేసింది. ఈ సినిమాకు 'పరాశక్తి' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. అలాగే విజయ్ ఆంటోని పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సమ్మర్‌లో విడుదల కానున్నట్లు వెల్లడించారు.

'తేరే ఇష్క్ మే'లో ధనుష్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ బాలీవుడ్‌లో ఓ ప్రేమకథా చిత్రంలో నటించబోతున్నారు. ఆనంద్, ధనుష్ కాంబినేషన్‌లో 'తేరే ఇష్క్ మే' పేరుతో ఈ లవ్‌స్టోరీ తెరకెక్కుతోంది. టీ సిరీస్ పతాకంపై భూషణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రం నవంబర్ 28న థియేటర్లలో విడుదల కానుంది. ఎఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో కృతి సనన్ హీరోయిన్‌గా నటించనున్నారు. కృతిని కన్ఫామ్ చేస్తూ చిత్రబృందం ఒక ప్రోమోను విడుదలచేసింది. ఈ క్లిప్‌ను షేర్ చేస్తూ, 'కొన్ని ప్రేమ కథలు మంటల నుండి ఎదగడానికి ఉద్దేశించబడ్డాయి' అని ధనుష్ పోస్టు చేశారు.

'మజాకా' బ్యాచిలర్ ఏంథెమ్

సందీప్ కిషన్, రావు రమేష్, రీతు వర్మ, అన్షు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మజాకా'. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రం నుండి తాజాగా బ్యాచ్‌లర్స్ ఏంథెమ్ అంటూ ఓ లిరికల్ సాంగ్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమా త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. సందీప్ కిషన్ 30వ సినిమాగా రూపుదిద్దుకుంటోన్న ఈ సినిమాని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సాల్ నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

స్విమ్మింగ్‌లో కర్ణాటకకు ఐదు స్వర్ణాలు

- ఉషులో మణిపూర్‌కు రెండు బంగారు పతకాలు
- షూటింగ్ ఫైనల్‌కు రమిత
- 38వ జాతీయ క్రీడలు

ధీనిధి దేశింగు

శ్రీహరి నటరాజన్

డెహ్రాడూన్: 38వ జాతీయ క్రీడల్లో తొలిరోజు ఒక జాతీయ రికార్డు బ్రేక్ కాగా.. కర్ణాటకకు చెందిన ధీనిధి దేశింగు మూడు స్వర్ణ పతకాలతో సత్తా చాటింది. ఇక 10మీ. ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో మహిళా షూటర్లు రమిత జిందాల్–తిలోత్తమ సేన్ జంట ఫైనల్‌కు చేరుకున్నారు. బుధవారం జరిగిన 200మీ. ఫ్రీస్టైల్ స్విమ్మింగ్‌లో ధీనిధి(కర్ణాటక) ఒక 2నిమిషాల 03:24సెకన్లలో గమ్యానికి జాతీయ రికార్డును బ్రేక్ చేసి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే 100మీ. బటర్‌ఫ్లై విభాగంలోనూ ధీనిధి ఒక నిమిషం 3:62 సెకన్లలో గమ్యానికి చేరి మరో బంగారు పతకాన్ని ఖాయం చేసింది. అలాగే 4×100మీ. ఫ్రీస్టైల్ రిలే విభాగంలో ధీనిధి మరో పతకాన్ని ఖాయం చేసింది. 200మీ. ఫ్రీస్టైల్‌లో భవ్య(ఢిల్లీ) 2నిమిషాల 8:68సెకన్లు, అదితి(మహారాష్ట్ర) 2నిమిషాల 09:74 రజత, కాంస్య పతకాలను చేజిక్కించుకున్నారు. ఇక 100మీ. బటర్ ఫ్లై విభాగంలో నిషా శెట్టి(కర్ణాటక) ఒక నిమిషం 4:81సెకన్లు, శ్రీసి ఉపాధ్యాయ(ఒడిషా) ఒక నిమిషం 5:20సెకన్ల రజత, కాంస్యాలను సాధించారు. ఇక పురుషుల 200మీ. ఫ్రిస్టైల్ విభాగంలో శ్రీహరి నటరాజన్(కర్ణాటక) ఒక నిమిషం 50:57సెకన్లలో గమ్యానికి చేరి తన రాష్ట్రానికి మరో పసిడి అందించాడు. అలాగే పురుషుల 4×100మీ. ఫ్రిస్టైల్ రిలే విభాగంలోనూ కర్ణాటక జట్టు మరో బంగారు పతకాన్ని చేజిక్కించుకుంది. దీంతో తొలిరోజు కర్ణాటక ఏకంగా ఐదు స్వర్ణ పతకాలతో సత్తా చాటి పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది.

ఉషులో మణిపూర్ జట్లకు స్వర్ణం

ఇక ఉషులో మణిపూర్ స్వర్ణ పతకాన్ని చేజిక్కించుకుంది. మహిళల విభాగంలో కె.లక్ష్మీదేవి, పురుషుల విభాగంలో బోనిష్ స్వర్ణ పతకాలను చేజిక్కించుకున్నారు.

పతకాల పట్టిక

రాష్ట్రం	స్వ	ర	కా	మొ
1. కర్ణాటక	5	2	0	7
2. మణిపూర్	4	4	0	8
3. మహారాష్ట్ర	2	3	3	8
4. సర్వీసెస్	2	1	0	3
5. తమిళనాడు	1	1	2	4
6. ఢిల్లీ	0	2	1	3
7. మధ్యప్రదేశ్	0	1	1	2
8. కేరళ	0	0	2	2
9. ఒడిషా	0	0	1	1
10. ఉత్తరాఖండ్	0	0	1	1
11. బీహార్	0	0	1	1
12. గుజరాత్	0	0	1	1
13. ప.బెంగాల్	0	0	1	1

సలీమాకు పగ్గాలు

ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌కు జట్టును ప్రకటించిన హాకీ ఇండియా

భువనేశ్వర్: ఎఫ్ఐహెచ్ మహిళల హాకీ లీగ్‌కు హాకీ ఇండియా(హెచ్) జట్టును ప్రకటించింది. 24మందితో కూడిన జట్టుకు సలీమా టేటే సారథ్యం వహించనుండగా.. వైస్ కెప్టెన్‌గా నవ్‌నీత్ కౌర్ ఎంపికైంది. ఫిబ్రవరి 15 నుంచి 25వరకు కళింగ హాకీ స్టేడియంలో ఎఫ్ఐహెచ్ హాకీ లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫిబ్రవరి 15న ఇంగ్లండ్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో భారత్ తన టైటిల్ వేటను కొనసాగించనుండగా... ఆ తర్వాత నెదర్లాండ్స్, స్పెయిన్, జర్మనీలతో తలపడనుంది. ఒక్కో జట్టుతో రెండేసిసార్లు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. స్టాండ్‌బై ఆటగాళ్లుగా బన్వారీ సోలంకి, అక్షతా అబాసో ధాకలే, జ్యోతి సింంగ్, సాక్షి రాణా, అన్ను, సోనమ్ ఉన్నారు.

జట్టు: గోల్‌కీపర్లు: సవిత, బిచ్చుదేవి ఖరిబమ్ డిఫెండర్లు: సుశీల, నిక్కి ప్రధాన్, ఉదిత, జ్యోతి ఇషికా, జ్యోతి మిడ్‌ఫీల్డర్లు: వైష్ణవి, నేహా, మనీషా, సలీమా(కెప్టెన్), సునేలిటా, లాల్‌రెమిసిమి, బల్‌జీత్, షర్మిల ఫార్వర్డ్స్: నవ్‌నీత్ కౌర్(వైస్ కెప్టెన్), ముతాజ్, ప్రీతి, రుతుజ, బ్యూటీ, సంగీత, దీపిక, వందన.

తిలక్ వర్మకు 2వ ర్యాంక్

- వరుణ్ చక్రవర్తి ఏకంగా 25 స్థానాలు ఎగబాకి 5వ స్థానంలో
- ఐసిసి టి20 ర్యాంకింగ్స్

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టి20 తెలుగు కుర్రాడు, హైదరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ సత్తా చాటాడు. బ్యాటర్ల విభాగంలో భారత స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌ని అధిగమించాడు. టి20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. బ్యాటర్ల జాబితాలో తిలక్ వర్మ 832 రేటింంగ్ పాయింట్ల 2వ స్థానంలో నిలువగా.. హెడ్(ఆస్ట్రేలియా) 855రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సూర్యకుమార్ యాదవ్(763పాయింట్లు) 4వ స్థానంలో ఉండగా.. జైస్వాల్ 685పాయింట్లతో 9వ స్థానంలో ఉన్నాడు. ఈ క్రమంలో టి20 టాప్–10 బ్యాటర్ల జాబితాలో ముగ్గురు భారత బ్యాటర్లు చోటు దక్కించుకోవడం విశేషం. ఇక ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టి20లో ఐదు వికెట్ల పడగొట్టిన భారత జట్టు లెగ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టాప్–5కి చేరుకున్నాడు. ఏకంగా 25 స్థానాలు ఎగబాకి తొలిసారిగా ఐదో ప్లేస్‌కి చేరుకున్నాడు. అంతర్జాతీయ టి20 కెరీర్‌లో రెండోసారి ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ఘనత సాధించాడు. దాంతో టి20ల్లో భారత్ తరఫున ఒకటి కంటే ఎక్కువసార్లు ఐదు లేదంటే అంతకన్నా ఎక్కువ వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు భువనేశ్వర్ కుమార్, కుల్దీప్ యాదవ్ ఈ ఘనత సాధించారు. 2018లో దక్షిణాఫ్రికా, 2022లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన టీ20ల్లో భువనేశ్వర్ ఐదు వికెట్లు తీశాడు. 2018లో ఇంగ్లాండ్, 2023లో దక్షిణాఫ్రికాపై కుల్దీప్ యాదవ్ వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్‌తో మూడో టి20లో భారత్ ఓటమిపాలైనప్పటికీ వరుణ్ చక్రవర్తి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఒక స్థానం మెరుగుపరుచుకొని తిరిగి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68